14-7Pg1exHMNWJQEBR.qxd:14-7Pg1exHMNWJQEBR.qxd 01/01/01 8:21 AM Page 1

ఆదివారం గత వారంరోజుల్లో విశేషాలు
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
గుంటూరు : fb.com/vaartha
Published from Guntur,Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem,Srikakulam
14-7-2024 ఆదివారం సంపుటి: 30 సంచిక: 165 పేజీలు: 10+2 వెల: 8.00

రూ. 29వేల కోట్ల ప్రాజెక్టులు ప్రారంభించిన ప్రధాని
జమ్ము కాశ్మీర్‌లో మాజీ సిఎంల గృహ నిర్బంధం
5లో

## 2060 నాటికి ఆర్థిక శక్తిలో భారత్ నం.1

### 31 నాటికి రెండోస్థానంలోకి: ఆర్‌బిఐ డిప్యూటీ గవర్నర్ దేబబ్రత




**న్యూఢిల్లీ,జులై 13:** ప్రపంచంలోనే రెండో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థ ఉన్న దేశంగా భారత్ 2031నాటికి మారుతున్నదని, 2060 నాటికి ప్రపంచంలోనే భారత్ అతిపెద్ద ఆర్థికవ్యవస్థ ఉన్న దేశంగా మారుతుందని ఆర్బీఐ డిప్యూటి గవర్నర్ దేబబ్రత పాత్ర పేర్కొన్నారు. ముస్సోరిలోని లాల్‌బహదూర్ నేషనల్ అకాడమీ ఆఫ్ అడ్మినిస్ట్రేషన్‌లో జరిగిన సదస్సులో ఆయన పాల్గొనిప్రసంగించారు. వచ్చే దశాబ్దకాలం నాటికి భారత్ రెండో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థ కానున్నదనడం కాదని, 2031 నాటికే భారత్ ఆర్థికవ్యవస్థ మరింతగా పెరుగుతుందని అన్నారు. 2060 నాటికి భారత్ ప్రపంచంలోనే అతిపెద్ద ఆర్థికవ్యవస్థగలదేశంగా వృద్ధిలోకి వస్తుందని పాత్రా అన్నారు. ఇప్పటికే దేశం 3.6 లక్షలకోట్ల డాలర్ల ఆర్థికవ్యవస్థగా మారిందని ఆయన చెపుతూ అంటే భారత కరెన్సీలో 295.4 లక్షలకోట్ల ఎకానమితో ఉందన్నారు. అలాగే తలసరి ఆదాయం కూడా 2,076,030గా పెరిగిందని, డాలర్లలో పోలిస్తే 2500 డాలర్లుగా ఉందన్నారు. వచ్చే పదేళ్లలోనే భారత్ వృద్ధిరేటు 9.6శాతంగా నమోదుకాగలదని అంచనావేసారు.

భారత్ కొనుగోలు సామర్థ్యం ఒపెక్ అంచనాల ప్రకారం చూస్తే అమెరికానుసైతం 2048 నాటికి అధిగమిస్తుందని పాత్రా అన్నారు. ఆర్బీఐ ద్రవ్యోల్బణంకూడా 4.1శాతంగానే నమోదవుతుందని అంచనావేసిన అంశాన్ని ఆయన గుర్తుచేసారు. ప్రస్తుత ఆర్థికసంవత్సరంలో 4.5శాతం ఉన్న ద్రవ్యోల్బణం 2025-26 నాటికి 4.1శాతానికి తగ్గుతుందని దీనివల్ల అధిక వృద్ధికి ఆస్కారం కలుగుతుందని డిప్యూటిగవర్నర్ పేర్కొన్నారు.

అలాగే బ్యాంకింగ్ వ్యవస్థలోని స్థూల నిరర్థక ఆస్తులు కూడా తగ్గాయన్నారు. మొత్తం ఆస్తుల్లో ఈ ఏడాది 2024 నాటికి 2.8శాతంగా ఉన్నాయనినికర ఎన్‌పిఎలు కూడా మొత్తం ఆస్తుల్లో కేవలం 0.6శాతం మాత్రమేనని అన్నారు. ఆర్బీఐ నిబంధనలకు అనుగుణంగానే దేశంలో ద్రవ్యనిల్వలున్నాయని ఆర్బీఐ డిప్యూటి గవర్నర్ దేబబ్రత పాత్ర వెల్లడించారు.

# సంపద సృష్టితోనే సంక్షేమం



శనివారం మంగళగిరి హరేకృష్ణ గోకుల క్షేత్రంలో ప్రసంగిస్తున్న సిఎం చంద్రబాబు నాయుడు

## పేదరికంలేని సమాజం నా జీవిత లక్ష్యం

### ధార్మిక, ఆధ్యాత్మిక సంస్థలుంటేనే ప్రజలకు స్వాంతన

### 'అక్షయపాత్ర'ద్వారా రాష్ట్రంలో మళ్లీ అన్నా క్యాంటిన్లు

### హరేకృష్ణ గోకుల క్షేత్రంలో సిఎం చంద్రబాబు

**మంగళగిరి,జూలై 13,ప్రభాతవార్త :** ధర్మాన్ని కాపాడటానికి విశ్వాసాన్ని కలిగించే ధార్మిక సంస్థలు ఉండటం అందరి అదృష్టమని ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అన్నారు. ఈ ప్రపంచాన్ని ముందుకు నడిపించేది కేవలం నమ్మకమేనని, మనకు తెలియని ఏకైక శక్తి దేవుడేనని అన్నారు. తాడేపల్లి సమీపంలోని కొలనుకొండలో హరేకృష్ణ గోకుల క్షేత్రంలో శ్రీవేంకటేశ్వరస్వామి దేవాలయం అనంత శేషస్థాపన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సిఎం చంద్రబాబుకు ఆలయ నిర్వాహకులు, అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం సిఎం చంద్రబాబు మాట్లాడుతూ... "ఏ కార్యక్రమాన్నైనా సజావుగా చేయగలుగుతామన్న నమ్మకాన్ని హరేకృష్ణ మూవ్‌మెంట్ మనకు కలిగిస్తుంది. హరేకృష్ణ గోకుల్ కృష్ణ క్షేత్రాలు దేశంలో 20ఉన్నాయి. ప్రపంచంలో 5ఉన్నాయి, హరేకృష్ణ మూవ్‌మెంట్‌తో పోటీపడి ఇస్కాన్ కూడా కార్యక్రమాలు చేస్తుంది. మధుపండిత్ దాస అనుకున్నది సాధిస్తారు. నమ్మిన సిద్ధాంతం కోసం కష్టపడతారు. సత్యగౌర చంద్రదాస్ కూడా ఐఐటీలో చదివారు. హరేకృష్ణ మూవ్‌మెంట్‌లో ఐఐటిలో చదివిన వారు 50మంది ఉన్నారు.

ఇస్కాన్‌లోకూడా ఐఐటిలో గ్రాడ్యూయేషన్ పొందిన వారున్నారు. మన దేశ సంస్కృతి, సాంప్రదాయాలు కాపాడటానికి జీవితాలు త్యాగాలు చేశారు. హరేకృష్ణ గోకుల క్షేత్రంలో వేంకటేశ్వరస్వామి దేవాలయం ప్రతిష్టాత్మక నిర్మాణం జరుగుతోంది. 216 అడుగుల >>2

# 'తల్లికి వందనం'.. పిల్లలందరికీ



## వైఎస్సార్సీ చేసే ప్రచారాలు నమ్మొద్దు

### అసత్య ప్రచారాలపై ప్రెస్ కౌన్సిల్‌కు ఫిర్యాదు చేస్తాం: మంత్రి నిమ్మల

**అమరావతి, జులై 13, ప్రభాతవార్త ప్రతినిధి:** అబద్ధాలు, అసత్యాలతో అధికారంలోకి వచ్చి, రాష్ట్రాన్ని వైఎస్సార్సీ పార్టీ సర్వనాశనం చేసిందని మంత్రి నిమ్మల రామానాయుడు అన్నారు. ప్రజలు ఇచ్చిన గుణపాంతో బుద్ధి తెచ్చుకోకుండా అదే అబద్ధాలతో విషప్రచారం చేస్తున్నారని దుయ్యబట్టారు. శనివారం టిడిపి కేంద్ర కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు. ప్రజలు నడ్డి విరిచినా వైఎస్సార్సీ, ఆ పార్టీ పత్రిక అబద్ధాలను ప్రచారం చేయటం దురదృష్టకరమని అన్నారు. అధికారంలోకివచ్చిన 30 రోజుల్లోనే హామీలను నిలబెట్టుకుంటూ ఒక్కొక్క పథకం అమలు చేస్తుంటే.. ప్రజల నుంచి పెద్దఎత్తున ఎన్డీయే ప్రభుత్వానికి వస్తున్న స్పందనను చూసి ఓర్వలేక వైఎస్సార్సీ దుష్ప్రచారం చేస్తోందని అన్నారు. విశాఖ ఉక్కు ఆంధ్రుల హక్కు అని తెచ్చుకున్న విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటు పరం అవుతుందని, చంద్రబాబు, పవన్‌కల్యాణ్‌లు దానికి అంగీకరించారని వక్రభాష్యాలు చెబుతూ, అబద్ధాలు రాయటం దుర్మార్గం అని అన్నారు. కేంద్ర మంత్రి ప్రకటనలో వైఎస్సార్సీ అబద్ధ ప్రచారం విషప్రచారం అని తేలిపోయిందన్నారు. అమ్మఒడి పేరుతో రూ.15వేలు అని ఒక్కరికి కూడా ఇవ్వలేక అందులో కోతలు పెట్టి మోసం చేసిన వైఎస్సార్సీకి ఆ పార్టీ నేతలకు తల్లికి వందనం గురించి మాట్లాడతే అర్హత ఎక్కడిది? అని ప్రశ్నించారు.

మళ్లీ తల్లికి వందనంకు మంగళం అంటూ రాతలు రాస్తున్నారని, సిగ్గులేకుండా వైఎస్సార్సీ మాదిరిగా మా ప్రభుత్వంలో ఎగ్గొట్టడాలు ఉండవని అన్నారు. ఎంత మంది పిల్లలు ఉంటే అంతమందికి తల్లికి వందనం ఇస్తామని అన్నారు. ప్రభుత్వ ఆస్తులను కొల్లగొట్టి, మరోసారి వైఎస్సార్సీ అధికారంలోకి వస్తే ప్రైవేటు ఆస్తులను కొల్లగొట్టాలనే మీ దుర్మార్గపు ఆలోచనలో భాగంగా వైఎస్సార్సీ నేతలుతీసుకువచ్చిన ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్‌ను అన్న మాట ప్రకారం రద్దుచేశామన్నారు. దాదాపు రూ.40వేలకోట్ల ఇసుకను ఐదేళ్లలో బొక్కారని, మేం ఉచితంగా ఇసుక ఇస్తామని చెప్పామని అన్న మాట ప్రకారందాన్ని నిలబెట్టుకున్నామని అన్నారు. నేడు సిఎం చంద్రబాబు, డిప్యూటీ సిఎం పవన్‌కల్యాణ్‌లు రాష్ట్రం కోసం అహర్నిశలు కష్టపడి పనిచేస్తుంటే మీరు ఓర్వలేక విషప్రచారం చేస్తున్నారని అన్నారు. ఎన్డీయే అధికారంలోకి వచ్చి నెల కూడాకాకుండానే తల్లికివందనంపై మాట్లాడుతున్నారని అన్నారు. వైఎస్సార్సీ నేతలకు, ఆపార్టీ తోక పత్రికను దూరంగా పెట్టకుంటే ప్రజాస్వామ్యానికి ముప్పు అని అన్నారు.

## 37 మంది ఐపిఎస్‌ల బదలీ



### డిజిపి కార్యాలయానికి రిపోర్ట్ చేయాలని 9మందికి ఆదేశం

**విజయవాడ,జులై 13,ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో 37 మంది ఐపిఎస్ అధికారులు బదలీ అయ్యారు. వారిలో 9మంది ఐపిఎస్‌లను డిజిపి కార్యాలయానికి రిపోర్ట్ చేయాలని ఆదేశించారు. మేరకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరబ్‌కుమార్ ప్రసాద్ ఉత్తర్వులు జారీ చేసారు. జీవోఆర్డీనంబరు 1252తో ఈ ఉత్తర్వులు జారీ చేసారు. కెవి మహేశ్వరరెడ్డిని శ్రీకాకుళం జిల్లా ఎస్పీగా, వకుల్ జిందాను విజయనగరం జిల్లా ఎస్పీగా, ఎం. దీపికాను అనకాపల్లి ఎస్పీగా బదలీ చేసారు. వి.రత్నను శ్రీ సత్యసాయి జిల్లా ఎస్పీగా, ఎస్వీ మాధవ్‌రెడ్డిని పార్వతీపురం ఎస్పీగా, విక్రాంత్ పాటిల్‌ను కాకినాడ జిల్లా ఎస్పీగా బదలీ చేసారు. ఎపిఎస్పీ కాకినాడ మూడవ బెటాలియన్ కామెండెంట్‌గా పూర్తి అదనపు బాధ్యతలను విక్రాంత్ పాటిల్‌కు అప్పగించారు. ఎస్.సతీష్‌కుమార్‌ను గుంటూరు జిల్లా ఎస్పీగా, అమిత్ బర్దర్‌ను అల్లూరు సీతారామరాజు జిల్లా ఎస్పీగా, తుహిన్ సిన్హాను విశాఖపట్టణం సీటీ డిపూటీ కమీషనర్‌గా బదలీ చేసారు. డి.నరసింహ కిశోర్‌ను ఎస్పీ ఈస్ట్ గోదావరికి బదలీ, వి.విద్యాసాగర్‌నాయుడును ఎస్పీగా అన్నమయ్య జిల్లాకు బదలీ అయ్యారు. బి.కృష్ణారావును ఎస్పీగా డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాకు బదలీ చేసారు. ఆర్,గంగాధర్ రావును కృష్ణాజిల్లా ఎస్పీగా బదలీ, అధ్నాన్ నాయిమ్ అస్మీని ఎస్పీ పశ్చిమగోదావరి జిల్లా బదలీ, అజితా వేజెండ్లను విశాఖపట్టణం డిప్యూటీ కమీషనర్ సిటీ కమీషనర్ ఆఫ్ పోలీస్‌వన్‌గా బదలీ అయ్యారు. కె.ప్రతాప్ శివకిశోర్‌ను ఎస్పీగా ఏలూరు జిల్లాకు బదలీ, కె. శ్రీనివాస >>2

# ఆ కోట్లు ఎన్నెన్ని! ఎక్కడ?




### తిరుమలేశునికి దేశవ్యాప్తంగా వేలకోట్ల విలువైన ఆస్తులు

### దేవుని ఆస్తులు అన్యాక్రాంతం కాకుండా చర్యలు

**తిరుమల,జులై 13ప్రభాతవార్తప్రతినిధి:** అఖిలాండకోటి బ్రహ్మాండనాయకుడు... తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామికి భక్తులు విరాళాల రూపంలో దానమిచ్చిన ఆస్తులతోబాటు టిటిడి పరిధిలో ఉన్న దేవుని ఆస్తుల రక్షణకు తిరుమల తిరుపతి దేవస్థానం కార్యాచరణ రూపొందించింది. టిటిడి గత ధర్మకర్తలమండలి, అధికారులు ఆ దిశగా చర్యలు తీసుకున్నారు. ప్రస్తుతం టిటిడి ఇఒగా బాధ్యతలు చేపట్టిన జె.శ్యామలరావు టిటిడి ఆస్తులు ఎన్ని ఉన్నాయి, ఎక్కడెక్కడ ఉన్నాయి అంటూ ఆరా తీస్తున్నారు. దేవుని ఆస్తులు అన్యాక్రాంతంగాకుండా చేపట్టాల్సిన చర్యలపై ముందుకెళ్లే విధానం ఆలోచన చేస్తున్నారు. రెవెన్యూవిభాగంలో ఎస్టేట్ అధికారి విజయలక్ష్మి, ప్రత్యేక అధికారి మల్లికార్జున రికార్డుల దుమ్ముదులుపనున్నారు.

దేశంలోనేగాక తిరుమలకొండ క్రింద తిరుపతి నగరం పరిసరాల్లోనూ టిటిడి ఆస్తులు ఉన్నాయి. ఈ ఆస్తుల్లో కరకంబాడి మార్గంలోని ఉపాధ్యాయనగర్, గ్రాండ్‌వరల్డ్ పరిసరాల్లో, రేణిగుంట మార్గంలో కొరమేనుగుంట, ఆటోనగర్ పరిసరాల్లో 322 ఎకరాల వరకు స్థలాలు, టిటిడి పేరు చెబితేనే గుర్తుకు వచ్చే తిరుపతిలోని కేశవాయనగుంట, బైరాగిపట్టెడ, రైల్వేకాలనీ, అలిపిరి మార్గం, ఎంఆర్‌పల్లి, ఉల్లిపట్టెడ వంటి చోట్ల ఇలా ఉన్న స్థలాలు టిటిడివన్నట్లు సర్వే నంబర్లతో సహా టిటిడి ఎస్టేట్ విభాగం జిల్లాలోని సబ్ రిజిస్ట్రేషన్‌శాఖ కార్యాలయాల అధికారులకు గతంలోనే నివేదికలు ఇచ్చారు. ఈ స్థలాలు అధికశాతం టిటిడివి కావడంతో వాటిని నిషేధిత జాబితాలో పొందుపర్చాలని రిజిస్ట్రేషన్ శాఖకు జాబితా అందిం >>2

## ఉప ఎన్నికలు ఇండియా కూటమి జోరు

### ♦13లో పది సీట్లు కూటమికే ♦ రెండుచోట్ల మాత్రమే ఎన్‌డిఎ



**న్యూఢిల్లీ, జులై 13:** ఏడు రాష్ట్రాల్లోని 13 స్థానాల్లో జరిగిన ఉప ఎన్నికల్లో ఇండియా కూటమి పది స్థానాలు గెలిచి తిరుగు లేని పట్టును ప్రదర్శించింది. కాగా అధికారం లోని బిజెపి కేవలం రెండుస్థానాలకే పరిమితం అయింది. మూడోసారి ప్రధానిగా నరేంద్రమోడీ పాలన పగ్గాలుచేపట్టిన తర్వాత జరిగిన మొదటి ఉప ఎన్నికల్లో ఇండియా కూటమి పట్టు మరోసారి నిరూపించుకో గలిగింది. పంజాబ్‌లో అప్ మహీందర్ భగత్ జలంధర్ వెస్ట్‌నుంచి గెలు పొందారు. 23 వేల ఓట్ల మెజార్టీతో గెలిచారు. పశ్చిమ బెంగాల్‌లోకూడా తృణమూల్‌కాంగ్రెస్ తన ఆధిపత్యం ప్రదర్శించింది. మొత్తం ఎన్నికలు జరిగిన నాలుగుస్థానాల్లోను గెలిచింది. హిమాచల్‌లో కూడా గణనీయంగా కాంగ్రెస్ తన మెజార్టీ నిరూపించు కుంది. ముఖ్యమంత్రి సుఖ్వీందర్‌సింగ్ సుకు సతీమణి కమలేష్ ఠాకూర్ డేహ్రా నియోజకవర్గంనుంచి గెలుపొందారు. అలాగే నాలాఘర్ స్థానంలోగెలిచింది. బిజెపి కేవలం హమీర్ పూర్ స్థానం మాత్రమే నిలుపుకో గలిగింది. ముఖ్యమంత్రి సుకు మాట్లాడుతూ హిమాచల్‌ప్రదేశ్ ప్రజలు కుట్రలతో ప్రభుత్వాలను కూలగొట్టాలనుకునే వారికి సరైనగుణపాఠం చెప్పారన్నారు. హిమా చల్ ప్రజలు మాకు 2022లో 40 స్థానాలు ఇచ్చారని, గతంలో కూడా ఎమ్మెల్యేలను కొనుగోలుచేయాలనుకున్న పార్టీలకు గట్టిగా బుద్ధిచెప్పారని తెలిపారు. ఇకరాష్ట్రంలో అలాంటి కొనుగోళ్లు ఉండవని గుర్తుతెచ్చుకోవాలని ప్రజలు తెలియజెప్పారని సుకు పేర్కొన్నారు. ముగ్గురు స్వతంత్ర ఎమ్మెల్యేల రాజీనామాకు కారణాలు లేవనివారు కేవలం బిజెపితో జట్టుకట్టేందుకే రాజీ నామాచేసారన్నారు. వారికిసైతం ప్రజలు షాక్ ఇచ్చారన్నారు. ఇక తమిళనాడులో డిఎంకెకు చెందిన అన్నియూర్‌శివ విక్రవండి అసెంబ్లీ స్థానాన్ని గెలుచుకున్నారు. 60వేల మెజార్టీ సాధించారు. కాంగ్రెస్ పార్టీ ఉత్తరాఖండ్ లోని రెండు స్థానాల్లోను గెలిచింది. బిజెపి చెందిన కమలేష్ ప్రతాప్‌సాహి మధ్యప్రదేశ్‌లోని అమర్ వార్‌స్థానం గెలిచారు. స్వతంత్ర అభ్యర్థి శంకర్ సింగ్ రూపోలి నియోజక వర్గం ఉప ఎన్నికలో గెలిచారు. జెడియుకి చెందిన కలాధర్‌ప్రసాద్ మండల్‌పై 8246 ఓట్ల ఆధిక్యంతో గెలుపొందారు. 2024 సార్వత్రిక ఎన్నికలు జరిగిన తర్వాత మొదటిసారిగా ఉప ఎన్నికలు జరిగాయి. ఇండియా కూటమి తన పట్టునిరూపించుకుంటూ మరింతగా బలపడతా మన్న సంకేతాలిచ్చింది.

## 5 రోజులు వర్షసూచన

**విజయవాడ.జులై13,ప్రభాతవార్తప్రతినిధి:** నైరుతి రుతుపవనాలు, ద్రోణుల ప్రభావంతో రాష్ట్రంలో వర్షాలు భారీగా కురుస్తున్నాయి. దాదాపు రాష్ట్రమంతటా శనివారం ఒక మోస్తరు నుంచి భారీ వర్షాలు కురుస్తున్నాయి. చాలా ప్రాంతాల్లో భారీ వానలు వాగులు, వంకలు, పొంగి ప్రవహిస్తున్నాయి. వానల దెబ్బకు సామాన్య జీవనం అల్లాడుతుంది. ఈశాన్య అస్సాం నుంచి వాయవ్య బంగాళాఖాతం వరకు పశ్చిమ అస్సాం నుంచి వాయవ్య బంగాళాఖాతం వరకు వేర్వేరుగా రెండు ద్రోణులు కొనసాగుతున్నాయి. వీటి ప్రభావతో రాబోయే ఐదు రోజుల్లో రాష్ట్రంలో విస్తారంగా వర్షాలు కురుస్తాయని విజయవాడ (అమరావతి) వాతావరణ కేంద్రం ప్రకటించింది. శని, ఆదివారాల్లో ఉత్తర కోస్తాలోని పలు >>2

## ఆరోగ్యశ్రీ ఇక ఎన్టీఆర్ వైద్య సేవా ట్రస్ట్

**విజయవాడ, జులై13,ప్రభాతవార్తప్రతినిధి:** ఆరోగ్యశ్రీ ట్రస్టు గతంలో ఉన్న 'నందమూరి తారక రామారావు వైద్య సేవ' పేరును ప్రభుత్వం పునరుద్ధరించింది. ఈ మేరకు వైద్య, ఆరోగ్యశాఖ ప్రత్యేక కార్యదర్శి ఎంటీ కృష్ణబాబు ఉత్తర్వులు జారీ చేశారు. గతంలో ఈ పేరును వైసీపీ అధికారంలోకి వచ్చాక 'డాక్టర్ వైఎస్సార్ ఆరోగ్యశ్రీ' గా మార్చింది. ఆరోగ్యశ్రీ అనునది ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వమునకు చెందిన ఒక ప్రజారోగ్య కార్యక్రమం. ఈ పథకాన్ని 2007 ఏప్రిల్ 1న రాజీవ్ ఆరోగ్యశ్రీ అనే పేరుతో అప్పటి ముఖ్యమంత్రి వై.యస్.రాజశేఖర్‌రెడ్డి ప్రారంభించారు. 2014లో ఈ పథకాన్ని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం డాక్టర్ నందమూరి తారకరామారావు ఆరోగ్య సేవగా పేరు మార్చింది. ఈ ఆరోగ్యశ్రీ పథకం ప్రపంచంలోనే అత్యున్నత ఆరోగ్య భీమా పథకంగా గుర్తింపు పొందింది. ఈ పథకం కింద అర్హులైన పేద రోగులకు ఉచితంగా వైద్య సేవలందిస్తారు. (వైద్య సేవలందించడంతో పాటు రవాణా, భోజన, వసతి సదుపాయాలను కల్పిస్తారు.)

ఈ పథకం ద్వారా 2014 సెప్టెంబరు నాటికి 26 లక్షల మంది పేదరోగులకు ఉచితంగా శస్త్ర చికిత్సలు చేశారు. అయితే ఈ పథకం కింద 1038 (పైగా) జబ్బులకు ఉచితంగా ఆరోగ్య సేవలు అందించబడు తున్నాయి. ముఖ్యంగా ఈ పథకం ప్రజా రోగ్యమే ప్రధాన ఉద్దేశంగా ఉచిత సేవలు అందిస్తూ ప్రజలు >>2

## విశాఖలో భారీగా గంజాయి పట్టివేత!

### ఆటోలో గంజాయి తరలిస్తుండగా గుర్తింపు

### ఎంవిపి పోలీసుల అదుపులో నేరస్తులు

**విశాఖ క్రైం - ప్రభాతవార్త:** విశాఖ నగరం మీదుగా గంజాయి రవాణా యధేచ్ఛగా జరుగుతూనే ఉంది. గంజాయి రవాణాను నియంత్రిచండానికి పోలీసులు ఎన్ని చర్యలు చేపడుతున్నా పూర్తి స్థాయిలో అడ్డుకట్ట వేయలేకపోతున్నారు. నగర పోలీస్ కమిషనర్ శంఖబ్రత బాగ్చి బాధ్యతలు చేపట్టిన తర్వాత గంజాయి నియంత్రణపై ప్రత్యేక దృష్టి పెట్టారు. ఎక్కడికక్కడ చెక్ పోస్టులు ఏర్పాటు చేసి తనిఖీలు నిర్వహిస్తున్నారు. అలాగే సిబ్బందిని కూడా విధుల పట్ల అప్రమత్తంగా ఉండాలంటూ సూచించడంతో గంజాయిపై అందరూ స్పెషల్ ఫోకస్ పెట్టారు.

ఈ మేరకు ఎంవీపీ పోలీస్ స్టేషన్ పరిధిలో శుక్రవారం అర్థరాత్రి తనికీలు నిర్వహిస్తున్న పోలీసులు భారీ ఎత్తున గంజాయిని గుర్తించారు. మద్దిలపాలెం, ట్రిబుల్ ఎస్ బార్ అండ్ రెస్టారెంట్ వద్ద ఓ ఆటోలో సుమారు 100 కేజీల గంజాయిని పట్టుకున్నారు. గంజాయి నేరస్తులు ట్రిబుల్ ఎస్ బార్ వద్ద ఆటోను ఆపి మద్యం కోసం ప్రయత్నిస్తున్న సమయంలో పోలీసుల కంట పడినట్లు తెలిసింది. అనుమానంతో వారిని ప్రశ్నించగా ఆటోలో ఉన్న గంజాయి వ్యవహారం బయటపెట్టినట్టు సమాచారం. దీంతో నిందితులను ఎంవిపి పోలీసులు అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు. గంజాయిని ఎక్కడి నుంచి తీసుకొచ్చారు. ఎక్కడికి రవాణా జరుపుతున్నారు.? ఇందులో ఎవరెవరు ఉన్నారన్నది పోలీసులు విచారణ జరుపుతున్నట్లు తెలుస్తుంది. దీనిపై ఎంవిపి సిఐను వివరణ అడుగగా అలాంటిదేమీ లేదని చెప్పారు.



శనివారం మంగళగిరిలో హరేకృష్ణ గోకుల క్షేత్రం కార్యక్రమంలో పాల్గొన్న సిఎం చంద్రబాబు

# ఆ కోట్లు ఎన్నెన్ని! ఎక్కడ?

>> చారు. ఇప్పటికే ఆయా ప్రాంతాల్లో చాలావరకు పలువురు ఇళ్ళు, అపార్టుమెంట్లు నిర్మించుకుని కాపురాలు ఉంటున్నారు. ఈ స్థలాలపై గత కొంతకాలంగా రిజిస్ట్రేషన్లు చేసే దిశగా గత పాలకమండలి నిర్ణయం తీసుకుని ఆమోదించింది.

దేశవ్యాప్తంగా 85వేలకోట్ల రూపాయలు విలువ చేసే 960 ఆస్తులు ఉన్నట్లు తిరుమల తిరుపతి దేవస్థానం గుర్తించి, ఈ ఆస్తులకు సంబంధించి పూర్తిగా పరిరక్షించే విషయంలో జియోఫెన్సింగ్ కూడా చేస్తున్నారు. 1974వ సంవత్సరం నుంచి 2014 సంవత్సరం మధ్య కాలంలో పలు రాష్ట్ర ప్రభుత్వాల హయాంలో టిటిడి దేశవ్యాప్తంగా 113 ఆస్తులను వదులుకున్నట్లు అప్పట్లోనే గుర్తించారు. పలురకాలుగా దాతలు, భక్తులు తమ మొక్కుల్లో భాగంగా కానుకలుగా ఇచ్చిన ఆస్తులు రోజురోజుకూ రెట్టింపవుతున్నాయి. వెంకన్న ఆస్తులకు సంబంధించి దేశవ్యాప్తంగా 7,123 ఎకరాల్లో ఆస్తులు విస్తరించివున్నాయి. కాశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు అనేక రాష్ట్రాల్లో భక్తులు తమ కానుకలుగా శ్రీవారికి ఆస్తులను రాసిచ్చారు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణా, తమిళనాడు, కర్నాటక, కేరళ, మహారాష్ట్ర,ఒరిస్సా ఇలా పలు ప్రాంతాల్లో వెంకన్న ఆస్తులు కలిగివున్నాడు.

ఆపదమొక్కులవాడు, అనాధరక్షకుడు.. తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనార్థం నిత్యం దేశవిదేశాల నుంచి వస్తున్న భక్తులు లక్షమంది వరకు ఉంటున్నారు. 2014 సంవత్సరం నుంచి ఇప్పటికీ టిటిడి ఏ ఒక్క ఆస్తిని వదులుకోలేదు. టిటిడికి సంబంధించి శ్రీవారికి ఆస్తులు వివిధ జాతీయబ్యాంకుల్లో డిపాజిట్ల రూపంలో 15వేల కోట్లరూపాయలు ఫిక్స్‌డ్ డిపాజిట్లుగా ఉండగా ఒక్క ఎస్వీఅన్నప్రసాదం ట్రస్ట్‌లోనే 1,800కోట్ల రూపాయలు ఉండటం విశేషం. అంతేగాక 16టన్నుల బంగారుకూడా శ్రీవారి ఖాతాలో నిల్వ ఉంది.

# 5 రోజులు వర్షసూచన

>> ప్రాంతాల్లో, సోమ, మంగళవారాల్లో కోస్తా జిల్లాల్లో భారీ వర్షాలకు అవకాశముందని పేర్కొంది. రాయలసీమలో తేలికపాటి నుంచి ఓ మోస్తరు వానలు కురుస్తాయని తెలిపింది. విజయనగరం, శ్రీకాకుళం, పార్వతీపురం మన్యం, వైఎస్సార్, అన్నమయ్య తదితర జిల్లాల్లో తేలికపాటి నుంచి ఓ మోస్తరు వర్షాలు కురిశాయి. విజయవాడలో కుంభవృష్టి కురవడంతో రహదారులపైకి వర్షం నీరు వచ్చి చేరింది. ఇటీవల మున్సిపల్‌శాఖ వాననీరు రహదారులపైకి ప్రవహించకుండా చర్యలు తీసుకున్న ప్రయోజనం లేని పరిస్థితులు కన్పించాయి. విజయవాడ-చత్తీస్‌గఢ్ జాతీయ రహదారిపై పలు చోట్ల గుంతలు పడి ఉండటంతో వాన నీరు వాటిలో చేరింది. దారిపైకి నీరు వచ్చి చేరడంతో వాహనాల రాకపోకలు ఇబ్బంది కలిగింది, రాష్ట్రంలో కృష్ణా,గోదావరి నదులకు భారీ వాన నీరు ఎగువ ప్రాంతాల నుంచి వచ్చి చేరుతుంది.

# సంపద సృష్టితోనే సంక్షేమం

>> ఎత్తున్న ప్రధాన గోపురంలో వెంకటేశ్వర స్వామి, రాధాకృష్ణ దేవాలయం నిర్మిస్తున్నారు. ఇది ఒక ఆధ్యాత్మిక కేంద్రంగా మారుతుంది" అని సిఎం చంద్రబాబు అన్నారు.

**ప్రార్థనాలయాలు లేకపోతే ఎన్నో నేరాలు,ఘోరాలు జరిగేవి:**

"ఏ మతానికి సంబంధించిన ప్రార్థనాలయాలైనా ఈ భూమిపై లేకపోతే జైళ్ళు చాలవు, నేరాలు, ఘోరాలు ఎన్నో జరిగేవి. సైంటిస్టులు, డాక్టర్లు, పారిశ్రామికవేత్తలు, న్యాయవ్యవస్థ ఇలా అందరూ తమ విధులు ప్రారంభించడానికి ముందు రెండు నిమిషాలపాటు దేవుడ్ని ప్రార్థిస్తారు. ఇస్రో శాస్త్రవేత్తలు కూడా దేవుడికి ప్రార్థనలు చేశాకే రాకెట్లు నింగిలోకి పంపుతారు. హరేకృష్ణ మూవ్‌మెంట్ దేవుని సేవ మాత్రమే కాకుండా మానవ సేవ కూడా చేస్తుంది. యూపిలో వంద ఎకరాల్లో 700 అడుగుల కృష్ణుడు దేవాలయాన్ని ఏర్పాటుచేశారు. కొలనుకొండలో 6.5ఎకరాల్లో ఇక్కడ దేవాలయాన్ని నిర్మిస్తున్నారు. నేను సాంకేతిక పరిజ్ఞానానికి ఎక్కువ ప్రాధాన్యత ఇస్తాను. 25ఏళ్లకు ముందు ఐటిని ప్రమోట్ చేస్తే అన్ని దేశాలకు మన దేశానికి చెందినవారు వెళ్లారు...వారిలో 30శాతం మంది తెలుగు వారున్నారు. నేను ఎప్పుడూ వేంకటేశ్వర స్వామినే నమ్ముతాను. మా కుటుంబ ఆరాధ్యదైవం వెంకటేశ్వరస్వామి. ప్రతిరోజు రెండు నిమిషాలు దేవుడ్ని తలచుకుంటా. 2003లో తిరుపతిలో 23క్లేమూర్ మైన్స్ పేలినప్పుడు నాకు ప్రాణభిక్ష పెట్టింది వెంకటేశ్వరస్వామే. మరింత శక్తి, సామర్థ్యాన్ని ఇవ్వాలని, దేశంలో తెలుగువారు నెంబర్‌వన్ జాతిగా ఉండేలా దీవించాలని కోరుకుంటా, పేద రికం లేని సమాజం మనందరి బాధ్యత కావాలి" అని పిలుపునిచ్చారు.

**మంచి చేసేవారికి స్పీడ్ బ్రేకర్లు ఉండవు..సహకారం అందిస్తాం:**

"అక్షయపాత్ర యాజమాన్యాన్ని కూడా మనసూర్తిగా అభినందిస్తున్నా...మధుపండిత్ దాస్ నేతృత్వంలో అక్షయపాత్రను విజయవంతంగా నడిపిస్తున్నారు. శ్రీకృష్ణుడి ఆలయం ఉన్న 10కిమీ పరిధిలో ఎవరూ ఆకలితో ఉండకూడదన్న ఆలోచనలతో లాలా ప్రభుపాద స్ఫూర్తితో అక్షయపాత్రను ప్రారంభించారు. 23ఏళ్లలో 400కోట్లమందికి భోజనం పెట్టారు. వివిధ రాష్ట్రాల్లో మధ్యాహ్న భోజనాన్ని పరిశుభ్రంగా, నాణ్యతతో అందిస్తున్నారు. 22లక్షల మందికి ప్రతిరోజు అక్షయపాత్ర ద్వారా ఆహారం అందిస్తున్నారు. కృష్ణా పుష్కరాల సమయంలో 3లక్షల మందికి భోజనం అందించారు. అన్నా క్యాంటీన్‌కు భోజనం సరఫరాకూడా గతంలో అక్షయపాత్రకే అప్పగించాను. భోజన నాణ్యతలో ఒక్క చిన్న ఫిర్యాదు లేకుండా అన్నా క్యాంటీన్లకు ఆహారం సరఫరా చేశారు. 203అన్నా క్యాంటీన్లు నాడు నిర్వహించాం. కానీ గడిచిన ప్రభుత్వం అన్నా క్యాంటీన్లను మూసేసింది. త్వరలోనే అన్నా క్యాంటీన్లు పున: ప్రారంభిస్తాం. ఎన్టీఆర్ తిరుపతిలో అన్నదానం ప్రారంభించారు. దాతలకు దేశంలో కొదవలేదు. నమ్మకం అనే వ్యవస్థ ఉండాలి. అక్షయపాత్ర ఆధునిక వసతులతో కిచెన్‌ను నడిపిస్తుంది. ప్రజల నమ్మకం, భగవంతుడు ఆశీస్సులు హరేకృష్ణ గోకులం వారికి తప్పకుండా ఉంటాయి. పెనుకొండలో లక్ష్మీనరసింహస్వామి 108అడుగుల విగ్రహాన్ని ఏకశిలా రూపంలో ఏర్పాటు చేయడానికి ముందుకు వచ్చారు. దానికి కూడా గత ప్రభుత్వం అడ్డుపడింది. మంచికి వచ్చే ఐదేళ్ళ స్పీడ్ బ్రేకర్లు ఉండవు.

మంచి చేసేవారికి సహకరిస్తాం..ప్రపంచంలో ఎక్కడాలేని కుటుంబ వ్యవస్థ మనదేశంలో ఉంది. కుటుంబ వ్యవస్థ మనకు అన్ని విధాలా అండగా, రక్షణగా ఉంటుంది. తరతరాలుగా వస్తున్న వారసత్వాన్ని భావితరాలకు అందించాల్సిన బాధ్యత మనందరిపై ఉంది. హరేకృష్ణ గోకులం,ఇస్కాన్‌కు మా ప్రభుత్వం పూర్తిగా అండగా ఉండి, సహకరిస్తుంది". అని సీఎం చంద్రబాబు అన్నారు.

# హైదరాబాద్- విజయవాడ జాతీయ రహదారి విస్తరణకు త్వరలో టెండర్లు

**విజయవాడ,జూలై 13,ప్రభాతవార్తప్రతినిధి:** హైదరాబాద్-విజయవాడ జాతీయ రహదారి విస్తరణ పనులకు ముమ్మర కసరత్తు సాగుతోంది. ఆరు వరుసలుగా దీన్ని నిర్మించేందుకు డీపీఆర్ రూపొందించే బాధ్యతను ప్రైవేటు సంస్థకు అప్పగించాలని కేంద్ర రవాణా, జాతీయ రహదారుల మంత్రిత్వశాఖ తాజాగా నిర్ణయించింది. వచ్చే నెల చివరిలోగా టెండర్లు ఆహ్వానించేందుకు వీలుగా అధికారులు వేగంగా కార్యాచరణ రూపొందిస్తున్నారు. హైదారాబాద్-విజయవాడ జాతీయ రహదారికి ప్రస్తుతం ఉన్న నాలుగు వరుసలకు రెండు వైపులా ఒక్కో వరుస రహదారిని నిర్మించాల్సి ఉంది. ప్రాథమిక అంచనా ప్రకారం దీనికి సుమారు రూ.600 కోట్లనుంచి రూ.700 కోట్ల వరకు వ్యయం అవుతుందని అంచనాగా ఉంది. 2010 లో నాలుగు వరుసల రహదారి నిర్మాణానికి సుమారు రూ.1,740 కోట్ల వరకు ఖర్చయింది. ప్రస్తుతం భూ సేకరణ లేకపోవటంతో వ్యయం గణనీయంగా తగ్గిందని పేర్కొన్నారు.



శనివారం శ్రీవారిని దర్శించుకున్న డిజిపి ద్వారకా తిరుమలరావు దంపతులు

# తిరుమలేశుని దర్శించుకున్న డిజిపి ద్వారకాతిరుమలరావు

**తిరుమల, జులై 13ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్ర డిజిపి ద్వారకాతిరుమలరావు దంపతులు శనివారం రాత్రి తిరుమల శ్రీవారిని దర్శించుకున్నారు. డిజిపి హోదాలో తొలిసారిగా సాయంత్రం ఇక్కడకు చేరుకున్న ఆయన రాత్రి నైవేద్య విరామసమయంలో సాంప్రదాయ దుస్తుల్లో ఆలయంలోనికి చేరుకున్నారు. ఆలయ అధికారులు స్వాగతం పలికి డిజిపి దంపతులకు స్వామివారి దర్శనం చేయించారు. తీర్థప్రసాదాలు అందజేశారు.

# టోనీ బ్లెయిర్‌ను కలిసిన నారా లోకేష్ దంపతులు

**అమరావతి, జులై 13, ప్రభాతవార్త ప్రతినిధి:** ముంబైలో జరుగుతున్న అనంత్ అంబానీ, రాధిక మర్చంట్ వివాహ వేడుకల్లో భాగంగా రాష్ట్ర మంత్రి నారా లోకేష్ సతీసమేతంగా హాజరయ్యారు. ఈ వేడుకకు బ్రిటన్ మాజీ ప్రధాని టోనీ బ్లెయిర్ కూడా హాజరయ్యారు. ఈసందర్భంగా టోనీ బ్లెయిర్‌ను నారా లోకేష్, బ్రాహ్మణి దంపతులు కలిశారు. ఈసందర్భంగా పలు కీలక విషయాలపై చర్చించారు. పరిపాలన, విద్య, ఆరోగ్యం, రాజకీయ రంగాల్లో ఏఐ సాంకేతిక వినియోగం వంటి అంశాలపై చర్చించారు. అంతేకాకుండా ఆయా రంగాల్లో ఏఐ వినియోగం ద్వారా ఆదాయ స్థిరీకరణ సాధ్యాసాధ్యాలపై మంత్రి లోకేష్ ఆరాతీశారు. దీనికి సంబంధించిన ఫొటోలు ఇపుడు సోషల్‌మీడియాలో వైరల్‌గా మారాయి.

# ఐపిఎస్‌ల బదలీ

>> రావును పల్నాడు జిల్లా ఎస్పీగా బదలీ,మల్లికా గార్గ్‌ను ఎపిఎస్పీ ఫిఫ్త్ బెటాలియన్ విజయనగరానికి బదిలీచేసారు. ఏఆర్ దామోదర్‌ను ప్రకాశం జిల్లా ఎస్పీగా, జి.బింద్‌మాధవ్‌ను కర్నూలు జిల్లా ఎస్పీగా బదలీ చేసారు. జి,కృష్ణకాంత్‌ను నెల్లూరు జిల్లా ఎస్పీగా, అధికాజ్ సింగ్ రాణాను నంద్యాల జిల్లా ఎస్పీగాను బదలీ చేసారు. వి.హర్షవర్ధన్ రాజును కడపజిల్లా ఎస్పీగా, కెవీ మురళీకృష్ణను అనంతపురం ఎస్పీగా, గౌతమిశాలిని ఎన్టీఆర్ జిల్లా పోలీసు కమిషరేట్ సిపి, లా అండ్ ఆర్డర్‌వన్‌గా బదలీ చేసారు. ఎల్ సుబ్బారాయుడును తిరుపతి ఎస్పీగా బదిలీ చేసారు. సుబ్బారాయుడికే ఎర్రచందనం టాస్క్‌ఫోర్స్ ఎస్పీగా పూర్తి అదనపు బాధ్యతలు అప్పగించారు. వి.గీతికాదేవిని ఇంటలిజెన్స్ అడ్మిన్ ఎస్పీగా బదలీ చేసారు. జీఆర్ రాధిక,డీ.మేరీ ప్రశాంతిని,కె,ఆరీఫ్ హనీప్, కె.రఘువీరారెడ్డి,సిద్దార్ కౌశల్, సుమిత్ సునీల్, పీ.జగదీష్, ఎస్,శ్రీధర్,ఎం,సత్తిబాబులను డీజీపీ కార్యాలయంలో తదుపరి ఉత్తర్వులు వచ్చేవరకు రిపోర్ట్ చేయాలని ఆదేశం జారీ చేసారు.

# ఎన్టీఆర్ వైద్య సేవా ట్రస్ట్

>>చెడు అలవాట్ల వైపు మరలకుండా చెడు అలవాట్ల ద్వారా కొనితెచ్చుకొనే కొన్ని రోగాలకు ఉచిత సేవలను అందించడం జరుగుతుంది. ప్రభుత్వం దారిద్ర్యరేఖకు దిగువన ఉన్న పేదవారికి ఆరోగ్యశ్రీ కార్డులను జారీ చేస్తుంది. ఈ కార్డుల ద్వారా ఆరోగ్యశ్రీ పథకం కింద సేవలందిస్తున్న ప్రభుత్వ, ప్రైవేట్ ఆస్పత్రుల్లో నమోదై ఉచిత వైద్య సేవలను పొందవచ్చు.'డాక్టర్ ఎన్టీఆర్ వైద్య సేవా ట్రస్టు'గా ఆరోగ్యశ్రీ ట్రస్టు మార్పుపై అన్ని నెట్‌వర్క్ ఆస్పత్రులకు సమాచారం అందడం ఆ దిశలో మార్పులు చేయడం జరిగిపోయింది.

THE GOVERNMENT OF BODOLAND
Results of 13/07/2024
M.R.P. ₹.10/-
DrawDate on:13/07/24

NAGARAJA SERIES Dr No:2
1st Prize Rs.5000/- ND 935036
2nd Prize Rs.1000000/- 127450
3rd Prize Rs.7000/- 30862
4th Prize Rs.3500/-
29809 30308 37180 52974 57729
58534 69253 72141 74932 96799
5th Prize Rs.200/-
0067 0122 2871 3372 3916
4734 5398 6319 8361 9984
6th Prize Rs.100/-
1350 3798 5198 6110 6232
6534 7267 7758 8520 9956
7th Prize Rs.50/-
048 197 279 334 443
503 668 724 854 914
8st Prize Rs.100000/- 935036
9st Prize Rs. 50000/- 35036
10st Prize Rs. 30000/- 5036
11st Prize Rs. 1000/- 036
12st Prize Rs. 100/- 36
13st Prize Rs. 10/- 6

SINGAM SERIES Dr No:2
1st Prize Rs.5000/- SN 464335
2nd Prize Rs.1000000/- 763293
3rd Prize Rs.7000/- 93412
4th Prize Rs.3500/-
02662 06020 12019 20866 31346
47310 57625 68121 73748 74534
5th Prize Rs.200/-
2078 2534 4615 5080 5839
6710 7469 7810 7821 7964
6th Prize Rs.100/-
0347 0873 2909 4504 4577
5267 5770 6460 7136 8073
7th Prize Rs.50/-
031 145 226 384 455
553 658 769 811 959
8st Prize Rs.100000/- 464335
9st Prize Rs. 50000/- 64335
10st Prize Rs. 30000/- 4335
11st Prize Rs. 1000/- 335
12st Prize Rs. 100/- 35
13st Prize Rs. 10/- 5

DrawDate on:13/07/24

KUIL SERIES Dr No:2
1st Prize Rs.5000/- KH 412201
2nd Prize Rs.1000000/- 215945
3rd Prize Rs.7000/- 28323
4th Prize Rs.3500/-
05231 13128 19202 20091 26295
28144 42629 50518 89818 98317
5th Prize Rs.200/-
0360 1306 3935 4128 5093
5713 7671 7983 8200 8280
6th Prize Rs.100/-
1007 1038 1280 5161 5228
5596 7155 7804 8611 8934
7th Prize Rs.50/-
024 180 260 324 416
555 628 749 841 902
8st Prize Rs.100000/- 412201
9st Prize Rs. 50000/- 12201
10st Prize Rs. 30000/- 2201
11st Prize Rs. 1000/- 201
12st Prize Rs. 100/- 01
13st Prize Rs. 10/- 1

ROSA SERIES Dr No:2
1st Prize Rs.5000/- TE 582698
2nd Prize Rs.1000000/- 328209
3rd Prize Rs.7000/- 94475
4th Prize Rs.3500/-
09111 13955 27312 30602 34152
43052 46312 63481 98005 98238
5th Prize Rs.200/-
0703 0936 0957 4049 4139
6782 7471 8152 9455 9632
6th Prize Rs.100/-
1542 2145 2702 2755 5068
5214 8061 8211 9162 9736
7th Prize Rs.50/-
084 105 239 383 421
572 680 715 835 917
8st Prize Rs.100000/- 582698
9st Prize Rs. 50000/- 82698
10st Prize Rs. 30000/- 2698
11st Prize Rs. 1000/- 698
12st Prize Rs. 100/- 98
13st Prize Rs. 10/- 8

DrawDate on:13/07/24

DEAR SERIES Dr No:2
1st Prize Rs.5000/- CG 790205
2nd Prize Rs.1000000/- 998239
3rd Prize Rs.7000/- 85298
4th Prize Rs.3500/-
10093 10129 14493 20653 25121
25600 26010 29176 36904 52441
5th Prize Rs.200/-
0242 0768 1063 1573 3554
3949 4051 5506 7431 9485
6th Prize Rs.100/-
1937 2179 3374 6153 6280
6327 6748 9273 9623 9743
7th Prize Rs.50/-
079 143 283 390 418
550 666 774 896 965
8st Prize Rs.100000/- 790205
9st Prize Rs. 50000/- 90205
10st Prize Rs. 30000/- 0205
11st Prize Rs. 1000/- 205
12st Prize Rs. 100/- 05
13st Prize Rs. 10/- 5

ABBLE SERIES Dr No:2
1st Prize Rs.5000/- LD 087395
2nd Prize Rs.1000000/- 443514
3rd Prize Rs.7000/- 41662
4th Prize Rs.3500/-
12971 30333 35935 40454 42692
45295 49417 69240 71940 73491
5th Prize Rs.200/-
0852 1207 3606 4908 5622
7256 7547 8931 9161 9768
6th Prize Rs.100/-
3754 4204 4415 4765 5150
5155 5652 7617 8650 9553
7th Prize Rs.50/-
097 112 243 300 447
585 623 721 849 959
8st Prize Rs.100000/- 087395
9st Prize Rs. 50000/- 87395
10st Prize Rs. 30000/- 7395
11st Prize Rs. 1000/- 395
12st Prize Rs. 100/- 95
13st Prize Rs. 10/- 5

THE GOVERNMENT OF BODOLAND
Results of 13/07/2024
M.R.P. ₹.2/-
DrawDate on:13/07/24

THANGAM SERIES Dr No:2
1st Prize Rs.100000/- 471154
2nd Prize Rs.7000/- 69078
3rd Prize Rs.3500/-
00973 16360 33066 38360 39721
63203 77089 80637 96754 99202
4th Prize Rs.200/-
0251 0487 1454 2737 2945
3213 4443 5120 6081 8691
5th Prize Rs.100/-
1888 2382 2727 2993 3154
4160 5900 6356 8639 8823
6th Prize Rs.50/-
026 189 254 371 417
500 643 725 805 967

NALLANERAM SERIES Dr No:2
1st Prize Rs.100000/- 886737
2nd Prize Rs.7000/- 78978
3rd Prize Rs.3500/-
00032 32112 36178 40328 58360
61128 62037 62281 77053 90616
4th Prize Rs.200/-
0000 0958 2623 5888 6019
8109 8634 8796 9216 9681
5th Prize Rs.100/-
1052 1067 2942 3382 4106
4388 6120 8209 8788 9481
6th Prize Rs.50/-
080 156 251 322 440
536 652 771 880 903

DrawDate on:13/07/24

KUMARAN SERIES Dr No:2
1st Prize Rs.100000/- 724743
2nd Prize Rs.7000/- 43252
3rd Prize Rs.3500/-
02012 08636 13612 28569 29861
33294 44308 56651 64487 71719
4th Prize Rs.200/-
0105 1239 3654 3680 3696
4201 5401 5924 6174 9986
5th Prize Rs.100/-
0720 1956 3031 3349 3879
4795 5877 6655 7520 8203
6th Prize Rs.50/-
065 106 221 322 419
501 679 768 871 912

VISHNU SERIES Dr No:2
1st Prize Rs.100000/- 132661
2nd Prize Rs.7000/- 54724
3rd Prize Rs.3500/-
11710 20059 39182 39441 70874
73925 74954 79697 82115 88585
4th Prize Rs.200/-
0050 0204 0373 1394 1825
2329 2471 4309 5680 6954
5th Prize Rs.100/-
0266 2516 3789 3862 4292
4719 5431 5580 7954 8914
6th Prize Rs.50/-
085 196 270 330 407
546 613 749 810 996

DrawDate on:13/07/24

SWARNALAXMI SERIES Dr No:2
1st Prize Rs.100000/- 153618
2nd Prize Rs.7000/- 31423
3rd Prize Rs.3500/-
18548 29360 31567 42517 53337
53927 64840 75700 86971 97463
4th Prize Rs.200/-
0054 0089 0617 1971 2259
4260 5732 6139 6392 9891
5th Prize Rs.100/-
0048 0381 3943 5540 5910
6467 7414 8884 9323 9851
6th Prize Rs.50/-
021 183 234 333 449
583 670 707 831 961

LION SERIES Dr No:2
1st Prize Rs.100000/- 952829
2nd Prize Rs.7000/- 28976
3rd Prize Rs.3500/-
17566 28676 39761 41233 52372
63317 63977 74780 85853 96979
4th Prize Rs.200/-
0166 0266 0733 3876 4461
4885 4908 5052 5301 6783
5th Prize Rs.100/-
1351 2018 2127 3660 4471
4925 6119 6190 8229 8963
6th Prize Rs.50/-
039 184 220 320 433
531 639 747 824 978

# అనంత్ అంబానీ వివాహానికి హాజరైన చంద్రబాబు, పవన్



అనంత్ అంబానీ వివాహ వేడుకల్లో పాల్గొన్న సిఎం చంద్రబాబు, డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్

**అమరావతి, జులై 13, ప్రభాతవార్త ప్రతినిధి:** ముంబైలో ముఖేష్ అంబానీ తనయుడు అనంత్ అంబానీ వివాహ వేడుకలకు సిఎం చంద్రబాబునాయుడు, ఆయన సతీమణి భువనేశ్వరి పాల్గొన్నారు. శనివారం జరిగిన శుభ్ ఆశీర్వాద్ వేడుకకు సిఎం చంద్రబాబు హాజరై అనంత్ అంబానీ -రాధిక దంపతులను ఆశీర్వదించారు. డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్ తదితర ప్రముఖులు హాజరయ్యారు.

# గనుల శాఖ ముఖ్య కార్యదర్శిగా ముకేష్‌కుమార్ మీనా

**విజయవాడ,జులై 13,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ అబ్కారీ,గనుల శాఖ ముఖ్య కార్యదర్శిగా ముకేష్‌కుమార్ మీనాను నియమితులయ్యారు. ఆ మేరకు ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఇప్పటి వరకు ముఖేష్‌కుమార్ మీనా ఏపీ ఎన్నికల సంఘం (సిఇఒ) ప్రధాన అధికారిగా వ్యవహరించారు. ఆయన 2024 సార్వత్రిక ఎన్నికలను అత్యంత సమర్ధవంతంగా నిర్వహించడంలో విజయవంతమయ్యారు. ఆయనను కేంద్ర ఎన్నికల సంఘం రిలీవ్ చేసిన వెంటనే ఏపి ప్రభుత్వం ఆయన రాష్ట్ర సర్వీసుల్లో తీసుకోవాలని కీలక నిర్ణయం తీసుకుంది. 1998 బ్యాచ్‌కు చెందిన మీనా అత్యంత సమర్ధవంతుడైన అధికారిగా గుర్తింపు తెచ్చుకున్నారు. రాష్ట్రంలో గతంలో ముఖేష్ కుమార్‌మీనా పలుశాఖల్లో పనిచేసారు. తెలంగాణ లేని ఆంధ్రప్రదేశ్‌లో ఆయన రాజ్‌భవన్ తొలి కార్యదర్శిగా వ్యవహరించి, మంచి పేరు తెచ్చుకున్నారు. సాంఘిక,గిరిజన సంక్షేమశాఖ కార్యదర్శిగాను, పర్యాటక, భాషా, సాంస్కృతిక, పురావస్తు శాఖ కార్యదర్శిగాను ఆయన రాష్ట్రంలో పనిచేసి సమర్ధనైన అధికారిగా గుర్తింపు పొందారు. పరిశ్రమలు, ఆర్థిక, చేనేత జౌళి శాఖ కార్యదర్శిగా బాధ్యతలు నిర్వర్తించారు.

**ఎపి సిఇఒగా వివేక్ యాదవ్:ఉత్తర్వులు జారీ**

ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారిగా ఐఏఎస్ వివేక్ యాదవ్ నియమితులయ్యారు. ప్రస్తుత సీఈవో ముఖేష్ కుమార్ మీనా స్థానంలో వివేక్ యాదవ్‌ను కేంద్ర ఎన్నికల సంఘం నియమించింది. ఈ మేరకు సెంట్రల్ ఎలక్షన్ కమిషన్ శుక్రవారం ఉత్తర్వులు జారీ చేసింది. ఎపి సిఇఒ గా వివేక్ యాదవ్ ఛార్జ్ తీసుకోగానే సిఇఒ బాధ్యతల నుంచి ఎంకే మీనా రిలీవ్ కానున్నారు.

ఎంకే మీనాకు చంద్రబాబు ప్రభుత్వంలో కీలక శాఖ అప్పగించనున్నట్లు ప్రచారం జరుగుతోంది. ఇటీవల జరిగిన అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికలు ముఖేష్ కుమార్ మీనా నేతృత్వంలోనే జరిగాయి. ముఖేష్‌కుమార్ మీనాను ఎపి ప్రభుత్వం రాష్ట్ర సేవల్లోకి తీసుకొనున్నది.

# కాళ్లకు దండం పెట్టే సంస్కృతి వీడాలి: సిఎం చంద్రబాబు

**విజయవాడ.జూలై13,ప్రభాతవార్తప్రతినిధి:** కాళ్లకు దండం పెట్టే సంస్కృతి వీడాలని సీఎం చంద్రబాబు తెలిపారు. శనివారం ఎన్టీఆర్ భవన్‌లో చంద్రబాబు మీడియాతో ఇష్టాగోష్టిలో మాట్లాడుతూ ఎందుకో తెలియదు, రాజకీయాల్లో గాని, మరి కొన్ని వ్యవస్థల్లోగాని ఆయా నాయకులు, వ్యక్తుల కాళ్ళకు నమస్కరించే పరిస్థితి వచ్చింది. చివరికి దీనిని కొందరు తప్పనిసరి చర్యగా మార్చారు. తమ కాళ్ళకు మొక్కాలనే ఓ అహంభావ వైఖరికి దిగజార్చారు. ఇక ఇటువంటి విధానానికి స్వస్తి చెప్పాల్సిన అవసరం ఉందన్నారు. "ఎవరైనా నా కాళ్లక దండం పెడితే, వారి కాళ్లకు నేను దండం పెడతా. ఇవాళ్టి నుంచి నా కాళ్లకు దండం పెట్టే విధానానికి ఫుల్‌స్టాప్ పెడుతున్నా. తల్లిదండ్రులు, భగవంతుడి కాళ్లకు దండం పెట్టాలి తప్ప నాయకులకు కాదు. నాయకుల కాళ్లకు దండం పెట్టి ఎవరూ తమ గౌరవాన్ని తగ్గించుకోవద్దు. నాయకుల కాళ్లకు ప్రజలు, పార్టీ శ్రేణులు దండం పెట్టొద్దనే సంస్కృతి నా నుంచే ప్రారంభిస్తున్నా" అని సీఎం చంద్రబాబు తెలిపారు. రాజకీయాల్లో మనం ఇకపై కొన్ని పద్ధతులు పాటించాలన్నారు. మనకు ఎంత మంది ఓటు వేసి గెలిపించారన్నది ముఖ్యం కాదు, గెలిచిన తరువాత ప్రజలందరికి చట్టసభల్లో మనం ప్రతినిధులం, మన ఒక్కరమనే భావన వీడనాడాలన్నారు. మనంలో ప్రజలందరి ఆశలు, నమ్మకం ఉన్నాయనే విషయాన్ని గుర్తించాలన్నారు. ఇకపై కాళ్ళకు దండంపెట్టే పద్ధతి రాజకీయాల్లో ఉండకూడదని స్పష్టం చేసారు. ప్రజా ప్రతినిధులుగా వారి సమస్యలను పరిష్కరించడం ఆ దిశలో నడుచుకోవడం ముఖ్యమన్నారు.

## వారం - వర్జ్యం

తేది : 14-07-2024, ఆదివారం,
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
ఆషాఢమాసం, ఉత్తరాయనం,
గ్రీష్మ ఋతువు, శుక్లపక్షం,
అష్టమి సా.5.26,
చిత్త రా.10.06,
వర్జ్యం తె.4.15-6.01
దు.సా.5.05-5.57
రాహుకాలం - సా.4.30-6.00

## వార్తాఫలం

**మేషం:** పరిచయాలు పెరుగుతాయి. ప్రముఖుల నుండి ఆహ్వానాలు అందుకొంటారు.

**వృషభం:** కొత్తవ్యక్తులు పరిచయమై నూతన కార్యక్రమాలకు శ్రీకారం చుడతారు.

**మిథునం:** మిత్రులతో ఏర్పడిన విభేదాలు పరిష్కారమవుతాయి. ఆకస్మిక ప్రయాణాలు లాభిస్తాయి.

**కర్కాటకం :** ఆకస్మిక ప్రయాణాలలో నూతన మిత్రుల పరిచయాలు. ఉద్యోగాలలో ప్రోత్సాహం.

**సింహం:** కార్య జయం పొందుతారు. బంధువులను కలిసి ఆనందంగా గడుపుతారు.

**కన్య :** నూతనోత్సాహంతో ముందుకు సాగుతారు. ఆర్థిక పరిస్థితి మెరుగుపడుతుంది.

**తుల :** బంధువులతో ఏర్పడిన వివాదాలు పరిష్కరించుకొంటారు. గృహనిర్మాణ ఆలోచనలు నిదానంగా సాగుతాయి.

**వృశ్చికం:** మిత్రుల నుండి ఒత్తిడులు పెరిగిన అధిగమిస్తారు. దూర ప్రయాణాలు లాభిస్తాయి.

**ధనుస్సు:** సన్నిహితుల నుండి శుభవార్తలు వింటారు. ఆర్థిక పరిస్థితి మెరుగుపడుతుంది.

**మకరం:** కుటుంబ సభ్యులలో ఏర్పడిన వివాదాలు పరిష్కరించు కొంటారు. గృహనిర్మాణ ఆలోచనలలో తొందరపాటు వద్దు.

**కుంభం:** కుటుంబంలో శుభకార్యాల ప్రస్తావన వుంటుంది. ఆర్థిక పరిస్థితి అభివృద్ధి సాధిస్తారు.

**మీనం :** వ్యవహారాలలో ఆటంకాలు ఎదురైన మిత్రుల సాయం అందుతుంది.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# 'తల్లికి వందనం' మార్గదర్శకాలు త్వరలో ఖరారు

## పాఠశాల విద్యాశాఖ వెల్లడి

**విజయవాడ,జూలై13,ప్రభాతవార్తప్రతినిధి:** 'తల్లికి వందనం' పథకంపై పాఠశాల విద్యాశాఖ కీలక ప్రకటన చేసింది. ఈ పథకం మార్గదర్శకాలను ఇంకా ఖరారు చేయలేదని పాఠశాల విద్యాశాఖ ప్రకటించింది. తల్లికి వందనం పథకం కింద రూ.15 వేలు రావాలంటే ఇవే మార్గదర్శ కాలంటూ సోషల్ మీడియాలో జరుగుతున్నక తప్పుడు ప్రచారాన్ని నమ్మవద్దని కోరింది. ఈ పథకం విధివిధానాలు ప్రభుత్వం రూపొం దించిన తర్వాత విడుదల చేస్తామని, అప్పటి వరకూ ఎలాంటి అవాస్తవాలు నమ్మవద్దని సూచించింది. రాష్ట్ర ప్రభుత్వం విద్యార్ధులను పాఠశాల, ఉన్నత పాఠశాల, ప్లస్‌టు(ఇంటర్) విద్యను ప్రోత్సహించేందుకు "తల్లికి వందనం" పథకం కింద ఇంటికి ఎంత మంది విద్యార్థులుంటే వారి తల్లుల ఖాతాలో ఒక్కొక్క విద్యార్థికి రూ.15వేల చొప్పున నగదును జమ చేస్తానని ఎన్నికల వాగ్దానంగా ప్రకటించింది. అయితే ఈ పథకాన్ని గత ప్రభుత్వంలో మాదిరి గానే ఒక్కరికే వర్తింప చేస్తారంటూ సామాజిక మాధ్యమాల్లో కథనాలు వస్తున్నాయి. ఈ కథనలు నిజం కాదని పాఠశాల విద్యాశాఖ తన ప్రకటన ద్వారా స్పష్టం చేసింది.

# పరిశ్రమలకు చేయూత నిస్తాం: ముందుకు రండి!

## శ్రీకాళహస్తి శాసనసభ్యుడు వెంకటసుధీర్‌రెడ్డి



పారిశ్రామిక వేత్తల సమావేశంలో మాట్లాడుతున్న బొజ్జల సుధీర్‌రెడ్డి

**శ్రీకాళహస్తి,జూలై 13 ప్రభాతవార్త** శ్రీకాళహస్తి నియోజకవర్గంలోని నిరుద్యోగ యువతీ యువకులకు ఉపాధి కల్పించుటకు పరిశ్రమలు ఎంతో అవసరం అని పారిశ్రామిక వేత్తలు ముందుకు వస్తే ప్రభుత్వం నుంచి అన్ని సదుపాయాలు కల్పించ బడుతుందని శ్రీకాళహస్తి శాసనసభ్యుడు బొజ్జల వెంటకసుధీర్‌రెడ్డి పిలుపు నిచ్చారు. ఈ మేరకు శనివారం ఆయన పలువురు పారిశ్రామిక వెత్తలతో చర్చించారు. శ్రీకాళహస్తి పుణ్యక్షేత్రం ప్రశాంతమైన ప్రదేశమని ఎలాంటి వత్తిడులుండని అంతేకాక కార్మిక సమస్య తలెత్తకుండా తాము సహాకరిస్తామని సుధీర్‌రెడ్డి వారికి భరోసా ఇచ్చారు. శ్రీకాళహస్తి నియోజకవర్గంలో పరిశ్రమల స్థాపనకు తన తండ్రి బొజ్జల గోపాలకృష్ణారెడ్డి హయాం నుంచి సహాకరిస్తున్నామని వెంకటసుధీర్‌రెడ్డి వివరించారు. 1994లో అప్పటి పారిశ్రామికవెత్త లగడపాటి రాజగోపాల్‌కు సహాకరించారన్నారు. ఫలితంగా మొదటి భారీ పరిశ్రమ లాంకో ఇక్కడ వెలిసిందన్నారు. అలాగే పక్కనే మరో సంస్థ ఏర్పాటుకు అలాగే పాగాలి సమీపంలో విష్ణుకెమికల్స్ సంస్థ, శ్రీకాళహస్తి-తిరుపతి మార్గంలోని ఇసుక గుంట సమీపంలో లక్ష్మీబాటలింగ్ కంపెనీ(థమ్స్ ఆప్)కి అనుమతించి పరిశ్రమలకు చేయూత నిచ్చి ఈ ప్రాంత ప్రజలకు ఉపాధి సదుపాయాలు కల్పించారన్నారు. 2014-19లో కూడా బొజ్జల గోపాలకృష్ణారెడ్డి హయాంలో నే ఏర్పేడు మండలంలోపలు సెల్ కంపెనీలతో పాటు ప్రతిష్టాత్మకంగా ఐఐటి, ఐసర్ విద్యాసంస్థలు వచ్చాయన్నారు. ఇలా తన కుటుంబం ఆది నుంచి పరిశ్రమల స్థాపనకు పారిశ్రామిక వెత్తలకు అండగా ఉంటున్నారన్నారు. గతంలో భూమి పూజలు జరిపిన ఆపాచి పరిశ్రమల నిర్వాహాకులతో కూడా చర్చించినట్లు వివరించారు. మన్నవరం వద్ద ఉన్న విద్యుత్ ఉపకరణాల తయారి (భెల్) పునఃప్రారంభానికి తమ నాయకుడు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకొచ్చినట్లు సుధీర్‌రెడ్డి వివరించారు. ప్రశాంతమైన శ్రీకాళహస్తిలో పరిశ్రమల స్థాపనకు వాతావరణం అనుకూలంగా ఉందని ప్రస్తుతం ఎన్నో పరిశ్రమలున్నాయని కొత్త వాటిని ఆహ్వాని స్తున్నట్లు వివరించారు. సాఫ్ట్‌వేర్ కంపెనీలను ఏర్పాటు చేయటానికి పెట్టుబడి దారులను ఆహ్వాని[...]ంపెనీలు ఏర్పాటు[...]యాలతో పాటు ప్రధాన నగరాలైన చెన్నై, బెంగుళూరు, విశాఖ పట్టణంలకు కనెక్టివిటి ఉందని పారిశ్రామిక వాడలున్నాయని వివరించారు. ఇక ప్రభుత్వం నుంచి కావాల్సిన అన్ని సదుపాయాలు కల్పించుటకు తాను వ్యక్తిగతంగా సహాకరిస్తానని సుదీర్‌రెడ్డి వివరించారు. ఎన్నికల సమయంలో గ్రామాల్లోని యువకులకు నిరుద్యోగులకు ఉపాధి అవకాశం కల్పిస్తామని భరోసా ఇచ్చామని కాబట్టి పరిశ్రమల స్థాపనతోనే ఇది సాధ్యమౌతుందని భావించి శ్రద్ద తీసుకుంటున్నట్లు తెలిపారు. అంతేకాక ఇక్కడ ఏర్పాటు చేసే పరిశ్రమల సమస్యలు రాకుండా కంటికి రెప్పలా కాపాడుకుంటామని వివరించారు. ఓ వైపు అభివృద్ధి, మరో వైపు నిరుద్యోగులకు ఉపాధి అవకాశాల కోసం ప్రణాళికలు రూపొం దించుకున్నట్లు తన విజన్‌ను వివరించారు. పారిశ్రామిక వెత్తల సమావేశంలో మాట్లాడుతున్న బొజ్జల సుధీర్‌రెడ్డి

# విద్యుత్ సంస్థలో డైరెక్టర్ల రాజీనామాల ఆమోదం

**విజయవాడ,జూలై13,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ ట్రాన్స్‌కో, జెన్‌కో, డిస్కంట డైరెక్టర్ల రాజీనామాలను ఆమోదిస్తూ ప్రభుత్వం గురువారం గేజిట్ నోటిఫికేషన్ ఇచ్చింది. డైరెక్టర్లు టి.వీరభద్రారెడ్డి, డీఎస్‌జీఎస్‌ఎస్ బాబ్జీ, సయ్యద్ రఫీ, ఎంవీవీ సత్యనారాయణ, సి.శ్రీనివాసమూర్తి, ఏవీవీ సూర్యప్రతాప్, వి.బ్రహ్మానందరెడ్డి, బి.జయభారత్ రావు, టి.వనజ, కె.శివప్రసాదరెడ్డి ఈనెల 3న తమ పదవులకు రాజీనామా చేశారు. ఏపీఎస్‌పీడీసీఎల్‌కు చెందిన పీవీ శశికళ, సీపీడీసీఎల్ డైరెక్టర్ రమాదేవి, ఈపీడీసీఎల్ డైరెక్టర్ అనుసూరి రాధిక గత నెల 13న తమ పదవులకు రాజీనామా చేశారు. ఏపీ ట్రాన్స్‌కో జాయింట్ మేనేజింగ్ డైరెక్టర్ (విజిలెన్స్) బి.మల్లారెడ్డి రాజీనామానూ ప్రభుత్వం ఆమోదించింది. ఆయన తన రాజీనామాను గత నెల 8న ప్రభుత్వానికి పంపారు. పునరుత్పాదక ఇంధన వనరుల అభివృద్ధి సంస్థ (నెడ్‌క్యాప్) ఛైర్మన్ వేల్పుల రవికుమార్ గత నెల 13న చేసిన రాజీనామాను ప్రభుత్వం ఆమోదించింది. రాష్ట్రంలో విద్యుత్ భద్రత పర్యవేక్షణకు మరో రెండు కార్యాలయాల ఏర్పాటుకు అనుమతిస్తూ ప్రభుత్వం గెజిట్ జారీచేసింది. తిరుపతి కేంద్రంగా డిప్యూటీ చీఫ్ ఎలక్ట్రికల్ ఇన్‌స్పెక్టర్ కార్యాలయం, రాజమహేంద్రవరంలో ఎలక్ట్రికల్ ఇన్‌స్పెక్టర్ కార్యాలయం ఏర్పాటుకు ప్రభుత్వం గత ఏడాది అక్టోబరు 16న పాలనాపరమైన అనుమతులు ఇచ్చింది. వారికి జీతాల చెల్లింపు కోసం ప్రత్యేక, డీడీఓ కోడ్‌ను ఆర్థిక శాఖ కేటాయించింది. ఈ మేరకు తగిన చర్యలు తీసుకోవాలని గుంటూరులోని ఎలక్ట్రికల్ సేఫ్టీ, చీఫ్ ఎలక్ట్రికల్ ఇన్‌స్పెక్టర్‌ను ప్రభుత్వం ఆదేశించింది. ఇన్‌క్యాప్ సీఈఓగా రాజేంద్రన్ ఎంఎస్‌ఎంఈ కార్పొరేషన్ సీఈఓగా ఆదర్శ్ రాజేంద్రన్‌కు పూర్తి అదనపు బాధ్యతలను ప్రభుత్వం అప్పగించింది. ఇప్పటిదాకా రాష్ట్ర ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్ (ఇన్‌క్యాప్) ఎండీ, రాష్ట్ర మౌలిక సదుపాయాల సంస్థ సీఈఓగా ఉనన్న నీలకంఠారెడ్డిని సాధారణ పరిపాలన శాఖకు బదిలీచేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. నీలకంఠారెడ్డి గత ప్రభుత్వం హయంలో పలు అవకతవకలకు సహకరించారనే అభియోగాలను ఎదుర్కొన్నారు.

# ప్రభుత్వ ఆసుపత్రి నిర్మాణ పనుల తీరుపై మంత్రి రామానాయడు ఆగ్రహం

## జగన్ విధ్వంసానికి ఇదొక నిదర్శనం, ఆసుపత్రి ఆకస్మిక తనిఖీలో వెలుగు చూసిన లోపాలు



ఆసుపత్రి స్లాబ్ పరిశీస్తున్న రామానాయడు

**ప్రభాతవార్త జూలై,13: పాలకొల్లు:** పాలకొల్లులో రూ.12.60 కోట్లతో చేపట్టిన వంద పడకల ప్రభుత్వ ఆసుపత్రి నిర్మాణ పనుల తీరుపై రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. జగన్ 5 ఏళ్ల విధ్వంసం అమరావతి, పోలవరంలోనే కాదని ఆసపత్రి, భవన నిర్మాణ పనుల్లోనూ కనిపిస్తుందన్నారు. పాలకొల్లులో శనివారం ఉదయం వంద పడకల ప్రభుత్వ ఆసుపత్రిని మంత్రి రామానాయుడు ఆకస్మికంగా తనిఖీ చేశారు. కొత్త భవన అస్తవ్యస్త పనులపై అసహానం వ్యక్తం చేస్తూ ఇంజనీరింగ్ అధికారులపై మండిపడ్డారు. పనుల పరిస్థితిని జిల్లా కలెక్టర్, సంబంధిత శాఖ కమీషనర్‌లకు వివరించారు. ముందుగా పాత భవనంలో కొనసాగుతున్న ఆసుపత్రిని పరిశీలించారు. అక్కడ బాలింతలను పలకరించి శిశువులను ఎత్తుకుని ముద్దాడారు ఏమన్నా ఇబ్బందులు ఉన్నాయా అంటూ ఆరా తీశారు. ప్రమాదకర పరిస్థితుల్లో ఉన్న పాత భవన స్లాబ్‌ను మంత్రి పరిశీలించగా సిమెంట్ పెచ్చులుగా ఊడి బయలకు ఇనుప ఊచలు కనిపిస్తున్నాయి. స్లాబ్‌లో నీరు లీకేజ్ అవుతుంది భవనం మేడ పైకి ఎక్కగా మధ్యలో వర్షపు నీరు నిల్వ పరిస్థితిని చూసి ఇదేంటంటూ ఇంజనీరింగ్ అధికారులను ప్రశ్నించారు. స్లాబ్‌కి ఇరువైపులా ఎత్తి చేసి మధ్యలో వదిలేయడమేంటంటూ నిలదీశారు. మీ ఇంటి నిర్మాణాలు ఇలాగే ఉంటాయా అంటూ మండిపడ్డారు. కొత్త భవన నిర్మాణ పనులను మంత్రి రామానాయుడు పరిశాలించారు. అక్కడ పనుల్లో పలు లోపాలను గుర్తించారు. ప్రారంభానికి నోచుకోకుండానే స్లాబ్ లీకేజీతో పాటు లోపలకు వర్షం నీరు చేరడంపైన ఇవేం పనులంటూ అధికారులను నిలదీశారు. ప్రభుత్వం మారి నెల రోజులు అయిందని అధికారులు తీరు మార్చుకుని నాణ్యత సవ్యంగా పనులు జరిగేలా దృష్టి సారించాలన్నారు. ఈ పనుల సమయంలో కనీసం ఎమ్మెల్యేగా నా దృష్టికి తీసుకురావడం గానీ, నేను రెండు మూడు సార్లు వచ్చిన మీరు ఉండడం గానీ జరగలేదు. వైసిపి వాళ్లతో కలిసి తిరుగారు. ఇప్పుడు లోపభూయిష్టంగా జరిగిన పనులకు బాధ్యులు ఎవరు అంటూ ఇంజనీరింగ్ అధికారులను విలేకరులతో మాట్లాడుతూ టిడిపి ప్రభుత్వంలో చంద్రబాబు ఆనాడు 1998 లో 30 పడకల ప్రభుత్వ ఆసుపత్రిని 50 పడకల స్థాయికి పెంచగా మళ్ళీ 2019 లో వంద పడకల స్థాయికి పెంచి కష్టపడి రూ.12.60 కోట్లు తీసుకువచ్చానన్నారు. దురదృష్టవశాత్తు ప్రభుత్వం మారడంతో ఏడాదిలో పూర్తి కావలసిన నిర్మాణం వైసిపి ప్రభుత్వం ఐదేళ్ళు గడిచిన నేటికీ అసంపూర్తిగానే ఉందంటే వైసిపి నాయకుల చేతగానితనం అసమర్ధతే నన్నారు. అసంపూర్తి దశలో ఉన్న భవన నిర్మాణం త్వరితగతితో పాటు పాత భవన మరమ్మత్తు పనులు నోచుకునేలా ప్రత్యేక దృష్టి పెడతానని మంత్రి రామానాయుడు తెలిపారు. పాలకొల్లు ప్రభుత్వ ఆసుపత్రిలో మెరుగైన వైద్యసేవలతో పాటు డయాలసిస్‌ను అందుబాటులోకి తీసుకువస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపీ మెడికల్ కార్పోరేషన్ ఇంజినీర్ల బృందం ఎస్ఇ కె. బలరామారెడ్డి, ఈఈ బివిగిరి, డిఎం శ్రీనివాస్ రెడ్డి, సూపరింటెండ్ ఉన్నారు.

# గంజాయి నిరోధంపై యాంటీ టాస్క్‌ఫోర్స్ టీమ్

## - క్షేత్రస్థాయిలో బేసిక్ పోలీసింగ్ బలోపేతం - అత్యాచారాలకు చెక్‌పెడతాం :తిరుపతిలో డిజిపి ద్వారకా తిరుమలరావు



**తిరుపతి,జులై 13ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్ర ప్రదేశ్‌ను గంజాయి రహిత రాష్ట్రంగా తయారు చేసేందుకు ప్రత్యేకంగా టోల్‌ఫ్రీనంబర్ ఏర్పాటు చేస్తామని రాష్ట్ర డిజిపి ద్వారకా తిరుమలరావు వెల్లడించారు. యాంటీ నార్కోటిక్స్ టాస్క్ ఫోర్స్ టీమ్‌ను త్వరలో ఏర్పాటు చేస్తున్నా మన్నారు. సవరణ చేసిన మూడు నూతన చట్టా లపై పోలీసులకు అవగాహన కల్పిస్తున్నామని డిజిపి చెప్పారు. పోలీసులు ప్రజలకు మెరుగైన సేవలందించి, జవాబుదారీతనంగా ఉండాలని, ప్రతి ఒక్కరూ చట్టాన్ని గౌరవించాలని స్పష్టం చేశారు. రాష్ట్ర డిజిపిగా బాధ్యతలు చేపట్టిన ద్వారకా తిరుమలరావు తొలిసారిగా శనివారం మధ్యాహ్నం తిరుపతికి చేరుకున్నారు. పోలీసు అతిధిగృహంలో అనంతపురం రేంజ్ డిఐజి డాక్టర్ షిమోషి బాజ్పేయి, రాయలసీమ జిల్లాల ఎస్పీలు హర్షవర్ధన్‌రాజు( తిరుపతి), మణికంఠ చందోలు(చిత్తూరు), గౌతమిశాలి (అనంతపురం), సిద్దార్థకౌశల్(కడప), కృష్ణకాంత్(కర్నూలు), కృష్ణా రావు (అన్నమయ్య), మాధవరెడ్డి(సత్యసాయి) లతో కలసి పలు అంశాలపై సమీక్షించారు. అనంత పురం, కర్నూలు రేంజ్ పరిధిలో శాంతి భద్ర తలు కాపాడే విధానం, నేరాల కట్టడి, స్థానిక సమస్యలపై ఆయా జిల్లాల ఎస్పీలతో కూలం కుషంగా చర్చించారు. కొంతకాలంగా జిల్లాల పరి ధిలో పోలీసులు, పోలీసు అధికారులు ఎదు ర్కొంటున్న సమస్యలపై ఆరా తీసి వాటికి పరి ష్కారం సూచించారు. పోలీసుశాఖలో సమర్ధ వంతంగా విదులునిర్వహించడానికి అవసరమైన వనరులు సరిగా లేవని, వాటిలో వాహనాలు పాతబడ్డాయని, త్వరలో కొత్తవాహనాలు సమ కూరుస్తామన్నారు.

సిబ్బంది సంక్షేమంపై ప్రత్యేకంగా ఫోకస్ చేస్తానన్నారు. త్వరలో పోలీ సుల ఎంపిక చేపడతామని, గంజాయి నియంత్రణపై వందరోజుల ప్రణాళిక రూపొందిం చామన్నారు. గంజాయి మాదకద్రవ్యాలపై ప్రజలకు, చిన్నపిల్లలకు కూడాఅవగాహన కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. పోలీసులు నైపుణ్యాలను పెంపొందించుకుని పనితీరు మెరుగు పరచుకోవాలని డిజిపి నిర్దేశం చేశారు. ఎర్రచందనం అక్రమరవాణా, సంపద పరక్షణకు ప్రత్యేక టాస్క్‌ఫోర్స్ సమర్ధవంతంగా పనిచే స్తోందని ద్వారకా తిరుమలరావు కితాబిచ్చారు. రాష్ట్రంలో మరిన్ని జిల్లాల్లో పూర్తి స్థాయిలో సిసికెమెరాలు ఏర్పాటు చేస్తామని, మహిళలపై, బాలికలపై అత్యాచారాలు, అఘాయిత్యాలను ప్రణాళిక బద్ధంగా పూర్తిగా అరికడతామన్నారు.

# జిపిఎస్‌ను తక్షణం రద్దు చేయాలి: గ్రామ రెవెన్యూ అధికారుల సంఘం డిమాండ్

**విజయవాడ, జూలై 13, ప్రభాత'వార్త' :** జిపిఎస్ అమలుపై జూలై 12న గెజిట్ నోటిఫికేషన్‌ను తక్షణం రద్దు చేయాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గ్రామ రెవెన్యూ అధికారుల సంఘం రాష్ట్ర అద్యక్షులు భూపతిరాజు రవీంద్రరాజు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం అప్పలనాయుడులు డిమాండ్ చేశారు. అధికారంలోకి రాగానే సిపిఎస్ రద్దు చేస్తామని మాటిచ్చి అధికారంలోకి రాగానే మాటతప్పిన జగన్మోహన్‌రెడ్డి కి వ్యతిరేకంగా రాష్ట్ర ఉద్యోగులందరూ కలిసి కట్టుగా కూటమి ప్రభుత్వాన్ని అధికారంలోకి తేవడానికి కృషి చేశారన్నారు. జిపిఎస్ అమలు చేస్తున్నట్లు వచ్చిన జీఓ పై సిపిఎస్ ఉద్యోగులు ఆందోళన చెందుతున్నారని, కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఓపిఎస్ అమలు చేయడానికి కమిటీ వేసి సంవత్సరంలోపు నిర్ణయం తీసుకుంటామని జనసేన అధ్యక్షులు, డిప్యూటి సిఎం పవన్ కళ్యాణ్ సిపిఎస్ ఉద్యోగుల కిచ్చిన హామీని అమలు చేయా లన్నారు. రాష్ట్రాభివృద్ధికి విశేషంగా కృషి చేస్తున్న సిఎం చంద్రబాబు నాయుడు ఉద్యోగుల నమ్మకాన్ని వమ్ము చేయకుండా వెంటనే ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తారని కోరుతున్నామన్నారు.

# శ్రీకాళహస్తిలో రికార్డు స్థాయిలో పూజలు: అభిషేకాలు

**శ్రీకాళహస్తి,జూలై 13 ప్రభాతవార్త** శ్రీకాళహస్తీశ్వ రాలయంలో శనివారం రికార్డు స్థాయిలో రాహుకేతుదోష నివారణ పూజలు, అభిషేకాలు జరిగాయి. అయితే దేవస్థానం భక్తుల నుంచి ఆదాయాలే మినహా వారి తిప్పలు పట్టడం లేదు. అధికారులు, ద్వితీయశ్రేణి అధికారులు భకక్తులు ఎదుర్కొంటున్న సమస్యలపై దృష్టిసారించటం లేదు. ఆలయానికి రాహుకేతుదోష నివారణ పూజల ద్వారా వచ్చే ఆదాయాలు అందులో వాటాలు తప్ప ఇక్కడకు వచ్చిన భక్తులు ఎదుర్కొంటున్న సమస్యలపై స్పందించటం లేదు. ఇక్కడ భక్తులు ఎదుర్కొంటున్న సమస్యలు ఎవరికి మొరబెట్టుకోవాలనే సమాచారం కూడా లేదు. శనివారం వరుస సెలవులతో సుమారు పాతిక వేల మంది దర్శనం చేసుకున్నట్లు ప్రకటించారు. శనివారం సాయంత్రం నుంచి భక్తులు పోలో మని వస్తున్నారు. ఆలయంలో కూడా రద్దీ అధికంగా ఉంది. శ్రీకాళహస్తీశ్వరాలయంలో నిర్వ హించే మహిమాన్విత పూజల్లో రాహుకేతుదోష నివారణ పూజలు ఒకటి ఈ పూజల ద్వారా ఆలయానికి ఆదాయాలు వస్తున్నాయి.

# లారీని ఢీకొన్న కారు: వ్యక్తి మృతి



**కాణిపాకం, జూలై 13 ప్రభాతవార్త:** ముందు వెళుతున్న లారీని వేగంగా వెళ్ళి కారు ఢీకొన్న సంఘటనలో ఓ వ్యక్తి అక్కడిక్కడే మృతి చెందిన సంఘటన చిత్తూరు జిల్లా కాణిపాకం పోలీస్‌స్టేషన్ ఫరిధిలోని తిరుపతి-బెంగుళూరు సిక్స్‌లేన్ రోడ్డు చిగరపల్లె బ్రిడ్జివద్ద శనివారం మధ్యాహ్నం చోటు చేసుకుంది. సంఘటనకు సంబంధించి స్థానిక ఎస్సై రామ్మోహన్ కథనం మేరకు వివరాలిలావున్నాయి. తెలంగాణా రాష్ట్రం సూర్యాపేటకు చెందిన ఉపేంద్రాచ్చారి(35) మరో ఏడు మంది కలసి తిరుమల దర్శనార్థం వచ్చారు. తిరుమల దర్శనానంతరం మధ్యాహ్నం 12 గంటలకు తిరుమల నుండి కాణిపాకం ఆలయ దర్శనార్థం బయలు దేరారు. వీరు ప్రయాణీస్తున్న కారు డ్రైవర్ తిరుపతి-బెంగుళూరు సిక్స్‌లేన్ రోడ్డు చిరగపల్లె బ్రిడ్జి వద్ద అతివేగంగా అజాగ్రత్తగా నడుపుతూ ముందు వెళుతున్న లారీని ఆపై డివైడర్‌ను ఢీకొన్నాడు. దీనితో కారులో ప్రయాణిస్తున్న ఉపేంద్రాచ్చారి తీవ్ర గాయాలకు గురై అక్కడిక్కడే మృతి చెందాడు. అలాగే కారు డ్రైవర్ మధుతో సహా మిగిలిన వారు స్వల్ప గాయాలతో ప్రమాదం నుండి బయటపడ్డారు.

# తిరుమల సమాచారం

## వేదవర్ధనతీర్థస్వామికి టిటిడి పెద్దమర్యాద

**తిరుమల,జులై 13ప్రభాతవార్తప్రతినిధి:** చాతుర్మాసదీక్షలో భాగంగా శ్రీవేంకటేశ్వరస్వామి ఆశీస్సులందుకునేందుకు తిరుమలకు వచ్చిన ఉడిపి షిరూరు మఠం పీఠాధిపతి వేద వర్ధనతీర్థస్వామికి టిటిడి ఆలయ అధికారులు పెద్దమర్యాదతో స్వాగతం పలికారు. శని వారం ఉదయం ఆలయం మహద్వారం వద్దకు టిటిడి జెఇఒ వీరబ్రహ్మం, ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథం, పేష్కార్ శ్రీహరి స్వాగతం పలికి ఆలయంలోపలకు తీసుకెళ్ళారు. తొలుత ధ్వజస్తంభం మొక్కిన స్వామి అనంతరం శ్రీవారిని దర్శించుకుని ఆశీస్సులందుకున్నారు. రంగనాయకుల మండపంలో వేద పండితులు వేదాశీర్వచనం చేశారు. ఆలయ అధికారులు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

## ఇకపై ఆధార్‌తో శ్రీవారి సేవలు కల్పించేలా కార్యాచరణ

### - మధ్యవర్తులు,దళారుల బెడద లేకుండా చర్యలు :టిటిడి



**తిరుమల,జులై 13ప్రభాతవార్తప్రతినిధి:** శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనానికి విచ్చేసే భక్తులకు టిటిడి కల్పిస్తున్న దర్శనం, వసతి తదితర సేవలు దళారుల ప్రమేయం లేకుండా మరింత పారదర్శకంగా నేరుగా అందిం చేందుకు టిటిడి కార్యచరణ రూపొందించింది. ఇందులో భాగంగా భక్తులకు ఆఫ్‌లైన్ (కౌంటర్‌సేవలు), ఆన్‌లైన్ (వెబ్‌పోర్టల్) రెండిం టిల అందించే సేవలు అనేకమంది వ్యక్తులు భక్తులను మోసంచేసి భారీ మొత్తంలో డబ్బులు వసూలుచేస్తున్నారు. భక్తులకు మధ్యవర్తుల ప్రమేయం లేకుండా టిటిడి అందిస్తున్న సేవలలో పారదర్శకతను పెంచేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలని టిటిడి ఇఒ జె.శ్యామలరావు ఆదేశించారు. ఆఫ్‌లైన్‌లో, ఆన్‌లైన్‌లో టిక్కెట్లు పొందే దళారులు, మధ్యవర్తులపై టిటిడి చర్యలు చేపట్టింది. బల్క్ బుకింగ్‌లకు ఉపయోగించే మొబైల్ నంబర్లు, మెయిల్ ఐడి ప్రూఫ్‌లు రద్దుచేశారు. ఫేక్ మొబైల్ నంబర్లు, మెయిల్ ఐడిలు ,ఐడి ప్రూఫ్‌లు ఉపయోగించి ఇప్పటికే బుక్‌చేసిన సేవలను ఉపయోగించడానికి అనుమతింప బడవని తెలిపారు.

నిజమైన భక్తులు ఫేషియల్ రికగ్నిషన్ సిస్టమ్ ఉపయోగించి మధ్యవర్తి లేకుండా సేవను నేరుగా పొందేలా టిటిడి కార్యాచరణ రూపొందించింది, సరైన ధృవీకరణ కోసం ఆదార్‌సేవలను ఉపయో గించేలా టిటిడి ప్రయత్నాలు చేపడుతోంది. గత ఏడాది కాలంగా ఆన్‌లైన్‌లో 300 రూపాయలు ప్రత్యేక ప్రవేశ దర్శనాల టిక్కెట్లు, డిప్, వసతి, ఆర్జితసేవలు, వర్చువల్ తదితర ఆన్‌లైన్, ఆఫ్‌లైన్ సేవల బుకింగ్‌లపై టిటిడి విచారణ చేపట్టింది. ఈ ఏడాదితిరుమలలో కరెంట్ బుకింగ్‌లో ఒకే మొబైల్ నంబర్‌తో 110 గదులు, గత ఏడాదిలో 12 మొబైల్ నంబర్లతో 124గదులు పొందినట్లు అధికారుల విచారణలో నిర్ధారణ అయ్యింది.

## వెంకన్న ఆశీస్సులతో అందరికీ మంచి జరగాలి

### - న్యాయమూర్తులు జస్టిస్ శ్యామ్‌సుందర్, రవీంద్రబాబు



**తిరుమల,జులై 13ప్రభాతవార్తప్రతినిధి:** శ్రీవేంకటేశ్వరస్వామి ఆశీస్సులతో అందరికీ మంచి జరగాలని హైకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ శ్యామ్‌సుందర్, జస్టిస్ రవీంద్రబాబు వేడుకున్నారు. శనివారం ఉదయం విఐపి బ్రేక్ దర్శనంలో కుటుంబంతో కలసి న్యాయ మూర్తులు తిరుమలేశుని దర్శించుకున్నారు. ఆలయ అధికారులు స్వామివారి దర్శనం చేయించి తీర్థప్రసాదాలు అందజేశారు.

## అందరికీ శుభాలు కలగాలి

### - తిరుమలేశుని దర్శనంలో ప్రముఖులు



**తిరుమల,జులై 13ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి ఆశీస్సులతో తెలంగాణా ప్రజలతో బాటు కర్నాటక, ఆంధ్రప్రదేశ్ ప్రజలందరికీ శుభాలు కలగాలని వేడుకున్నట్లు ప్రముఖులు తెలిపారు. శనివారం ఉదయం కుటుంబంతో కలసి కర్నాటక బిజెపి ఎంపి తేజస్వి సూర్య, మాజీ క్రికెటర్ వెంకటేశ్‌ప్రసాద్, తెలంగాణా ఎమ్మెల్సీ కూర రఘోత్తంరెడ్డి కుటుంబంతో వేర్వేరుగా వేంకటేశ్వరస్వామిని దర్శించుకుని ఆశీస్సులందుకున్నారు. స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

## తెలంగాణ రాష్ట్రం మరింత అభివృద్ధి చెందాలి :ఎమ్మెల్సీవిఠల్‌దండే



**తిరుమల,జులై 13ప్రభాతవార్తప్రతినిధి:** తెలుగురాష్ట్రాలు సస్యశ్యామలంగా అభివృద్ధిచెందాలని, తెలుగురాష్ట్రాల ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని దేవదేవుడు ఏడుకొండల వేంకటేశ్వరస్వామిని వేడుకున్నట్లు తెలంగాణా ఎంఎల్‌సి విఠల్‌దండే తెలిపారు. రేవంత్‌రెడ్డి ముఖ్యమంత్రి పాలనలో తెలంగాణా రాష్ట్రం అన్ని విధాలా అభివృద్ధిదిశగా అడుగులేస్తోందని, తెలంగాణా ప్రజలు సంతోషంగా ఉన్నారన్నారు. హామీ ఇచ్చిన అన్నిటినీ నెరేవర్చుతున్నామన్నారు. రైతులు సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేస్తుందనితెలిపారు. శనివారం ఉదయం ఆయన కుటుంబంతో కలసి తిరుమలకు చేరుకున్నారు. ఉదయం విఐపి బ్రేక్‌లో స్వామివారిని దర్శించుకుని ఆశీస్సులందుకున్నారు. టిటిడి ఆలయ అధికారులు శ్రీవారితీర్థప్రసాదాలు అందజేశారు.

# చిన్నారిపై కామాంధుడు అత్యాచారం

**శ్రీకాళహస్తి,జూలై 13 ప్రభాతవార్త** మారుమూల గ్రామాల్లో చిన్నారులకు రక్షణ కరువౌతుంది. ఈ నేపధ్యంలో శ్రీకాళహస్తి నియోజకవర్గంలోని ఏర్పేడు మండలం పాపానాయుడుపేటకు సమీపంలోని ఓ మారుమూల గ్రామం మూల కండ్రిగ. ఈ గ్రామంలో ఓ వయస్సు మళ్ళిన కామాంధుడు ఆరేళ్ళ చిన్నారిపై అత్యాచారం జరిపి అనారోగ్యానికి గురి చేసారు. ఈ సంఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. ఆరేళ్ళ చిన్నారిపై వృద్ధుడు లైంగిక దాడికి పాల్పడటంతో సభ్య సమాజం సిగ్గుతో తల దించుకుంది. మానవ మృగం వ్యవహరించిన సంఘటన పలువురిని కలచి వేసింది. వివరాలు ఇలా ఉన్నాయి. మూలకండ్రిగకు చెందిన బలరామయ్య(61) అదే గ్రామానికి చెందిన ఓ ఆరేళ్ల బాలికపై అత్యాచారం జరిపినట్లు ఏర్పేడు పోలీసులకు ఫిర్యాదు అందింది.

14-7pg4.qxd:14-7pg4.qxd 01/01/01 7:04 AM Page 1



# టిటిడిలో అవినీతి ఆరోపణలపై విజి 'లెన్స్'!

పి.పద్మనాభమ్

ప్రపంచ ప్రసిద్ధిగాంచిన హిందూ ధార్మికసంస్థ తిరుమల తిరుపతి దేవస్థానమ్ చరిత్రలో ఇదివరకు ఎప్పుడూ జరగని రీతిలో 2019-2024 ఐదుసంవత్సరాల మధ్య కాలంలో దర్శనాల అవినీతి,టిటిడి టెండర్లు, శ్రీవాణి ట్రస్ట్ నిధులు వినియోగం, నిధులు ప్రైవేటు బ్యాంకులకు మళ్ళింపు, ప్రసాదాల తయారీకి నియోగించే ముడిసరుకుల కొనుగోళ్లలో అక్రమాలు, ఇంజనీరింగ్ పనుల్లో అక్రమాల ఆరోపణలపై ప్రభుత్వ విజిలెన్స్ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు విచారణ సంచలనంగా మారింది. టిటిడిలో ఐదేళ్ళుగా ఇష్టారాజ్య నిర్ణయాలపై ప్రభుత్వ విజిలెన్స్ విచారణ పెద్ద దుమారం రేపుతోంది. ఇంజనీరింగ్ పనులకు కోట్ల రూపాయలు భారీగా నిధులు కేటాయించడంపై,దర్శనాల పేరుతో వసూళ్లు, అడ్డగోలు నియామకాలు తదితర 14అంశాలపై జరిగినఅవినీతి అక్రమాల ఆరోపణలపై కూపీలాగి మరింత లోతుగా దర్యాప్తు చేస్తున్నారు.గత పదిరోజులుగా తిరుమల తిరుపతి దేవస్థానమ్‌కు సంబంధించిన తిరుమలలోని అదనపు ఇఒ కార్యాలయం, తిరుపతిలోని పరిపాలన భవనంలోని ఇంజనీరింగ్ విభాగాలు, ఐటి ఇడిపి కార్యాలయాలు,శ్రీవాణి ట్రస్ట్‌కు చెందిన విభాగంపై విజిలెన్స్ఎన్‌ఫోర్స్‌మెంట్ ఎస్పీ కరీముల్లా షరీఫ్ నేతృత్వంలో విజయవాడ,రాజమండ్రి, గుంటూరు,నెల్లూరు,కడప జిల్లాల నుండి వచ్చిన 30మంది వరకు విజిలెన్స్ డిఎస్పీలు,సిఐలు, ఎస్ఐలు బృందాలు లోతుగా విచారణ చేపట్టారు. ఇప్పటికే పలు రికార్డులను ఇంజినీరింగ్ విభాగంనుండి స్వాధీనం చేసుకున్నారు. కీలక అధికారులను ప్రశ్నించి వివరాలు సేకరించారు. ఇంకా మరో వారంరోజుల వరకు ఈ దర్యాప్తు కొనసాగే సూచనలు కనిపిస్తున్నాయి. గత ఐదేళ్లలో టిటిడిలో జరిగిన అక్రమాలపై లోతైన దర్యాప్తు చేపట్టాలని రాష్ట్రప్రభుత్వం ఆదేశించింది. అక్రమాలపై రాష్ట్రప్రభుత్వం విజిలెన్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ విచారణకు ఆదేశించడంతో, రెండు దఫాలుగా టిటిడిలోని అన్నివిభాగాలపై సోదాలు చేసిన విజిలెన్స్ అధికారులకు కీలకఅంశాలు వెలుగుచూడటంతో ప్రకంపనలు మొదలయ్యాయి. శ్రీవారి భక్తులు తమ మొక్కుబడుల రూపంలో దేవుని హుండీకి సమర్పించుకుంటున్న నగలు,నగదు కానుకలతో భక్తుల సంక్షేమానికి ,సౌకర్యాలకు వెచ్చించాల్సిన నిధులను పక్కదారి పట్టించి భారీగా ముడుపులు దండుకున్నారనే ఆరోపణలపై విజిలెన్స్ఎన్‌ఫోర్స్‌మెంట్ తనిఖీలు చేపట్టింది. ప్రధానంగా టిటిడిలోని అన్ని విభాగాల్లో అవినీతి ఎక్కడ జరిగింది అనే దానిపై దృష్టిసారించారు. గతంలో శ్రీవాణి ట్రస్ట్ నిధులు, టిక్కెట్ల వ్యవహారంపై జనసేన అధినేత, ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ తీవ్ర ఆరోపణలు చేసిన విషయం



విదితమే. శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనం టిక్కెట్ల కేటాయింపుతోబాటు శ్రీవాణి ట్రస్ట్‌లో అక్రమాలపై ఫిర్యాదులు ప్రభుత్వానికి అందడంతో ఆ ఆధారంగానే శ్రీవాణిట్రస్ట్ విరాళాల వినియోగంపై ప్రభుత్వ విజిలెన్స్ తనిఖీలు చేశారు. గతంలో ఎన్నడూ జరగని విధంగా టిటిడివార్షిక బడ్జెట్‌తో సమానంగా గత2023 నవంబర్, డిసెంబర్ మధ్య కాలంతోబాటు 2024 జనవరి, ఫిబ్రవరి, మార్చినాలుగైదు నెలల కాలంలో దాదాపు 1,500 కోట్ల రూపాయలు నిధులు ఇంజనీరింగ్ విభాగానికి కేటాయించడం మరోసంచలన విషయం. నాలుగునెలల్లోనే బడ్జెట్‌తో సంబంధంలేకుండా సివిల్ కాంట్రాక్టు పనులుఇచ్చారని, వేలకోట్లరూపాయలు ఇంజనీరింగ్ పనులకు ధర్మకర్తల మండలి కేటాయించిన ఈ అంశంపై, ఈ పనుల్లో అవినీతి జరిగిందనే ఆధారాలతో విజిలెన్స్ అధికారులు వివరాలు సేకరించి రికార్డులు స్వాధీనం చేసుకోవడం మరింత చర్చనీయాంశంగా మారింది. ఇదే సమయంలో టిటిడిలో గత ధర్మకర్తలమండలి ఛైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి, మాజీ ఇఒ ఏవి ధర్మారెడ్డి అవినీతి అక్రమాలపై విచారణ చేపట్టాలని కూటమి నేతలు ఇటీవల ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరబ్ కుమార్‌ను కలిసి ఫిర్యాదు చేశారు. గత ఐదేళ్ళలో వైసిపికి లబ్ధిచేకూర్చేందుకు మాజీ ఇఒ ధర్మారెడ్డి,మాజీ ఛైర్మన్ కరుణాకర్‌రెడ్డి అక్రమాలకు తెగబడ్డారని, సంప్రదాయాలకు విరుద్ధంగా నడుచుకున్నారని వారిపై సిబిసిఐడి, విజిలెన్స్ఎన్‌ఫోర్స్‌మెంట్ విభాగంతో విచారణజరిపి అక్రమాలను వెలికితీయాలని కోరారు. సహజంగా టిటిడిలో 2కోట్ల రూపాయలవరకు ఇంజినీరింగ్ పనులకు సంబంధించి అధికారులు చేసిన ప్రతిపాదనలపై ఆమోదం తెలిపి నిధులు విడుదలచేసే అర్హత టిటిడి ఇఒకుఉంది.ఆ పైనిధులు కేటాయింపు జరగాలన్నా టిటిడి బోర్డులో ప్రతిపాదించి ఆమోదించిన తరువాత నిధులు విడుదల చేస్తారు.శ్రీవాణిట్రస్ట్ ద్వారాగతఐదేళ్ళలో టిటిడికి అందిన ప్రతిపాదనలు, వాటిలో ఎన్ని ఆమోదించారు. ఎక్కడెక్కడ ఆలయాలు నిర్మించారు, ఏఏ ఆలయాలకు దూపదీపనైవేద్యాలకు నెలకు5వేల రూపాయలు చెల్లిస్తున్నారు అనేఆధారాలు సేకరించారు. శ్రీవాణి ట్రస్ట్ టిటిడిలో భాగస్వామ్యం కాకున్నా ప్రత్యేకంగా ట్రస్ట్‌ను ఏర్పాటుచేసుకుని నిధులు రాబట్టడంపై కూడా విజిలెన్స్ ఉన్నతాధికారులు దృష్టిపెట్టారు. శ్రీవాణి ట్రస్ట్ బ్రేక్‌దర్శనం పేరుతో విరాళాలరూపంలో వసూలుచేసిన 10వేల రూపాయలు లెక్కన దాదాపు రూ. 2వేలకోట్లకు పైగా ఆదాయం సమకూరినట్లు రికార్డులు ఉన్నప్పటికీ,ఈ నిధులను ఎక్కడ ఎలావిడు దలచేసి, మంజూరు చేశారనేది ఇప్పుడు తేలాల్సిన వాస్తవాలు. శ్రీవాణి ట్రస్ట్ ద్వారా తెలుగురాష్ట్రాల్లో నేగాక దేశవ్యాప్తంగా సమరస సేవా ఫౌండేషన్ సహకారంతో 2,273నూతన ఆలయాలు నిర్మాణానికి నిధులు కేటాయించారు.176పురాతన ఆలయాలు పునరుద్ధరణ చేపట్టారు. 150 ఆలయాలకు నెలకు రూ.5వేల లెక్కన దూపదీపనైవేద్యాలకు నిధులు కేటాయిస్తున్నారు. ఈ ఆలయాలు ఎక్కడెక్కడ ఉన్నాయి, ఏ ప్రాతిపదికన నిధులు మంజూరు చేశారనేది ఇప్పుడు విజిలెన్స్ విచారణలో వెల్లడికానుంది. 2019 అక్టోబర్‌లో ప్రారంభమైన శ్రీవాణి ట్రస్ట్‌కు తొలి ఏడాదిలో 26.25 కోట్లు రూపాయలు ఆదాయం చేకూరింది. 2020వ సంవత్సరానికి 70.21కోట్లు, 2021లో 176కోట్లు, 2022లో 282.64కోట్లు,2023లో రూ.వెయ్యికోట్లు విరాళాలందాయి. 2024లో గత ఐదునెలల్లో మరో రూ.550కోట్ల వరకు ఆదాయం చేకూరినట్లు తెలుస్తోంది.ఈ నిధులపై ఇప్పుడువిజిలెన్స్ రికార్డుల ను స్వాధీనం చేసుకుని విచారణచేపట్టింది.తిరుమల తిరుపతి దేవస్థానమ్‌లోచేసే ప్రతి చిన్నపని కూడా టిటిడి ఇఒ దృష్టికి వెళ్ళి,ఆయన అంగీకారంతోనే నిధులు వెచ్చించడం అనాదిగా వస్తున్న ఆనవాయితీ.ఇందుకు సంబంధించి టిటిడి ట్రస్ట్‌లకు, పథకాలకు దాతలు ఇచ్చే విరాళాలుగానీ, పలు రకాలుగా స్థలాలు ఇచ్చినా అవన్నీకూడా టిటిడి ఇఒ, తిరుపతి పేరున అందించడం జరుగుతుంది. టిటిడిలో ఏచిన్నపనిచేయాలన్నా టెండర్ పిలిచేందుకు కూడా ఇఒ అనుమతి తప్పనిసరి. గతంలో 100కోట్ల నుండి రూ.150కోట్ల వరకు ఉండే ఇంజినీరింగ్ కేటాయింపులు ఈబడ్జెట్‌లో ఏకంగా రూ. 350కోట్లు పెంచడం దుమారం రేకెత్తిస్తోంది. ఇంజినీరింగ్ విభాగంలో గత ఐదు సంవత్సరాలుగా "రివర్స్ టెండరింగ్" పేరుతో చేపట్టిన పనులు నిధులు కేటాయింపుల్లో వాటాలు, కోట్లాదిరూపాయల పనులను కొందరికే అప్పగించడంపై ఆంతర్యం? లబ్ధిపొందిన కాంట్రాక్టర్‌కు, టిటిడి ఇంజినీరింగ్ విభాగం ఉన్నతాధికారులకు, ధర్మకర్తలమండలి పెద్దలకు ఆర్థిక లావాదేవీలు జరిగాయనే కోణంలో విజిలెన్స్ అధికారులు రికార్డులు స్వాధీనం చేసుకున్నారు. టిటిడిలో ఎఫ్ఎసిఎఒ,మాజీ ఇఒ, ఆయన అనుచరుల వ్యక్తిగత ల్యాప్‌టాప్‌లు, డిలీటైన డాటాను రికవరీచేసే ప్రయత్నాలు సాగిస్తున్నారు. అలిపిరివద్ద నూతనంగా మార్కెటింగ్ గోడౌన్‌ల నిర్మాణానికిరూ.11.05కోట్ల టెండర్లు ఆమోదించడం,రేణిగుంటరోడ్డులో 80అడుగుల రోడ్డు విస్తరణకు రూ.15.12కోట్లుమంజూరు, నారాయణాద్రి ఆస్పత్రి కూడలి నుండి తిరుచానూరు హైవేరోడ్డువరకు నాలుగులేన్ల రోడ్డు విస్తరణకు 13.29కోట్లతో టెండర్లు ఆమోదం, పుదిపట్ల నుండి వకుళమాత ఆలయం వరకు జాతీయ రహదారికి నాలుగు లేన్ల రోడ్డుకు 21.10కోట్లతో టెండర్లు ఆమోదం, స్విమ్స్‌లో నూతన కార్డియో న్యూరోబ్లాక్ నిర్మాణానికి74.24 కోట్లతో టెండర్లు ఆమోదం, స్విమ్స్ఆస్పత్రికి దశల వారీగా రూ. 197కోట్ల అనుమతికి ఆమోదం తెలపడం వంటివి ప్రధానంగా విజిలెన్స్ దృష్టిపెట్టినట్లు తెలుస్తోంది.

సహజంగానే కలియుగప్రత్యక్షదైవమ్ తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి విఐపి బ్రేక్ దర్శనాలు, ఆర్జితసేవలకు సంబంధించి అధికారంలో ఉన్న ప్రభుత్వాల మంత్రులు,ఎంపిలు,ఎంఎల్‌సిలు, ప్రజాప్రతినిధులు, రాజ్యాంగపరిధిలోని ప్రముఖులు తమవారికి,అనుచరులకుసిఫార్సు లేఖలు జారీ చేస్తారు. ఈ సిఫార్సు లేఖలపై స్వయంగా మంత్రులు, ఎమ్మెల్యేలు వచ్చిన సమయంలో ఆరు మందినుండి పదిమంది వరకు వారికుటుంబసభ్యులు, బంధువులు, అనుచరులను అనుమతిస్తుంటారు. అయితే గత ప్రభుత్వ హయాంలో ఇందుకు భిన్నంగా మంత్రులు తమతోబాటు ఇరవై,ముప్పయి మందివరకు తీసుకువచ్చి విఐపి బ్రేక్ దర్శనాలు చేయించిన సందర్భాలు ఉన్నాయి. గత వైసిపి ప్రభుత్వంలో మంత్రులు దర్శన టిక్కెట్ల చిట్టాను ఇప్పటికే విజిలెన్స్ అధికారులకు టిటిడి అందించింది. వీటిపై విచారణ జరిపి, అక్రమాలపై నిగ్గుతేల్చేపనిలో నిమగ్నమయ్యారు. మాజీమంత్రులపై దర్శనాల టిక్కెట్ల అమ్మకాల ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఏకంగా ఉమ్మడిచిత్తూరుజిల్లాకు చెందిన ముగ్గురు మంత్రులు తిరుమలను రాజకీయాలకు వాడుకున్నారని జనసేన నేతల ప్రధాన ఆరోపణలు. ఇందుకు సంబంధించి ఆధారాలు కూడా ప్రభుత్వ విజిలెన్స్ అధికారులకుటిటిడి అధికారులు అందించారు. ఇలాఅన్ని అక్రమాలపై విజిలెన్స్ అధికారుల బృందం సమగ్ర విచారణ చేపట్టే దిశగా అడుగులు వేస్తోంది. టిటిడి ధర్మకర్తల మండలి సభ్యులకు 35 టిక్కెట్లుపైగానే కేటాయించారనే ఆరోపణలు ఉన్నాయి.విఐపి బ్రేక్‌దర్శనాలతోబాటుసుపథం టిక్కెట్లు పై కూడా ప్రభుత్వ విజిలెన్స్ అధికారులు ఫోకస్ పెట్టారు.కొందరు ప్రముఖులకు కోటాతో సంబంధం లేకుండా దర్శన టిక్కెట్లు జారీఅయినట్లు అదనపు ఇఒ, తిరుమలజెఇఒ ఇద్దరు ముఖ్య అధికారులు వెల్లడించినట్లు తెలుస్తోంది. దేవుని ముందు తప్పుచేసిన ,అక్రమాలకు పాల్పడిన వారికి శిక్ష తప్పదనే వ్యాఖ్యలు విజిలెన్స్ అధికారుల నోటినుండే వెలువడటం కొసమెరుపు.

# వంతెన 'మాయ'!

బీహార్

ఎ.వి.వి ప్రసాద్

ఒకటి.. రెండు..మూడు.. పది.. పదమూడు ఇవి సాధారణ అంకెలు కావు. కూలిన వంతెనలు. బీహార్‌లో గత మూడు వారాల్లోను వంతెనల బీభత్సం పరాకాష్టకు చేరు కుంది. ప్రాణనష్టం పెద్దగా లేకపోయి నా, వంతెనకూలడమంటే భారీఆర్థిక నష్టమే. ఇన్ని వంతెనలు ఎలా కూలుతున్నాయన్నదే దేశంలో అందరి సందేహం. ఎక్కడైనా, ఎప్పుడైనా ఓ వం తెన కూలితేనే ఎంతో ఆశ్చర్యం కలుగుతుంది. ఎంతో బాధ్యతగా చేసే నిర్మాణం అది.ముఖ్యంగా నదులపై నిర్మించే వంతెనలు మరింత జాగ్రత్తగా, మరింత బాధ్యతతో చేయవలసి ఉంటుంది.కానీ బీహార్‌లో ఎప్పుడూ లేని విధంగా వరుసగా బ్రిడ్జి లు కూలిపోతున్నాయి. నితీశ్‌కుమార్ ప్రభుత్వం దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తోంది గాని, జరుగుతున్న నష్టాన్ని నివారించలేకపోతోంది. ఒక్క సరన్ జిల్లాలలోనే కేవలం 24 గంటల్లో మూడు వంతెనలు కుప్పకూలాయంటే పరిస్థితి ఎంత ఆందోళనకరంగా ఉన్నదో అర్థమవుతుంది. జులై మూడవ తేదీన ఒక్కరోజులో మూడువంతెనలు కూలిపోవడం వార్త విని దేశ ప్రజలంతా కూడా దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. అసలు బీహార్‌లో ఏం జరుగుతోందనే ప్రశ్న అందరి నుండి వినిపించింది.అప్పటికే రెండు వారాలలో తొమ్మిదివంతెనలు ఒక దాని తర్వాత మరొకటి కూలిపోయాయి. రాష్ట్రంలో భారీగా కురుస్తున్న వర్షాలవల్ల వంతెనలు కూలిపోతున్నాయని అధికారులు చెబుతున్నమాట కంటి తుడుపునకు పనికి వస్తుందిగాని వాస్తవం కాదని అర్థమవుతూనే ఉంది. సరన్ జిల్లాలో కూలడానికి ముందు జనతా బజార్,లహ్లాద్‌పూర్ ఏరియాల్లో రెండు వంతెనలు పడిపోయాయి.ఈ జిల్లాలో కొన్ని రోజులుగా భారీ వర్షాలు కురుస్తున్నమాట నిజమే అయినావంతెనలు కూలిపోయేంత భారీకాదు. మధుబని, అరారియా, తూర్పు చంపారణ్, కిషన్ గంజ్ జిల్లాల్లో కూడా పది వంతెనలు కూలిపోయాయి. రాష్ట్రంలోని అన్ని పాతబ్రిడ్జిల పరిస్థితిపై ప్రభుత్వం సమీక్షకు ఆదేశించింది కానీ అదిచేతులు కాలాక ఆకులుపట్టుకోవడం వంటిదే.ఇంజినీర్ల పర్యవేక్షణ లోపం, కాంట్రాక్టర్ల నిర్లక్ష్యంతోనే వారధులు కూలుతున్నాయనేది సుస్పష్టం. గండకీ నదిపై ఆరువంతెనలు ఒకదాని తర్వాత ఒకటి కూలిపోతుంటే అది ఏదోసాధారణ విషయమే అన్నట్లుగా ప్రభుత్వం వ్యవహరించడం నిజంగా విడ్డూరమే. వంతెనలు చాలా పాత కాలానివి, అందుకే కూలిపోయాయంటూ బీహార్ అదనపు ప్రధానకార్యదర్శి చైతన్య ప్రసాద్ చేసిన వ్యాఖ్యమరింత ఆశ్చర్యం కలిగించింది. వాటిలో కొన్ని30యేళ్ల క్రితం నిర్మించినవే.అంటే కాలదోషం పట్టిన వంతెనలేమీ కావు. 80యేళ్లక్రితం నిర్మించినవి మూడు వంతెనలున్నాయి. వాటి పునాదులు క్షీణించడం వల్ల కూలిపోయాయంటే అర్థం ఉంది. కానీ30యేళ్లకే వంతెనలు కూలడం చాలా ఆందోళనకర విషయం.సరన్ జిల్లాలో కూలిన వంతెనల వల్ల దాదాపు 150 గ్రామా లకు లింకులు తెగిపోయా యి. రవాణా పూర్తిగా స్తంభించిపోయింది. ఈ వంతెనలు పునర్నిర్మించడానికి మళ్లీ కొంతకాలం పడుతుంది.ఈలోగా అక్కడి ప్రజలు ఒక గ్రామం నుంచి మరో గ్రామానికి వెళ్లలేక నానా అవస్థలు పడవలసివస్తుం ది.ముఖ్యంగా సరకురవాణా స్తంభించిపోయి తీవ్ర ఆర్థికనష్టం కూడా వాటిల్లు తుంది. తొమ్మిదిసార్లు ముఖ్యమంత్రి పదవిని అధి ష్టించిన, నిర్మాణ ఇంజినీర్ అయిన నితీశ్‌కుమార్‌కు వంతెనల నష్ట ఎందుకు స్ఫూర్తించలేదో అర్థంకాని విషయం.నదులుఉధృ తంగా ప్రవహిస్తుండడంతో ఇటువంటి ముప్పు మరింతవాటిల్లే అవకాశంకూడా ఉంది. ఇప్పటికే నిర్మాణం పూర్తయిన, నిర్మాణంలో ఉన్న బ్రిడ్జిలు ఎక్కడెక్కడ ఉన్నాయి. వాటి పరిస్థితి ఏమిటి?అనే విషయం ఇప్పటికైనా అంచనా వేయవలసిన అవసరంఉంది. బీహార్ ఇంజినీరింగ్ సర్వీసెస్ అసోసియేషన్ కూడా వంతెనలనష్టం గురించి స్పష్టమైన అంచనాలు చెప్పలేకపోవడం మరింత ఆశ్చర్యం కలిగించే విషయం. నాలుగు వంతెనలు కూలిన తర్వాత కళ్లు తెరిచిన అసోసియేషన్ అటువంటి కూలిపోయే దశలోఉన్న బ్రిడ్జిల గురించిసర్వే జరుపుతున్నట్లు ప్రకటించింది. ప్రభుత్వం తక్షణమే బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసింది.అయితే ఇటువంటి ఘటనలు జరిగినప్పుడు సంబంధిత వ్యక్తులు,సంస్థలు ఏవో ప్రకటనలు చేయడం గాక నిర్దిష్టమైన ప్రణాళిక ఏం రూపొందిస్తున్నారో ప్రజలకు తెలియచేయవలసి ఉంది. ప్రతి నిర్మాణానికి ఒక తుదిగడువు ఉంటుందన్నదినిజమే అయినా,అది స్పష్టంగా తెలియకపోవడంవల్ల ఇటువంటి ముప్పు ఏర్పడుతున్నట్లుగా అర్థమవుతున్నది. ముఖ్యంగా వంతెనల వంటి కీలక కట్టడాలు ఉన్నచోట అవి ఎప్పుడు నిర్మించాలో శిలాఫలకంపై ఉంటుంది గాని, దాని 'జీవితకాలం' ఎంతో తెలిసే సూచికలేవీ ఉండవు.'ఎక్స్‌పైరీ డేట్' తప్పని సరిగాఉంటే తప్పఆ బ్రిడ్జి ఎంతకాలం సరిగా పని చేస్తుందో తెలియదు. బ్రిడ్జిలపై వాటి జీవితకాలం తెలిపే సంఖ్యలు వేయడం ఇప్పటికైనా చాలా అవసరమని గుర్తించాలి. బ్రిడ్జిలు కూలిపోవడం అప్పుడప్పుడు అక్కడక్కడ వినిపించేదే అయినా బీహార్‌లోని పరిస్థితి మాత్రం ఎక్కడా ఉండదనే చెప్పాలి. కొన్ని బ్రిడ్జిలు 'ఐకానిక్'గా నిర్మిస్తూంటారు. శతాబ్దాల చరిత్రకూడా వాటికి ఉంటూంటుంది. కోల్‌కతాలోని హౌరా బ్రిడ్జి వంటి నిర్మాణాలు అటువంటివే. 1977-2017 మధ్యమనదేశంలోనే దాదాపురెండు వేల బ్రిడ్జిలు కూలిపోయినట్లు గణాంకాలు చెబుతున్నాయి.అయితే వాటిలో నదులపై కూలిపోయినవి తక్కువే. చాలా పాతబ్రిడ్జిలు పటిష్టంగాఉంటే,కొన్ని కొత్తబ్రిడ్జిలు కూలిపోతున్నాయి.అంటే లోపంనిర్మాణ ప్రక్రియలోనే ఉన్నరనే విషయం స్పష్టమవుతుంది. ఇంజినీరింగ్ నిపుణులు చెబుతున్న ప్రకారం బ్రిడ్జి డిజైన్‌లో లోపాలవల్లే కూలిపోతున్నాయనీ,నాణ్యత కలిగిన సిమెంటు కాంక్రీటు ఉపయోగించకపోవడం వల్ల ఆబ్రిడ్జిలు జీవితకాలంముందుగానే పూర్తవుతున్నదనీ తెలుస్తోంది. దీనిపై సమగ్ర దర్యాప్తు జరిపితేనే ఆ 13బ్రిడ్జిలుఎందుకు కూలిపోయాయో తెలుస్తుంది.బీహార్‌లో వరదలకు గురయ్యే ప్రాంతం 73 శాతం ఉన్నందున ఆలస్యం చేయకుండా మొత్తం బ్రిడ్జిల సర్వేజరిపించవలసిన అవసరం ఉంది.ఎన్ని బ్రిడ్జిల జీవితంకాలం ఎంత?వాటిలో ఎన్ని బ్రిడ్జిలు 'ఎక్స్‌పైరీ డేట్' ఇప్పటికే పూర్తయిందనే విషయంపై ప్రభుత్వం ఒక శ్వేతపత్రం విడుదల చేస్తేఇంకా



కూలిన వంతెన

# ఎన్నికల్లో మాక్రాన్‌కు ఎదురుగాలి..

ఫ్రాన్స్

గన్ని మోహన్

పార్లమెంటును రద్దుచేసి ముందస్తు ఎన్నికలకు వెళ్లిన ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మాక్రాన్‌కు చేదు అనుభవం ఎదురయింది. 577 స్థానాలున్న పార్లమెంటు దిగువసభకు జరిగిన ఎన్నికల్లో మాక్రాన్ పార్టీ లా రిపబ్లికన్ ఎన్ మార్చే ఊహించని విధంగా వెనుకబడింది. కొత్తగా వచ్చిన లెఫ్ట్‌కూటమి అత్యధిక స్థానాలు కైవసం చేసుకుంది. అధికారం కావాలంటే ఫ్రాన్స్‌లో ఏ ఒక్కపార్టీకి ప్రభుత్వం ఏర్పాటు చేసే స్థాయిలో మెజార్టీ రాలేదు. దీనితో విధిగా భావసారూప్యత ఉన్న పార్టీలతో జతకట్టాల్సిన పరిస్థితి పశ్చి ఐరోపా దేశంలో నెలకొంది. ఫ్రెంచ్ రాజకీయ వ్యవస్థనుప్రక్షాళన చేసే కార్యాచరణలో ఈసారి మాక్రాన్‌కు ఈ ఎన్నికలు అతిపెద్ద షాక్ ఇచ్చాయనే చెప్పాలి. రెండు విడతలుగా జరిగిన ఎన్నికల్లో న్యూపాపులర్ ఫ్రంట్ కూటమికి 182 స్థానాలు లభిస్తే ఎన్‌సెంబుల్ అలయన్స్‌కు 163 స్థానాలు వచ్చాయి. నేషనల్ ర్యాలీ ఇతర మిత్రపక్షాలకు 143 స్థానాలు రాగా ఇతర రైట్‌వింగ్ పార్టీలకు 68, ఇతర వామపక్ష పార్టీ అభ్యర్థులు 11 మంది, స్వతంత్రులుగా మరో పది మంది గెలిచారు. ఎన్నికల్లో ఈసారి ప్రజలు వామపక్ష కూటమికే పట్టంకట్టారని ఫలితాలు స్పష్టంచేస్తున్నాయి.అదే 2022లో జరిగిన ఎన్నికల్లో అయితే మాక్రాన్ ఆధ్వర్యంలోని ఎన్సెంబుల్‌కు 245 స్థానాలు వచ్చాయి. ఎన్‌పీఎఫ్‌కు 131స్థానాలు నేషనల్ ర్యాలీకి 89,ఇతరులు 112 స్థానాలు గెలిస్తే ఈసారి ఫలితాలుతారుమారు అయ్యాయి. మాక్రాన్ ప్రస్తుతం అతిపెద్ద ఐరోపాదేశాన్ని అనిశ్చితిలోకి,అస్థిరతలోనికి నెట్టివేసారన్న విమర్శలు ఎదుర్కొన్నారు. ప్రభుత్వ వ్యతిరేక నిరసనలు ఫ్రాన్స్‌లో మిన్నంటాయి. సామాజిక అన్యాయం జరుగుతోందని, అధ్యక్షుడు కేవలం సంపన్న వర్గాల అధ్యక్షుడుగానే కొనసాగుతున్నారన్న అపవాదులు పెరిగిపోయాయి.అంతేకాకుండా సామాన్యులకు అందుబాటులో ఉండేందుకు ఇష్టపడని నేతగాను, అహంకారి అన్న విమర్శలు ఎదుర్కొన్నారు. మరోవైపునుంచి వామపక్ష కూటమి ఇదే అదునుగా ఎన్నికల్లో మాక్రాన్ కూటమిని కార్మిక హక్కులు పరిరక్షణకు ఏమాత్రం కృషిచేయడం లేదని, కార్మికవ్యతిరేక పార్టీ అంటూ ప్రచారం చేసి ఓట్లు రాబట్టుకోగలిగింది. దీనికితోడు ఇటీవల జరిగిన యూరోపియన్ పార్లమెంటరీ ఎన్నికల్లో కూడా అధ్యక్షుడు తనఆధిక్యత చూపించలేకపోయారు.దీనికితోడు ఒకస్పష్టమైనవ్యూహం లేకుండానే పార్లమెంటును రద్దుచేసి ముందస్తు ఎన్నికలకు రావడం మాక్రాన్‌చేసిన అతిపెద్దతప్పిదంగా ఆదేశంలోని రాజ్యాంగ నిపుణులు చెపుతున్నారు.ఆనాడు కుంభకోణాల ఆరోపణలు ఎదుర్కొన్న ఫ్రాంకోయిస్ హొలెండీపైగెలిచిన మాక్రాన్ ఫ్రాన్స్‌పాలనపై తన పట్టును పెంచుకున్నా ఎన్నికల్లో నిరూపించుకోలేకపోయారన్నది ఆయన పార్టీవాదన. అందువల్లనే రెండోవిడత ఎన్నికలు ముగి సిన వెంటనే మాక్రాన్ సెంట్రిస్ట్ కూటమి, లీపెన్‌కు చెందిన ఫార్ రైట్ పార్టీనేషనల్ ర్యాలీని వెనక్కినెట్టి వామపక్ష సంకీర్ణం ఎన్ఎఫ్‌పి అగ్రస్థానంలోకి వచ్చింది. ఎన్ఎఫ్‌పి అధినేత జీన్‌లుక్ మెలన్షన్ ఇక అధికారం తమదేనంటూ ప్రజలనుద్దేశించి సందేశం కూడాఇచ్చారు. ప్రస్తుతపరిస్థితుల్లో తీవ్రంగా పోటీపడిన మూడు కూటముల్లో దేనికీ స్పష్టమైన మెజార్టీరాలేదు. ప్రభుత్వ ఏర్పాటుకు 289సీట్లు అవసరం అవుతాయి. ఈపరిస్థితుల్లో ఏ ఒక్కపార్టీకూడా సొంతంగా ప్రభుత్వం ఏర్పాటుచేయలేని ఫలితాలు వెలువడ్డాయి.ఎన్‌పిఎఫ్ తనకు182సీట్లు వచ్చినా తప్పనిసరిగాఅటు మాక్రాన్ లేదా నేషనల్ రాలీ మద్దతుఅనివార్యం అవుతున్నది.లేదా ఇతరులుగా వచ్చిన 89స్థానాల్లోని ప్రతినిధులను మచ్చికచేసుకుంటేన్యూపాపులర్ ఫ్రంట్ కచ్చితంగా అధికారంలోకి వచ్చేస్తుంది. ఆదిశగానే ఈ వామపక్ష కూటమి నేత జీన్‌లుక్ మెలన్షన్ పావులు కదుపుతున్నారు. ఒకవేళ మాక్రాన్ పార్టీకూడా ఇతర ఇదే 89 మందితో చేతులు కలిపేందుకు ప్రయత్నిస్తే మళ్లీ అధికార కూటమికి పగ్గాలు దక్కుతాయి. అయితే ప్రస్తుత పరిస్థితుల్లోఫ్రాన్స్‌లో తమపాలన షురూచేయాలన్న లక్ష్యంతోనే వామపక్ష కూటమి పావులు కదుపుతోంది. అందువల్లనే జీన్‌లుక్ తానే ప్రధాని అవుతాననికూడా ప్రకటించేసుకున్నారు.ఈ ఎన్నికల ఫలితాలను బట్టిచూస్తే ఫ్రాన్స్ పౌరులు మార్పును కోరుకుంటున్నట్లు స్పష్టం అవుతోంది. అయితే భిన్న వాదనలతో కూడిన ప్రజానీకం తమతమ ప్రాధాన్యతలు నెరవేర్చే కూటములకే ఓట్లు వేసినట్లు ఈ హంగ్‌ఫలితాలు స్పష్టంచేస్తున్నాయి. యూరోపియన్ సానుకూల వాదంతో తన నిరంతర దౌత్యసంబంధాల కృషితో అంతర్జాతీయంగా ప్రపంచదేశాల దృష్టిని ఆకర్షించిన మేక్రాన్‌కు ఈ ఎన్నికల్లో గట్టి షాక్ తగిలిందనే చెప్పుకోవాలి.తనహయాంలో ఎక్కువగా బిజినెస్ ఫ్రెండ్లీ విధానాలను అనుసరించి ఫ్రాన్స్ ఆర్థిక వ్యవస్థను వృద్ధిలోకి తెచ్చే కార్యాచరణ ఎక్కువ అవలంభించారు.వాస్తవానికి ఫ్రాన్స్‌లో సంకీర్ణ ప్రభుత్వాలు సాంప్రదాయం కాకపోయినా రాజకీయ అస్థిరతను అధిగమించేందుకు అనివార్యం అవుతోంది.ఐరోపాకూటమిలోని 27దేశాలతోసొంతంగా రక్షణ వ్యవస్థను ఏర్పాటు చేసుకోవాలని, వాణిజ్య, ఆర్థికసంస్కరణలు తీసుకువస్తే చైనా, అమెరికాలతో మరింతగాపోటీపడవచ్చన్న భావనతో ఆయనఐరోపా సానుకూలవాదాన్నే అనుసరించారు.ఐరోపావ్యవహారాలు,రక్షణవ్యవస్థ,విదేశాంగ విధానాల్లో ఫ్రెంచ్ రాజ్యాంగం అధ్యక్షునికి కొన్ని విచక్షణాధికారాలు దఖలుపరిచింది. మాక్రాన్ చేపట్టిన ఆర్థిక సంస్కరణలతో నిరుద్యోగం పది నుంచి 7.5శాతానికి దిగివచ్చింది. విదేశీ పెట్టుబడులు కూడా ఫ్రాన్స్‌కు దండిగానే వచ్చిపడ్డాయి. 2017లో మొదటిసారి ఎన్నికయిన మాక్రాన్ 2022లో తన ప్రధాన ప్రత్యర్థి మరైన్ లీపెన్‌ను అధ్యక్ష ఎన్నికల్లో ఓడించి మళ్లీ పగ్గాలుచేపట్టారు.కానీ పార్లమెంటులో మెజార్టీ లేనందున రిటైర్‌మెంట్ వయసును 62నుంచి 64ఏళ్లకు పెంచాలన్న ప్రతిపాదనను నెగ్గకురాలేకపోయారు. ప్రజల నుంచి వెల్లువెత్తిన నిరసనప్రదర్శనలే మాక్రాన్ పార్టీకి నేషనల్ అసెంబ్లీలో కొంతమేర సీట్లు తగ్గడానికి కారణమైందని చెప్పాలి.



ఇమ్మాన్యుయేల్ మాక్రాన్

# యువత భవిష్యత్తుకు కార్యాచరణ ఎక్కడ?

చిట్టెడ్డి కృష్ణారెడ్డి

గత రెండు దశాబ్దాలుగా తెలుగు రాష్ట్రాల యువకులు ఉపాధి కోసం నాణ్యమైన జీవన విధానం కోసం ఎదురు చూపులు చూస్తూనే ఉన్నారు. ఉపాధ్యాయుల కొరత ఉన్నప్పటికీ అనేక అవస్థలు పడుతూ డిగ్రీలు పొందినప్పటికీ వారి భవిష్యత్తుకు దారి చూపే మార్గాలు లేకపోవడంతో యువత నిరాశ నిస్పృహలకు, మానసిక ఆందోళనకు నిరంతరం గురవుతున్నారు. లక్షల సంఖ్యలో ప్రభుత్వ ఉద్యోగాలు ఖాళీగా ఉన్నప్పటికీ రాష్ట్ర ఆర్థికఖజానాను సమతుల్యత విధానంలో ఖర్చు చేయడంలో విఫలమై, ఉద్యోగాలు భర్తీ చేస్తే జీతాలకు నిధుల కొరత ఏర్పడుతుందని భయంకూడా ప్రభుత్వానికి ఉన్నట్లు కనిపిస్తుంది. కానీ యువశక్తిని రాష్ట్ర అభివృద్ధిలో పాలుపంచుకునే విధంగా ఉపాధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టి యువతకు ప్రోత్సాహాన్ని ఇచ్చినట్లయితే నిరుద్యోగ సమస్య పరిష్కరించడమే కాకుండా రాష్ట్రం సర్వతోముఖ అభివృద్ధికి మెరుగైన అవకాశాలు ఉండేవి. నేడు నిరుద్యోగులు కథనరంగమై పల్లెపల్లెనా, పట్టణాలలో ఉద్యమిస్తున్నప్పటికీ, వాటికి రాజకీయ రంగు పులిమి నిరుద్యోగ సమస్యను చాలా తేలికగా, పక్కదారి పట్టిస్తున్నారు. గత రెండు దశాబ్దాలుగా ఉమ్మడి రాష్ట్రంలోనూ నిరుద్యోగులు కదంతొక్కినా తగిన ఫలితం దక్కలేదు. నేడు స్వరాష్ట్రంలో సైతం అదేపరిస్థితి దాదాపుగా ఉండటంనిరుద్యోగులు జీర్ణించుకోలేకపోతున్నారు. ఈ రెండు దశాబ్దకాలంలో ఉన్నత చదువులు చదివిన మొదటితరం యువకులు, సరైనఉపాధి లభించకపోవడంతో, విద్యావ్యవస్థపైనే ప్రతికూల అభిప్రాయాన్ని ఏర్పరచుకునే ప్రమాదం కనబడుతోంది. అంతేకాకుండా రాబోయే తరాలు కూడా, ఉన్నత విద్యలను చదవడానికి ఆసక్తి చూపించకుండా వెనుకబడిపోయే పెను ప్రమాదం సైతం లేకపోలేదు. కావున ఉపాధి కల్పన కోసం ప్రభుత్వ ఉద్యోగుల క్యాలెండర్‌తోపాటు ప్రైవేట్ ఉద్యోగాల కల్పన విషయంలోనూ, స్వయం ఉపాధి కల్పన విషయంలోనూ,ఒక దీర్ఘదర్శిని ప్రణాళికను ప్రజలముందు అత్యంత వేగంగా తీసుకురావాల్సిన అవసరం ప్రభుత్వంపైన ఉంది. నిరుద్యోగ యువత కేవలం పట్టణాల్లోనే కాకుండా గ్రామాల్లో సైతం భారీ సంఖ్యలో ఉన్నారు. వారందరికీ మార్కెట్ అనుగుణంగా స్వల్పకాలిక శిక్షణా కార్యక్రమాలను ఏర్పాటు చేసి వ్యాపార రంగంలో భాగస్వామ్యమయ్యే విధంగా సహాయ సహకారాలు అందించినట్లయితే ఉపాధి అవకాశాలు చాలా మెరుగుపడతాయి. రాష్ట్రం ఏర్పడిన తొలినాళ్లలో కొత్తరాష్ట్రం అనేక సవాళ్లు అనే వాదంతో నిరుద్యోగ సమస్యకు పరిష్కారంచూపించడం,వాయిదా వేయడం జరిగింది. ఆ తర్వాత సైతం జిల్లాల పునర్విభజన ద్వారా ఈ ప్రాంత వాసులకు, పాత ఉద్యోగులతోపాటు మరికొన్ని కొత్తఉద్యోగ అవకాశాలు కలుగుతాయి అన్న ఆనందంతో ఉద్యోగుల కోసం ఎదురుచూసే పరిస్థితి ఉంది. కానీ ఆ తర్వాత కాలంలో ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరి ఒకవైపు, న్యాయ పరమైన చిక్కులు మరోవైపు ఎదురు కావడంతో, నిరుద్యోగుల బతుకులు ఛిద్రం అయ్యాయి. గత పాలకుల వైఖరిపై విరక్తితో ప్రత్యామ్నాయ నాయకత్వానికి మద్దతు తెలిపి, కొత్త ప్రభుత్వానికి అవకాశం ఇచ్చి నేడు అది కొలువు దీరినప్పటికీ, ఆ నిరుద్యోగులకు నేటికీ సరైన భరోసా లేక ఆందోళన పడుతున్న వైనం నేడు కళ్లముందు కనబడుతోంది. నిరుద్యోగ సమస్యను ముందుండి నడిపించే నాయకులకు రాజకీయ ఉద్యోగాలు వచ్చాయి కానీ, నిరుద్యోగులకు మాత్రం ఉద్యోగాలు రాకపోవడం చాలాబాధాకరం. అన్ని రాజకీయ పక్షాలు గత రెండు దశాబ్దాలుగా నిరుద్యోగుల సమస్యను రాజకీయం చేసి, పాలకపక్షంపై వ్యతిరేక వైఖరిని తీసుకు వచ్చి, లబ్ధి పొందడానికి మాత్రమే చేసినట్టుగా ఆ పోరాటాల ఫలితాలు కనిపిస్తున్నాయి. ప్రభుత్వ ఉద్యోగాలు గరిష్టంగా దాదాపు రెండు లక్షల మందికి మాత్రమే ఉపాధిని కల్పించగలవు అన్నది కఠోరమైన వాస్తవం. కానీ నేడు దాదాపుగా 35 నుంచి 40లక్షలపైగా నిరుద్యోగులు ఉపాధి కోసం ఎదురు చూస్తున్న వైనం కళ్లముందు కనబడుతోంది. ప్రభుత్వ ఉద్యోగాలు మాత్రమే జీవితాలకు భరోసా నివ్వగలుగుతాయనే నమ్మకాన్ని బలంగా నాటుతూ, లక్షలాది మంది యువకుల యువశక్తిని నిర్వీర్యం చేస్తున్నారు. ప్రభుత్వ ఉద్యోగాలను ఎప్పటికప్పుడు భర్తీచేస్తూ, ఉద్యోగాలు కల్పించడంతో పాటు, మిగిలిన లక్షలాది మందికి స్వయం ఉపాధితో, వ్యవస్థాపకులుగా మారడానికి అవసరమైన సహాయసహకారాలను పెద్దఎత్తున అందించాల్సిన అవసరం ఉంది. వ్యవస్థాపకులుగా కొత్త ఆలోచనలకు శ్రీకారం చుట్టడానికి, ఆలోచనలకు అంకురార్పణ చేయడానికి, అవసరమైన ఆర్థిక వనరులను సమకూర్చడంలోనూ, అవగాహన, ప్రోత్సాహకాలను అందించడంలో ప్రభుత్వానికి స్పష్టమైన ఆలోచన కానీ, ఒక విధానం కానీ లేకపోవడం చాలా బాధాకరం. నిరుద్యోగులునేడు ఉద్యోగాల క్యాలెండర్ను విడుదల చేసి ఒక స్పష్టమైన విధానాన్ని ప్రకటించాలని కోరుతున్నప్పటికీ, పాలకపక్షం ఇది ఒక రాజకీయమైన సమస్యగానే చూడటం వల్ల పరిస్థితి మరింత ఇబ్బందికరంగా మారుతుంది. రెండు దశాబ్దాల కాలంలో యువత వయసు కొవ్వొత్తిలా కరిగిపోతూ,ఆనాటి యువకులు, నేడు మధ్యవయసు దాటి, నిరాశ నిస్పృహలతో చాలీచాలని బతుకులను వెళ్లదీస్తూ కడు దయనీయ పరిస్థితిని ఎదుర్కోవడానికి, రాజకీయ పరిస్థితులే కారణాలు అనటంలో ఎటువంటి సందేహం లేదు. ప్రభుత్వ ఉద్యోగాలకు సంబంధించి ఆచరణయోగ్యమైన క్యాలెండర్‌ని యువతకు అందిస్తూ, వేగంగా అభివృద్ధి చెందుతున్న సాంకేతిక పరిజ్ఞానం వివిధ రంగాల్లో అవలంభించే విధంగా అవసరమైన కోర్సులను అభివృద్ధి చేసి, చిన్న నగరాలలో సైతం శిక్షణ తరగతులను నిరుద్యోగ యువతకు అందించేవిధంగా కార్యక్రమాలను చేయవలసిన అవసరం ఉంది. తదనుగుణంగా రాష్ట్ర యువశక్తికి అవసరమైన నైపుణ్యాలను పెంపొందిస్తూ యువకులను వ్యవస్థాపకులుగా తీర్చిదిద్దడానికి హైదరాబాద్ నగరంలో 'టీ హబ్', మహిళల వ్యవస్థాపకులుగా తీర్చిదిద్దడానికి 'వీ హబ్' లాంటి వాటికి అత్యధిక ప్రాధాన్యతనిస్తూ, నిరుద్యోగ యువకులలో అవగాహన కల్పిస్తూ, వారి ఆలోచనలకు పదును పెట్టుకోవడానికి పెద్ద ఎత్తున సహకారాన్ని అందించినట్లయితే, నిరుద్యోగ సమస్య తీరడమే కాకుండా రాష్ట్ర ప్రగతిలో కీలకపాత్ర పోషించడానికి అవకాశం ఉంటుంది. రాష్ట్రంలో ప్రతి ద్వితీయ శ్రేణి నగరాల్లో సైతం వ్యవసాయ, వ్యవసాయ ఆధారిత పరిశ్రమలలో శిక్షణా కేంద్రాలను పెద్దఎత్తున ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉంది. అదే విధంగా మార్కెట్లో ఉపాధి అవకాశాలను కల్పించగలిగే కోర్సులను గుర్తించి పల్లెల్లో ఉన్న నిరుద్యోగులు సైతం శిక్షణ కార్యక్రమాలు ఏర్పాటు చేసి మెరుగైన జీవితాన్ని పొందే విధంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రణాళికలు చేయాల్సిన అవసరం ఉంది. రాష్ట్ర యువకుల యువశక్తిని రాష్ట్ర పరిస్థితుల్లో భాగస్వాములను చేయాలంటే ద్వితీయ శ్రేణి నగరాల్లో సైతం అంకుర పరిశ్రమలకు అవసరమైన సౌకర్యాలు కల్పిస్తూ ఔత్సాహికులైన యువకులకు ప్రోత్సాహాన్ని, సహాయ సహకారాలను అందించినట్లయితే రాష్ట్ర రూపురేఖలతోపాటు ఈ ప్రాంత ప్రతిబిడ్డ ఆర్థికంగా, సామాజికంగా ముందుకు పోవడానికి ఆస్కారం ఉంటుంది. దాదాపుగా అరకోటికి దగ్గరగా చేరుకుంటున్న నిరుద్యోగులకు ప్రభుత్వ ఉద్యోగాలతోపాటు ప్రైవేట్, స్వయం ఉపాధిపై స్పష్టమైన విధానాన్ని గనుక అమల్లోకి తెచ్చినట్లయితే ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం లభిస్తుంది.



గుంటూరు వార్త

# ప్రజా సేవకుడు ఎమ్మెల్యే జీవీ
## నేడు జన్మదిన వేడుకలు



వినుకొండ,జులై13,ప్రభాతవార్త: పేద ప్రజలకు సేవ చేయడంలోనే నిజమైన ఆనందం ఉందని నమ్మి శివశక్తి లీలా అంజన్ ఫౌండేషన్ స్థాపించి గత 25 ఏళ్లుగా వినుకొండ నియోజవర్గంతోపాటు రాష్ట్రవ్యాప్తంగా అనేక సేవా కార్యక్రమాలు చేస్తున్న వినుకొండ ఎమ్మెల్యే జీ.వీ ఆంజనేయులు 60వ జన్మదిన వేడుకలు నేడు ఘనంగా జరుపుకోనున్నారు. వినుకొండ నియోజకవర్గ ప్రజలతో ఎమ్మెల్యే జీ.వీ ఆంజనేయులుకు వీడదీయలేని సంబంధాలు ఉన్నాయి. పార్టీలతో సంబంధం లేకుండా తన వద్దకు సాయం కోసం వచ్చే ప్రతి ఒక్కరికి పని చేస్తారనే మంచి పేరు పొందారు. గత 25 ఏళ్లుగా శివశక్తి ఫౌండేషన్ ద్వారా అనేక సేవా కార్యక్రమాలు చేస్తున్నారు. నియోజకవర్గాన్ని అంధత్వరహిత నియోజక వర్గంగా తీర్చిదిద్దాలనే సంకల్పంతో నియోజకవర్గంలోని ప్రతి మండలంలో ఉచిత కంటి వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి వేల మందికి ఉచితంగా కంటి ఆపరేషన్లు చేయించారు. పేద విద్యార్థులు ఉన్నత చదువులు చదవాలని శివశక్తి ఫౌండేషన్ ద్వారా ఉపకార వేతనాలు ఇతరత్రా సహాయ, సహకారాలు అందించారు. అగ్ని ప్రమాదం జరిగి నిరాశ్రయులైన కుటుంబాలకు నిత్యవసర సరుకులు ఆర్థిక సాయం అందించి వారికి అండగా నిలిచారు. ఆపదలో ఉన్న ప్రతి ఒక్కరినీ ఆదుకునే నిస్వార్థ సేవకుడు జీ.వీ ఆంజనేయులు మరిన్ని సేవా కార్యక్రమాలు చేసి నియోజకవర్గాన్ని అభివృద్ధి బాటలో నడిపించాలని ప్రజలు ఆకాంక్షిస్తున్నారు.





## 'అక్షయపాత్ర' ద్వారా మళ్లీ రాష్ట్రంలో
# అన్నా క్యాంటీన్లు

అమరావతి, జూలై 13, ప్రభాతవార్త ప్రతినిధి: ధర్మాన్ని కాపాడటానికి విశ్వాసాన్ని కల్గించే ధార్మిక సంస్థలు ఉండటం అందరి అదృష్టమని సిఎం చంద్రబాబునాయుడు అన్నారు. ఈ ప్రపంచాన్ని ముందుకు నడిపంచేది కేవలం నమ్మకమేనని, మనకు తెలియని ఏకైక శక్తి దేవుడేనని అన్నారు. శనివారం తాడేపల్లి సమీపంలోని కొలనుకొండలో హరేకృష్ణ గోకుల క్షేత్రంలో శ్రీ వెంకటేశ్వరస్వామి దేవాలయ అనంత శేషస్థాపన కార్యక్రమంలో సిఎం పాల్గొన్నారు. అనంతరం ఆయనమాట్లాడుతూ, ఏ కార్యక్రమాన్ని అయినా సజావుగా చేయగలుగుతామన్న నమ్మకాన్ని హరేకృష్ణ మూవమెంట్ మనకు కల్గిస్తుందన్నారు. హరేకృష్ణ గోకుల్ కృష్ణక్షేత్రాలు దేశంలో 20 ఉన్నాయని తెలిపారు. ప్రపంచంలో 5 ఉన్నాయని అన్నారు. హరేకృష్ణ మూవ్‌మెంట్‌తో పోటీపడి ఇస్కాన్ కూడా కార్యక్రమాలను నిర్వహిస్తోందని అన్నారు. మధుపండిత్ దాస అనుకున్నది సాధిస్తారని, నమ్మిన సిద్ధాంతాల కోసం కష్టపడతారని అన్నారు. సత్యగౌర చంద్రదాస్ కూడా ఐఐటిలో చదివారని అన్నారు. హరేకృష్ణ మూవ్‌మెంట్‌లో ఐఐటిలో చదివినవారు 50 మంది ఉన్నారని అన్నారు. ఇస్కాన్‌లో కూడా ఐఐటిలో గ్రాడ్యుయేషన్ పొందినవారున్నారని తెలిపారు. మన దేశ సంస్కృతి, సంప్రదాయాలు కాపాడటానికి జీవితాలు త్యాగాలు చేశారని తెలిపారు.

పూర్తి వివరాలు మెయిన్‌లో



## శ్రీమేధ విద్యార్థుల ప్రభంజనం



గుంటూరు విద్య,జూలై 13,ప్రభాతవార్త : సిఎంఎ ఫౌండేషన్ ఫలితాల్లో శ్రీమేధ విద్యార్థులు అత్యుత్తమ ఫలితాలు సాధించి ప్రభంజనం సృష్టించారని శ్రీ మేధ విద్యాసంస్థల డైరెక్టర్ అన్నా నందకిషోర్ అన్నారు,ర్యాంకర్ల అభినందన సభలో నందకిషోర్ మాటాడారు.శ్రీ మేధ విద్యార్థులు గత 19సంవత్స రాలుగా సిఏ సిఎంఎ ఫలితాల్లో 450కి పైగా ఆలిండియా ర్యాంకులు సాధించారన్నారు.తమ విద్యార్థి ఎన్.సంతోష్‌కుమార్ 400మార్కులకు గాను 335మార్కులు సాధించారన్నారు.ఎస్‌కె ఫిర్దోష్ 316, బి.నరసింహసాయి ధీరజ్ 312, బి.వెంకట శివసాయి కార్తీక్ 310, ఎస్.భువన్ వెంకటసాయి 304, కె.తిరుమల సాయి సంతోష్ 304,వి.శరణ్యలక్ష్మి 302, బి.రాహుల్ 302, ఎన్ భవ్యసాయి 300, ఎస్ కిషోర్ 300,ఎస్‌కె సలాం 300మార్కులు సాధించి టాప్‌లో నిలిచారన్నారు.సబ్జెక్టు వారీగా కూడా విద్యార్థులు అత్యుత్తమ మార్కులు సాధించారన్నారు.కావూరి తిరుమలసాయి సంతోష్ లా అండ్ కామర్స్‌లో 82మార్కులు,నాగుల సంతోష్‌కుమార్ ఎసిసిలో 90మార్కులు మ్యాథ్స్ అండ్ స్టాటిస్టిక్స్‌లో 96మార్కులు,షేక్ ఫిర్దోష్ ఎకనామిక్స్ అండ్ ఎంజిఎన్‌టి లో 76 మార్కులు సాధించారన్నారు.


## వినుకొండ తిరునాళ్లను వైభవంగా నిర్వహిస్తాం:జీ.వీ

వినుకొండ,జులై13,ప్రభాతవార్త: ఈ నెల 17న తొలి ఏకాదశి వినుకొండ తిరునాళ్ళ సందర్భంగా కొండపై వేంచేసి ఉన్న రామలింగేశ్వరస్వామి ఆలయాన్ని దర్శించుకొనేందుకు కొండకు తరలివచ్చే లక్షలాది మంది భక్తుల సౌకర్యార్థం సకల సౌకర్యాలు ఏర్పాటు చేయడం జరిగిందని ఎమ్మెల్యే జీ.వీ తెలిపారు. శనివారం చిన్న కొండపై జరుగుతన్న ఏర్పాట్ల పనులను మాజీ ఎమ్మెల్యే మక్కెన, మున్సిపల్, దేవాదాయ అధికారులతో కలసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జీ.వీ మాట్లాడుతూ మెట్ల మార్గం ద్వారా చిన్న కొండకు వచ్చే భక్తులు, ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా అధికారులు అన్ని ఏర్పాట్లు చేస్తున్నారన్నారు. ఆర్టిసి బస్సుల్లో ఘాట్ రోడ్డు మార్గం ద్వారా భక్తులు పెద్ద కొండకు వెళ్ళేందుకు అన్ని



ఏర్పాటు చేశామన్నారు. కొండపై అఖండ జ్యోతి ప్రజ్వలనం దర్శనం ప్రత్యేకం కావడంతో పూర్తి స్థాయిలో అధికారులతో కలిసి అన్ని రకాల జాగ్రత్తలు చేపట్టినట్లు చెప్పారు. ఘాట్ రోడ్డు కింద నుంచి కొండపై ఆలయం వరకు విద్యుత్ లైటింగ్ ఏర్పాటు చేయడం, ఆకతాయిలను అరికటేందుకు పటిష్ట పోలీసు బందోబస్తు నిర్వహించడం జరుగుతుందన్నారు. పిలల్లు, మహిళలు ఎలాంటి అసౌకర్యానికి గురి కాకుండా హాయిగా ఆలయానికి చేరుకోవచ్చు అన్నారు తిరునాళ్ళ సందర్భంగా పట్టణంలో సాంస్కృతిక కార్యక్రమాలు, విద్యుత్ ప్రభలు ఏర్పాటు చేయడం జరిగిందని భక్తులకు, ప్రజలకు ఏ విధమైన అసౌకర్యం కలగని విధంగా కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేశామని ప్రజలు విజయవంతం చేయాలని కోరారు.

## బంజారా జాతుల అభివృద్ధికి జటావత్ రాంబాబునాయక్ ఎనలేని కృషి



వినుకొండ,జులై13,ప్రభాతవార్త: బంజారా జాతుల ప్రజలు అన్ని రంగాల్లో రాణించి సామాజికంగా, ఆర్థికంగా, రాజకీయంగా ఎదిగి ఉన్నత స్థాయిల్లో ఉండాలన్నదే తన ఆకాంక్ష అని అందుకు తన వంతు సహాయ,సహకారాలు అన్ని విధాలుగా ఉంటాయని ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం రాష్ట్ర యువజన విభాగం అధ్యక్షులు జటావతు రాంబాబు నాయక్ పేర్కొన్నారు. బంజారా జాతి విద్యార్థులు ఉన్నత విద్య అభ్యసించి అన్ని రంగాల్లో రాణించాలన్నారు. కృషి, పట్టుదలతో శ్రమిస్తే జీవితంలో ఉన్నత స్థాయికి చేరుకోవచ్చున్నారు. ప్రస్తుతం డిఎస్సీ కోచింగ్ తీసుకుంటున్న బంజారా యువతీ, యువకులు వసతి కోసం ఎటువంటి ఇబ్బందులు పడకూడదని అందుకు తగిన ఆర్థిక సాయం అందించేందుకు కృషి చేస్తున్నామని వివరాలకు సెల్: 9493370840కు సంప్రదించాలని కోరారు. దాతృహృదయంతో రాంబాబునాయక్ చేస్తున్న సేవా కార్యక్రమాలు ఆదర్శనీయమంగా నిలుస్తున్నాయని పలువురు కొనియాడుతున్నారు.

























july 14MN 6 PG-GNT.qxd:july 14MN 6 PG-GNT.qxd 01/01/01 7:32 AM Page 1



## కార్పొరేట్‌కు ధీటుగా చిలకలూరిపేట 100 పడకల ప్రభుత్వ ఆసుపత్రి: ఎమ్మెల్యే ప్రత్తిపాటి

చిలకలూరిపేట,జులై13,ప్రభాతవార్త: కార్పొరేట్ ఆసుపత్రులకు ధీటుగా స్థానిక వంద పడకల ప్రభుత్వ ఆసుపత్రిని తీర్చిదిద్దుతామని మాజీమంత్రి, చిలకలూరిపేట శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు అన్నారు. శనివారం స్థానిక చీరాల రోడ్‌లో ఉన్న వంద పడకల ప్రభుత్వ ఆసుపత్రిని ఆయన సందర్శించి అన్ని విభాగాలలోకి వెళ్లి రోగులకు అందుతున్న సేవలు, వసతుల గురించి తెలుసుకున్నారు. అనంతరం వైద్యులు, సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించి ఆసుపత్రి అభివృద్ధికి తీసుకోవలసిన చర్యల గురించి చర్చించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు, రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి వై సత్యకుమార్ సహకారంతో పట్టణ ప్రజల వైద్య అవసరాలకు పెద్దదిక్కుగా ఆ ఆసుపత్రిని త్వరలోనే సకల వసతులతో అభివృద్ధి చేసి చూపిస్తామని హామీ ఇచ్చారు. చిలకలూరిపేటలో తెలుగుదేశం పార్టీ గత ప్రభుత్వ హయంలో రూ 18.57కోట్లు నాబార్డ్ నిధులతో ఈ 100 పడకల ఆసుపత్రి నిర్మాణం ప్రారంభించామన్నారు. చుట్టుపక్కల నియోజకవర్గాల నుంచి వచ్చే పేదలు, చిలకలూరిపేటలో ఎక్కువ ఉండే దిగువ, మద్యతరగతి ప్రజల కోసమే ఈ ఆసుపత్రిని మంజూరు చేయించి నిధులు కూడా తీసుకువచ్చామని అన్నారు. వైకాపా హయంలో వైఫల్యం, చేతగానితనంతో ఐదేళ్లుగా పనులన్నీ నిలిచిపోయాయని ఆవేదన వ్యక్తం చేశారు.



ఇప్పటికి ఆసుపత్రికి పూర్తిస్థాయిలో వైద్యులు, సిబ్బంది, పరికరాలు సమకూర్చకపోవడం దారుణమన్నారు. స్థానిక మాజీ ఎమ్మెల్యే విడదల రజిని ఆరోగ్యశాఖ మంత్రిగా ఉండి కూడా దీనిని పట్టించుకోలేదని వాపోయారు. ఈ నేపద్యంలో రాష్ట్రంలో ఉన్న 100 పడకల ఆసుపత్రులలోకెల్లా చిలకలూరిపేట ఆసుపత్రిని ఆదర్శంగా తీర్చి దిద్దడంపైనే దృష్టి పెట్టామని ప్రత్తిపాటి తెలిపారు. ఆసుపత్రిలో పరిసరాలు బాగుండాలని వైద్యులకు సూచించారు. అవసరమైన గదులకు ఎసి సౌకర్యం కూడా కల్పించాలని సూచించామన్నారు. ఇక్కడే వైద్యులు, సిబ్బంది కొరత ఉంటే కొంతమందిని డిప్యూటేషన్‌పై పంపించారని, అవన్నీ చక్కదిద్దాల్సిన అవసరం ఉందన్నారు. ప్రస్తుతం వైద్య ఆరోగ్యశాఖ మంత్రిగా మంచి వ్యక్తి సత్యకుమార్ యాదవ్ వచ్చారని, మంచి ఆసుపత్రిగా తీర్చిదిద్దేందుకుగాను ఆయనను ఒకసారి ఆహ్వానిస్తానని ప్రత్తిపాటి తెలిపారు.





పేదలకు నాణ్యమైన వైద్యం అందుబాటులో ఉండాలని, వారిపై ఆర్దికభారం పడకూడదని చెప్పారు. మొదటిసారి పరిశీలనకు వచ్చిన సందర్భంగా వైద్యులు, సిబ్బంది ఇబ్బందులు ఏంటో తెలుసుకోవడం జరిగిందన్నారు. ఆవుట్‌సోర్సింగ్ సిబ్బందితో పాటు కావలసిన పరికరాలను కూడా సమకూర్చుకోవాల్సిన అవసరం ఉందన్నారు. మెడికల్ స్టోర్స్‌లో ఎసి లేదని, తక్షణమే దాని ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామన్నారు. రక్తనిధి కేంద్రానికి కావలసిన మౌళిక వసతులు, మ్యాన్‌పవర్ ఇవ్వాలన్నారు. జాతీయ రహదారి పక్కన ఉంది కాబట్టి ట్రామాకేర్ సెంటర్ ఉంటే ప్రమాదాల కేసులకు ఉపయోగపడుతుందన్నారు. మార్చురీబాక్స్ ఒకటే ఉందని చెప్పారని మరో రెండు కావాలని ఎమ్మెల్యే ప్రత్తిపాటిని ఆసుపత్రి సూపరింటెండెంట్ కోరారు. అంబులెన్స్,పోలీస్ అవుట్‌పోస్ట్ కూడా ఏర్పాటు చేయాలని కోరారని తెలిపారు. అవన్నీ పరిశీలిస్తామని చిలకలూరిపేట వంద పడకల ఆసుపత్రిని ఉన్నతమైన ప్రాంతీయ ఆసుపత్రిగా తీర్చిదిద్దాలంటే సరిపడా వైద్యులు, సిబ్బందితోపాటు వైద్య పరికరాలు సమకూర్చాల్సిన అవసరం ఉందన్నారు. అలానే ఆరోగ్యశ్రీ స్థానంలో ఎన్టీఆర్ వైద్యం తీసుకొచ్చామని, నెల రోజులలో ఆరోగ్యభీమా రానుందని, చంద్రబాబు ఇచ్చిన హామీ మేరకు ప్రతి ఒక్కరికి రూ 25లక్షలతో ఆరోగ్యభీమా కూడా అతి త్వరలోనే అందిస్తామన్నారు. ఆరోగ్యభీమా వస్తే డబ్బులు లేకపోయినా ప్రతి పేదవాడు ధైర్యంగా వైద్యం పొందుతారని పేర్కొన్నారు. ఆర్దికంగా ఆలోచించే అవసరం లేకుండా అంటుందని ప్రత్తిపాటి వివరించారు.

## పర్యావరణ పరిరక్షణకు మొక్కలు నాటాలి : ఇన్నర్‌వీల్ క్లబ్ అధ్యక్షురాలు గట్టు సరోజని



చిలకలూరిపేట,జులై13,ప్రభాతవార్త: పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని ఇన్నర్‌వీల్ క్లబ్ అధ్యక్షురాలు గట్టు సరొజని అన్నారు. శనివారం పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రి ప్రాంగణంలో వైద్యులతో కలిసి క్లబ్ సభ్యులు మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మొక్కలు నాటటమే కాకుండా వాటిని సంరక్షించాల్సినభాద్యత తీసుకోవాలన్నారు. మొక్కలతోనే మానవ మనుగడ సాధ్యమవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ లక్ష్మీకుమారి, క్లబ్ సభ్యులునార్నె జయలక్ష్మీ, క్లబ్ మాజీ అధ్యక్షురాలు తియ్యగూర రమాదేవి, ప్రభుత్వ వైద్యులు డాక్టర్ సత్యదీప్తి, డాక్టర్ సంజూష, దయామయి తదితరులు పాల్గొన్నారు.

## సిపిఎస్ స్థానంలో జిపిఎస్ పెన్షన్ పథకం గెజిట్ విడుదలకు ఎస్టీయు ఖండన

చిలకలూరిపేట,జులై13,ప్రభాతవార్త: సిపిఎస్ స్థానంలో ప్రభుత్వం జిపిఎస్ గెజిట్ విడుదల చేయటాన్ని ఎస్టీయు రాష్ట్ర నాయకులు తీవ్రంగా ఖండించారు. శనివారం ఎస్టీయు ప్రాంతీయ కార్యలయంలో నిర్వహించిన విలేకరులు సమావేశంలో ఎస్టీయు రాష్ట్ర ఆర్ధిక కార్యదర్శి కె కోటేశ్వరరావు మాట్లాడుతూ గత ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి సిపిఎస్ స్థానంలో జిపిఎస్ తీసుకువచ్చారని, దీనికి సంబందించిన ఫైలుపై గతనెల 12న అప్పటి ఆర్థికశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి సంతకం చేశారన్నారు. గత ప్రభుత్వం విడుదల చేసిన జిఒ 54ను తాజాగా శుక్రవారం గెజిట్లో అప్‌లోడ్ చేయటాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు. రాష్ట్ర పూర్వ కార్యదర్శి పోటు శ్రీనివాసరావు మాట్లాడుతూ జిపిఎస్ అమలుకు విడుదల చేసిన నోటిఫికేషన్‌ను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే రద్దు చేయాలని అన్నారు. అదేవిధంగా ప్రభుత్వం జమచేయవలసిన కంట్రిబ్యూటర్ పెన్షన్ స్కీం నిధి వారి వారి వ్యక్తిగత ఖాతాలలో జమచేయాలని నాయకులు కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా షేక్ జమీర్‌భాషా, పల్నాడు జిల్లా కార్యదర్శి వినుకొండ అక్కయ్య, చావలి మల్లేశ్వరరావు, పట్టణ అధ్యక్షులు మేకల కోటేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి వడ్డాన జయప్రకాష్, పట్టణ నాయకులు ఇనకొల్లు అంకమ్మరావు, పి సాగర్‌బాబు, కె ఎడుకొండలు, యం చినవెంకట స్వామి, సోమ్లానాయక్, అట్లూరి శ్రీనివాసరావు, ఫరీసా తదితరులు పాల్గొన్నారు.



## నిరూపయోగంగా హద్దురాళ్లు

### - ప్రజాధనం దుర్వినియోగంపై విమర్శలు

రెంటచింతల, జూలై 13 ప్రభాతవార్తః గత ప్రభుత్వం జగనన్న భూహక్కు - భూరక్ష పథకంలో భాగంగా భూముల సమగ్ర రీసర్వే చేపట్టింది. రీసర్వే చేపట్టి హద్దులు ఏర్పాటు చేసేందుకు గ్రానైట్ పరిశ్రమ నుంచి హద్దు రాళ్లను కొనుగోలు చేశారు. ఒక్కో రాయికి సుమారు రూ. 300 వరకు



చెల్లించారు. మిట్టగుడిపాడు కేజీబీవీలో కూడా వేలాది రాళ్లను చెట్ల కింద పడేశారు. మండలంలో 11 గ్రామాలుండగా సుమారు 1200 సర్వే రాళ్లను తీసుకొచ్చినట్లు సమాచారం. ఏమైనా గత గత వైసీపీ సర్కారు తీరుపై స్థానికులు మండిప డుతున్నారు. లక్షలాధి రూపాయల ప్రజాధనంతో కొనుగోలు చేసిన సర్వేను ఇలా వదిలేయడంపై జనం పెదవి విరుస్తున్నారు. మండలంలో భూరీసర్వే ప్రారంభించినప్పుడు ఉన్న ఉత్సాహం హద్దురాళ్లను ఏర్పాటు చేయడంలో లేకపోవడంతో ఆ పనులు నత్తనడకన సాగాయి. ప్రజాధనం వెచ్చించి కొనుగోలు చేసిన హద్దురాళ్లను వినియోగించకుండా దుర్వినియోగం చేయడం పట్ల అధికారుల తీరుపై రైతులు విమర్శలు గుప్పిస్తున్నారు.

# పల్నాడు జిల్లా వార్త



## జిల్లా నూతన ఎస్పీగా కంచి శ్రీనివాసరావు

నరసరావుపేట, జూలై 13 ప్రభాతవార్త : పల్నాడు జిల్లా నూతన ఎస్పీగా కంచి శ్రీనివాసరావు నియమితులయ్యారు. ఆయన జగ్గయ్యపేటలో డిప్యూటీ కమిషనర్‌గా విధులు నిర్వహిస్తూ బదిలీపై పల్నాడు జిల్లాకు వచ్చారు. కాగా పల్నాడు జిల్లా ఎస్పీగా ఇప్పటివరకు విధులు నిర్వహించిన మల్లికా గార్గ్ విజయనగరంకు బదిలీ అయ్యారు. సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో ఎలక్షన్ కమిషన్ జిల్లా తొలి ఎస్పీగా విధులు నిర్వహించిన ఎస్పీ వై.రవిశంకర్‌రెడ్డిని ఎన్నికల కమిషన్ బదిలీ చేసింది. అటు తర్వాత పల్నాడు జిల్లాలో అదనపు ఎస్పీగా విధులు నిర్వహించిన జి.బిందుమాధవ్ సైతం ఎన్నికల నిర్వహణలో జరిగిన అల్లర్లు, ఘర్షణలు కారణంతో ఆయనపై బదిలీ వేటు పడింది. మూడవ ఎస్పీగా మల్లికా గార్గ్‌ను ఎన్నికల కమిషన్ పల్నాడు జిల్లాకు పంపింది. కొద్ది నెలలు మాత్రమే జిల్లా ఎస్పీగా సేవలందించిన మల్లికా గార్గ్ సైతం ఎన్నికల ఫలితాల అనంతరం మరోమారు ఎస్పీ స్థానం ఖాళీ అయ్యింది. రాష్ట్ర ప్రభుత్వం రెండు రోజుల క్రితం సాధారణ బదిలీల లిస్టును ప్రకటించింది. ఈ నేపథ్యంలోనే కంచి శ్రీనివాసరావు పల్నాడు జిల్లాకు బదిలీపై వచ్చారు.



## కళ్యాణ వేంకటేశ్వరునికి ప్రత్యేక పూజలు



నరసరావుపేట, జూలై 13 ప్రభాతవార్త : స్థానిక మున్సిపల్ కార్యాలయ ఆవరణలోని కళ్యాణ వేంకటేశ్వరస్వామి ఆలయంలో శనివారం స్వామివారికి ప్రత్యేక పూజలు, అలంకరణలు నిర్వహించారు. వారాహి నవరాత్రుల సందర్భంగా దేవస్థానంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు జరుగుతున్నట్లు అర్చకులు తెలిపారు. నవరాత్రుల్లో భాగంగా స్వామివారికి చందన అలంకారం చేశారు. ఐదున్నర కిలోలతో స్వామివారికి విశేష అలంకరణలు జరిపారు. అర్చకులు చతుర్వేదుల భ్రమరకుమార్ పూజాధి కార్యక్రమాలను నిర్వహించారు. భక్తులు స్వామివారిని దర్శించుకొని తీర్థ ప్రసాదాలను స్వీకరించారు. ప్రతి రోజూ సాయంత్రం వారాహి అమ్మవారికి కుంకుమ పూజలు జరుగుతున్నట్లు అర్చకులు తెలియజేశారు.


## పట్టణంలో భారీ వర్షం...విరిగిపడిన చెట్లు

నరసరావుపేట టౌన్, జూలై 13 ప్రభాతవార్త : పట్టణ, పరిసర ప్రాంతాల్లో భారీ వర్షం శనివారం కురిసింది. అల్పపీడన ప్రభావంతో శుక్రవారం నుండి ప్రారంభమైన వర్షం శనివారం కూడా కొనసాగింది. వర్షంతో పాటు ఈదురుగాలులు వీయడంతో పలు ప్రాంతాలలో చెట్ల కొమ్మలు విరిగిపోయాయి. ప్రకాష్‌నగర్‌లోని పలు వీధుల్లో చెట్ల కొమ్మలు రోడ్డుకు అడ్డంగా వాలాయి. మున్సిపల్ కమిషనర్ సి.రవిచంద్రారెడ్డి ఆదేశాల మేరకు తక్షణమే ఆయా ప్రాంతాలలో చెట్ల తొలగింపు కార్యక్రమాన్ని అధికారులు, సిబ్బంది చేపట్టారు. శానిటేషన్ అధికారులు, సిబ్బంది వీధుల్లో పడిపోయిన చెట్లు, కొమ్మలను తొలగించారు. అదే విధంగా కరెంట్ స్తంభాలు, మురుగునీరు రోడ్డుపైకి రావడం తదితర సమస్యలు ఏవైనా ఉంటే మున్సిపల్ కార్యాలయంలో 08647-222001 నెంబర్‌తో కమాండ్ కంట్రోల్ రూమ్‌ను ఏర్పాటు చేశామని, ప్రజలు తమ సమస్యలను తెలియజేయాలని ఈ సందర్భంగా కమిషనర్ సి.రవిచంద్రారెడ్డి కోరారు.



## ధైర్యంగా ఉండండి: అందర్నీ ఆదుకుంటాం: మున్సిపల్ శాఖ మంత్రి నారాయణ

పిడుగురాళ్ల, జూలై 13 ప్రభాతవార్తః పిడుగురాళ్ల పట్టణంలోని మారుతి నగర్ పట్టణ ఆరోగ్య కేంద్రం పరిధిలో లెనిన్ నగర్, మారుతి నగర్ ప్రాంతాల్లో ఎక్కువగా డయేరియా బారిన పడిన రోగులను మున్సిపల్ శాఖా మంత్రి పొంగూరు నారాయణ, గురజాల శాసనసభ్యుడు యరపతినేని శ్రీనివాసరావు శనివారం పరామర్శించారు. లెనిన్ నగర్‌లోని డ్రైనేజీ వ్యవస్థను పరిశీలించారు. సైడు కాలువల్లో మురుగును సైతం తాను స్వయంగా హాజరై మంత్రి శుభ్రం చేయడంతో స్థానికుల్లో ఎంతో



ఆదర్శవంతంగా ఉందని ప్రజలు వచ్చిన ఆరోగ్య సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వ తరుపున కృషి చేసేందుకు ప్రయత్నిస్తున్నందుకు ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. అనంతరం పట్టణంలోని ఆర్‌అండ్‌బి బంగ్లాలో విలేకరులతో మాట్లాడారు. కాలనీలోని ప్రజుల ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, నీటిని వేడిచేసి తాగాలని తెలిపారు. మాంసాహారాన్ని తీసుకోవద్దని తెలిపారు.




వర్షాకాల సమయంలో తగిన జాగ్రత్తలు తీసుకుంటే జ్వరాల భారిన పడకుండా ఉండవచ్చన్నారు.

**మంత్రికి అభినందనలు తెలిపిన యరపతినేని**

పిడుగురాళ్ల డయేరియా బాధితులను పరామర్శించేందుకు వచ్చిన మంత్రి నారాయణ పిడుగురాళ్ల మున్సిపాలిటీకి తక్షణమే రూ. 10 లక్షలు మంజూరు చేశారు. ఈ నిధులతో తాగునీటి పరీక్షలు నిర్వహించి ప్రజలకు సురక్షితమైన త్రాగునీరు అందించాలని సూచించారు. ప్రజలు కూడా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకొని వ్యక్తిగత పరిశుభ్రత పాటించి కాచి చల్లార్చిన మంచినీటిని మాత్రమే ఉపయోగించి తమ ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని ఈ సందర్భంగా గురజాల శాసనసభ్యుడు యరపతినేని శ్రీనివాసరావు ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో గురజాల ఆర్డీవో రమాకాంత్‌రెడ్డి, మున్సిపల్ కమిషనర్ గిరికుమార్, మున్సిపల్ అధికారులు వైద్యాధికారులు పాల్గొన్నారు.

## బియ్యం,కందిపప్పు స్టాల్స్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే జీ.వీ

వినుకొండ,జులై13,ప్రభాతవార్త: సామాన్య ప్రజలకు నిత్యావసర సరుకులు రాయితీపై అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం తగిన చర్యలు తీసుకుంటుందని ఎమ్మెల్యే జీ.వీ ఆంజనేయులు తెలిపారు. పౌరసరఫరాశాఖ ఆధ్వర్యంలో వినుకొండ డాల్‌అండ్‌రైస్ మిల్లర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో స్థానిక



ఎంపిడివో కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన రాయితీ బియ్యం, కందిపప్పు స్టాల్స్‌ను ఎమ్మెల్యే జీ.వీ, మాజీ ఎమ్మెల్యే మక్కెనలు శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జీ.వీ మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాలతో వ్యాపారులు రాయితీపై బియ్యం, కందిపప్పు ఇచ్చేందుకు ముందుకు రావడం సంతోషకరమని అన్నారు. కార్యక్రమంలో అసోసియేషన్ నాయకులు, సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## మురుగు, వాన నీటితో ప్రజలు ఇబ్బంది పడకుండా చూడాలి : ఎమ్మెల్యే అరవింద్‌బాబు



నరసరావుపేట, జూలై 13 ప్రభాతవార్త : జిల్లా కేంద్రమైన నరసరావుపేట పట్టణంలో మురుగు, వాననీటితో ప్రజలు ఎటువంటి ఇబ్బందులు పడకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు ఆదేశాలిచ్చారు. శనివారం ఆయన పట్టణంలో పర్యటిం చారు. వాన నీరు, మురుగునీరు రోడ్లపై ఎట్టి పరిస్థితులలోనూ నిల్వ ఉండకూడదన్నారు. ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా సిఎం చంద్రబాబునాయుడు నాయకత్వంలోని ప్రభుత్వం పని చేస్తుందన్నారు. ప్రజలకు మెరుగైన సౌకర్యాలు కల్పించడమే తమ ముందున్న కర్తవ్యమని, అధికారులు అందుకు తగిన విధంగా పని చేయాలన్నారు. 6వ వార్డు పరిధిలోని బాబాపేట ఫ్లై ఓవర్ కింద వర్షపునీరు నిలిచి ప్రజలు అవస్థలు పడటం జరుగుతుందన్నారు. ఇటువంటి సమస్యలను అధికారులు పట్టించుకోవాలన్నారు. గత ప్రభుత్వం రహదారులను ఎంతమాత్రం పట్టించుకోలేదన్నారు. రహదారుల నిర్మాణానికి, మరమ్మత్తులకు రాష్ట్ర ప్రభుత్వం నిధులు విడుదల చేస్తుందని ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు తెలిపారు.

**టౌన్ ప్లానింగ్ అధికారి నరసింహారావు మృతిపట్ల ఎమ్మెల్యే సంతాపం...**

నరసరావుపేట పురపాలక సంఘం టౌన్ ప్లానింగ్ అధికారిగా సేవలందించిన ఎం.వి. నరసింహారావు అకాలమరణం చెందడం బాధాకరమని ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు అన్నారు. నరసింహారావు నీటి నిజాయితీకి మారుపేరుగా నిలిచారని తెలిపారు. టౌన్ ప్లానింగ్ అధికారిగా ఆయన విధులు నిర్వహించే సమయంలో ఎంతో చిత్తశుద్ధితో పని చేశారన్నారు. వారి మృతి పట్ల సంతాపం, వారి కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతిని ఎమ్మెల్యే డాక్టర్ అరవింద్‌బాబు తెలియజేశారు.

## తిరుమల ఇంజనీరింగ్ కళాశాలలో అవగాహన సదస్సు

నరసరావుపేట, జూలై 13 ప్రభాతవార్త : తిరుమల ఇంజనీరింగ్ కళాశాలలో చిన్మయమిషన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు ట్రాన్స్ ఫామింగ్ ఇండియన్స్ టూ పామ్ ఇండియా అవగాహన సదస్సును నిర్వహించారు. సదస్సుకు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వై.వి.నారాయణ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా స్వామి తురియానంద సరస్వతీ మాట్లాడారు. విద్యార్థినీ విద్యార్థులు తమ ప్రవర్తన ఎంతో హుందాగా మలచుకోవాలన్నారు. క్రమశిక్షణతో దేశాన్ని అభివృద్ధి పథంలో నడిపించాలన్నారు. విద్య, వైజ్ఞానిక పరమైన విషయాలలో ముందుండాలన్నారు. సమాజంలో ఉన్న చెడును అధిగమించి మేధస్సును పెంపొందించుకోవాలన్నారు. పవర్‌పాయింట్ ప్రజంటేషన్ ద్వారా దేశ చరిత్రలో ఉన్న ఎందరో మహనీయుల జీవితాల గురించి వివరించారు. ప్రిన్సిపాల్ డాక్టర్ వై.వి.నారాయణ మాట్లాడుతూ విద్యార్థులకు అవసరమైన అన్ని మౌలిక వసతులను కళాశాల అందిస్తుందన్నారు. కార్యక్రమంలో విద్యార్థులు, అధ్యాపకులు పాల్గొన్నారు.



## రంగస్థలి 44వ వార్షికోత్సవ వేడుకల పోటీలు

నరసరావుపేట, జూలై 13 ప్రభాతవార్త : నరసరావుపేట రంగస్థలి 44వ వార్షికోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహిస్తున్నామని, విజయవంతం చేయాలని కోరుతూ రంగస్థలి కమిటీ సభ్యులు గోడ పత్రికలను శనివారం స్థానిక టౌన్‌హాల్లో ఆవిష్కరించారు. అధ్యక్షులు మహబూబ్ సుభాని, ప్రధాన కార్యదర్శి నల్లపాటి బోస్, కె.ఆర్.ప్రసన్నకుమార్, కిలారు వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 44వ వార్షికోత్సవ వేడుకల్లో భాగంగా రంగస్థలి 14వతేదీ ఆదివారం నృత్య పోటీలను నిర్వహిస్తుందన్నారు. అదే విధంగా రంగస్థలి ప్రతిభా పురస్కారాన్ని ప్రముఖ సినీనటులు రఘుబాబుకు అందిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమానికి ఎం.పి.లావు శ్రీకృష్ణదేవరాయలు, శాసనసభ్యులు డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు, డిఆర్‌ఓ వినాయకం, ఫైనాన్స్ కమిటీ ఛైర్మన్ కపలవాయి విజయ్‌కుమార్ తదితరులు హాజరౌతారని ఈ సందర్భంగా వారు తెలిపారు.



## ఎంఏఎం ఫార్మసీ వార్షికోత్సవ వేడుకలు

నకరికల్లు, జూలై 13 ప్రభాతవార్త : ఎంఏఎం ఫార్మసీ కళాశాలలో శనివారం ఘనంగా 17వ వార్షికోత్సవ వేడుకలను నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఛైర్మన్ ఎం.ఆర్.శేషగిరిరావు హాజరయ్యారు. అదే విధంగా ముఖ్యఅతిథులుగా ఢిల్లీ పబ్లిక్ స్కూల్ జిఎం సి.హెచ్.ఎ.రామరాజు, ఆర్.సుందర్‌బాబు, డైరెక్టర్లు రాయన్న, కె.నాసరయ్య, ఎం.రామ్మోహన్‌రావు, దరువూరి శ్రావ్య




తదితరులు పాల్గొన్నారు. ఛైర్మన్ ఎం.ఆర్.శేషగిరిరావు మాట్లాడుతూ ఫార్మసీ విద్యార్థుల భవిష్యత్తుకు అనుగుణంగా ప్రణాళికలను అమలు చేస్తున్నామన్నారు. ప్రతి విద్యార్థి ఫార్మసీ రంగంలో ఉన్నత చదువులు అభ్యసించి మంచి స్థాయిలో ఉండాలన్నారు. 60 మందికి పైగా విద్యార్థులకు ఈ ఏడాది ఫార్మసీ సంస్థలలో ఉద్యోగ అవకాశాలను కల్పించడం జరిగిందన్నారు. విద్యార్థుల భవిష్యత్తుకు అవసరమైన అన్ని వసతులను కళాశాల అందిస్తుందని ఛైర్మన్ ఎం.ఆర్.శేషగిరిరావు తెలియజేశారు. ఆటల పోటీలలో విజేతలైన విద్యార్థులకు ఈ సందర్భంగా బహుమతులను అందజేశారు.

## ఈశ్వర్ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమం

నరసరావుపేట, జూలై 13 ప్రభాతవార్త : ఈశ్వర్ ఇంజనీరింగ్ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో శనివారం కళాశాల ఆవరణలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహించారు. కళాశాల డైరెక్టర్ మస్తాన్‌షరీఫ్, సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ షేక్.కరీమ్ మొహిద్దీన్, ప్రిన్సిపాల్ డాక్టర్ జి.నాగమల్లేశ్వరరావు, ఎన్ఎస్ఎస్ అధికారి హెచ్.గంగాధరరావు పాల్గొని మొక్కలు నాటారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణకు మొక్కల పెంపకం ఎంత ఉపయోగమో తెలియజేశారు. మొక్కలు నాటే కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ అలవాటు చేసుకోవాలన్నారు. మొక్కలు నాటితే సమాజానికి మంచి జరుగుతుందన్నారు. కాలుష్య నివారణకు మొక్కల సంరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.



july 14MN 7 PG -GNT.qxd:july 14MN 7 PG -GNT.qxd 01/01/01 7:58 AM Page 1



# విలీనం..తో దూరమైన 'అక్షరం'

## తగ్గిన ప్రాథమిక తరగతుల విద్యార్థులు

## కొందరు ప్రైవేటు బాట, మరికొందరు బడికి దూరం

రెంటచింతల, జూలై 13 ప్రభాతవార్తః ప్రాథమిక విద్య అస్తవ్యస్థంగా మారింది. గత ప్రభుత్వం తీసుకున్న అసంబద్ధ నిర్ణయాలతో దుస్థితి ఏర్పడిందని తల్లిదండ్రుల ఆక్రందన. అన్నీ ఉచితమే అంటూ ప్రగల్భాలు తప్ప క్షేత్రస్థాయిలో ఏమి జరుగుతుందనేది సమీక్ష చేయకపోవడంతో ప్రాథమిక పాఠశాలలు మూతపడే పరిస్థితి దాపురించింది. 117 ఉత్తర్వుల ద్వారా కి.మీ.లోపు దూరం ఉన్న ప్రాథమిక పాఠశాలల్లోని 3, 4, 5 తరగతులను జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో విలీనం చేయడంతో విద్యార్థులు చాలా మంది చదువుకు దూరమయ్యే పరిస్థితి నెలకొంది. కొంత మంది తల్లిదండ్రులు ఆర్థిక భారమైనా తమ పిల్లల్ని ప్రైవేటు పాఠశాలల్లో చేర్చారు.

## ఉచిత మహిళా వైద్యశిబిరం

కారంపూడి, జులై 13 ప్రభాతవార్త: మండల కేంద్రమైన కారంపూడిలోని సచివాలయం-2లో ఈ నెల 16న ఉచిత మహిళా వైద్యశిబిరం నిర్వహించనున్నట్లు నిర్వాహకులు శనివారం తెలిపారు. నరసరావుపేట శ్రేయ హాస్పిటల్స్ ఐవీఎఫ్ సెంటర్ వారు పల్నాడు ప్రాంంలో మొట్టమొదట టెస్ట్ ట్యూబ్ సెంటర్‌ను ప్రారంభించినట్లు తెలిపారు. మహిళలు దీర్ఘకాలంగా సంతానం లేని వారు తదితర సమస్యలు ఉన్నవారికి ఉచితంగా పరీక్షలు నిర్వహించి మందులు అందజేయనున్నట్లు తెలిపారు. వైద్యశిబిరంలో వైద్యులు ఎం.వసంతకిరణ్, ఎస్కే సైదాబి తదితర వైద్యులు పాల్గొననున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

## మనస్థాపానికి గురై వ్యక్తి ఆత్మహత్య



విజయపురిసౌత్, జులై 13 ప్రభాతవార్త: అనారోగ్యంతో మనస్తాపానికి గురై పురుగుమందు తాగి వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న ఘటన శనివారం జరిగింది. పోలీసుల కథనం ప్రకారం మాచర్ల మండలం కొత్తపల్లి గ్రామానికి చెందిన దగ్గు బ్రహ్మారెడ్డి (40) గత నెల రోజులుగా పక్షవాతంతో బాధపడుతున్నాడు. దీంతో మనస్తాపానికి గురై తాళ్లపల్లి శివారులోని పొలాల్లో పురుగుమందు తాగి ఆత్మహత్య చేసుకున్నాడు. మృతుని తండ్రి చిన్న పేరిరెడ్డి ఫిర్యాదు మేరకు విజయపురిసౌత్ ఎస్సై పట్టాభి రామయ్య కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

## ఖరీఫ్‌లో రైతుకు పెట్టుబడి సాయం అందించాలి



తెనాలి, జులై 13,ప్రభాతవార్త : ఖరీఫ్ వ్యవసాయానికి రైతులకు ఎకరాకు రూ.20వేలు వంతున పెట్టుబడి సాయం కూటమి ప్రభుత్వం అందించాలని ఎపి రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ములకా శివసాంబిరెడ్డి పేర్కొన్నారు. శనివారం శివసాంబిరెడ్డి మీడియాతో మాట్లాడుతూ గత సంవత్సరం వచ్చిన తుఫాన్, వర్షాల కారణంగా పంట నష్టపోయిన రైతాంగానికి గత పాలకులు అందించాల్సిన సాయం లభించలేదని, ప్రస్తుతం రైతులకు పెట్టుబడి సాయం క్రింద నూతన ప్రభుత్వం రూ.20వేలు వంతున సాయం ఇవ్వాలని కోరారు. రైతు సేవా కేంద్రాలను పటిష్ట పరిచే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు. గత ప్రభుత్వం తీసుకువచ్చిన జీవో నెం.22ను రద్దు చేయాలని, వ్యవసాయ పంపు సెట్లకు కరెంటు మీటర్లు భిగించే విధానాన్ని రద్దు చేయాలన్నారు. అదే విధంగా డాక్టర్ ఎంఎస్ స్వామినాథన్ కమీషన్ సిఫార్సులను అమలు చేయాలని, పంటలకు కేరళ ప్రభుత్వం తరహాలో గిట్టుబాటు ధరలు కల్పించాలన్నారు. ఇటీవల కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర ప్రకారం రైతుకు ప్రయోజనం లేదని, ఆ మద్దతు ధర పెంచాలని కోరారు. ల్యాండ్ టైటలింగ్ యాక్టును అసెంబ్లీల్లో తీర్మానించి చట్టబద్ధంగా రద్దు చేయాలని, పట్టాదారు పాస్ పుస్తకాలు సక్రమ పద్ధతిలో ఇవ్వాలని కోరారు.

## చంద్రబాబు క్రమశిక్షణ స్ఫూర్తిదాయం: ఆలపాటిరాజా

తెనాలి, జులై 13,ప్రభాతవార్త : ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆలోచనా విధానం, క్రమశిక్షణ, పార్టీ విధానాలను ముందుకు తీసుకువెళ్ళాలనకునే ప్రతి ఒక్కరికి స్ఫూర్తిదాయకం కావాలని, ఏ రంగంలో రాణించే వారైనా చంద్రబాబు ఆలోచనా విధానం క్రమశిక్షణ వారికి ఆదర్శంగా నిలుస్తుందని మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్ అన్నారు. స్థానిక కొత్తపేటలోని డి.కాకతీయ కో ఆపరేటివ్ సొసైటీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో శనివారం మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్ ముఖ్య అతిథిగా పాల్గొని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు చిత్రపటాన్ని సొసైటీ కార్యాలయంలో ఆవిష్కరించారు. సొసైటీ ఛైర్మన్ డి.ఎల్.కాంతారావు మాట్లాడుతూ 23సంవత్సరాల క్రితం స్థాపించబడిన కాకతీయ కో ఆపరేటివ్ సొసైటీ ఓ నిర్దిష్టమైన కార్యచరణతో దినదినాభివృద్ధి చెందుతుందని, పలుచోట్ల శాఖలను ఏర్పాటు చేసుకుని ఖాతాదారులకు మెరుగైన సేవలు అందిస్తున్నదని అన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక చంద్రబాబు ఆలోచనా విధానాన్ని స్వాగతిస్తూ సొసైటీ కార్యాలయంలో ఆయన చిత్రపటాన్ని ఏర్పాటు చేసుకోవడం శుభపరిణామమని మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్ అన్నారు. ఈ కార్యక్రమంలో సొసైటీ కార్యాలయ సిబ్బంది, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



## పంట పొలాల్లో నిలిచిన నీటిని బయటకు పంపేలా చర్యలు

తెనాలి, జులై 13,ప్రభాతవార్త : వేద పద్ధతి వ్యవసాయాన్ని ప్రోత్సహిస్తున్న క్రమంలో మండలంలోని రైతులు వెద పద్ధతి ద్వారా ఖరీఫ్ సాగుకు విత్తనాలు చల్లిన వారు గత రాత్రి కురిసిన వర్షం వల్ల పంట పొలాలు చాలా చోట్ల మునిగాయని, తక్షణమే నీటిని బయటకు పంపించాలని మండల వ్యవసాయాధికారి ప్రేమ్‌సాగర్ వివరించారు. శనివారం ప్రేమ్‌సాగర్ మీడియాతో మాట్లాడుతూ మండలంలో గడచిన రాత్రి 123.4మిల్లీ మీటర్ల వర్షపాతం నమోదైందని, వెదపద్ధతి సాగుకు విత్తనాలు చల్లిన పొలాలు చాలా చోట్ల మునిగాయని, తక్షణమే రైతులు నీటిని బయటకు పంపించే ఏర్పాట్లు చేసుకోవాలన్నారు. నీరు తీసిన తరువాత కూడా మొలకలు సరిగా రాకపోతే నేల ఆరిన తరువాత మరోసారి విత్తనాలు చల్లుకోవాల్సి ఉంటుందన్నారు. మండలంలో 70శాతం రైతులు వెదపద్ధతి అనుసరించారని, వారి పొలాల్లో ఉన్న నీటిని వెంటనే తీసుకోవాల్సిన అవసరాన్ని వివరించారు.



## కాల్వల్లో పెద్దఎత్తున పేరుకుపోయిన గుర్రపుడెక్క, తూటికాడ

### తొలగింపునకు చర్యలు చేపట్టని ఇరిగేషన్ అధికారులు

### చివరి భూములకు నీరు అందుతుందో లేదోనని రైతుల్లో ఆందోళన

అమృతలూరు, జులై 13, ప్రభాత వార్త: సాగు నీరు కాల్వల్లో పేరుకుపోయిన గుర్రపుడెక్క, తూటికాడను తొలగించడంలో అధికారులు నిమ్మకు నీరెత్తినట్టు ఉన్నారని, ఎమ్మెల్యే మాటలను కూడా లెక్కచేయడం వ్యవహరిస్తున్నట్టు ఇరిగేషన్ అధికారుల తీరు ఉందని అమృతలూరు మండలంలోని పలు గ్రామాలకు చెందిన రైతులు ఆవేదనవ్యక్తంచేస్తున్నారు. కాల్వలకు సాగునీరు వచ్చేస్తున్నాయి కాల్వల్లో పెద్దఎత్తున గుర్రపుడెక్క, తూటికాడ పేరుకుపోయి ఉంది. చివరి పంట భూములకు కూడా సాగునీరు అందేలా ఇరిగేషన్ అధికారులు చర్యలు తీసుకొని నియోజకవర్గంలో సాగునీటి కాల్వల్లో పేరుకుపోయిన గుర్రపుడెక్క, తూటికాడను వెంటనే తొలగించాలని ఎమ్మెల్యే నక్కా ఆనందబాబు ఇరిగేషన్ అధికారులకు కూచిపూడి లాకు వద్ద కొద్ది రోజుల క్రితం సమావేశం ఏర్పాటు చేసి ఆదేశాలు ఇచ్చారు. అయితే ఎమ్మెల్యే మాటలను కూడా లెక్కచేయకుండా ఇరిగేషన్ అధికారులు సాగునీటి కాల్వల్లో గుర్రపుడెక్క, తూటికాడ తొలగింపుకు ఇంతవరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదు. కూచిపూడి ఇరిగేషన్ ఆఫీసుకు దగ్గరలో కాల్వల్లో తూటికాడ ఉన్న పట్టించుకొనె నాధుడే కరువయ్యాడు. అమృతలూరు వద్ద గంగయ్ కాల్వలో గుర్రపుడెక్క పెద్దఎత్తున పేరుకుపోయింది. దాని తొలగింపు చర్యలు చేపట్టలేదు. ఇరిగేషన్ అధికారులు కాల్వల్లో పేరుకుపోయిన గుర్రపుడెక్క, తూటికాడ తొలగిస్తారో లేదో... తమకు సాగునీరు అందుతుందో లేదో నని రైతులు ఆందోనచెందుతున్నారు.





**ఎఇ రవీంద్రబాబు వివరణ:** కాల్వల్లో పేరుకుపోయిన గుర్రపుడెక్క, తూటికాడ తొలగించలేదని రైతులు ఆందోళనచెందుతున్నారనా, ఇంతవరకు ఎందుకు వాటిని తొలగించలేదని ఇన్‌చార్జ్ ఇరిగేషన్ ఎఇ రవీంద్రబాబును వార్త వివరణ కోరగా, గుర్రపుడెక్కా, తూటికాడ తొలగింపు తన పరిధిలోనిది కాదని ఇఇలు టెండర్‌లు పిలచి తొలగిస్తారని చెప్పారు. అయితే గతంలో పని చేసిన ఇరిగేషన్ అధికారులు ఇలాంటి విషయాలపై వెంటనే స్పందించి రైతులకు ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకొనెవారని ఇన్‌చార్జ్ ఎఇ తన బాధ్యతకాదు అన్నట్లుగా ఉందని పలువురు రైతులు ఆరోపిస్తున్నారు.

# తీరప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలి: కలెక్టర్ వెంకట మురళి

బాపట్ల,జులై13,ప్రభాతవార్త: వర్షాకాలంలో తీరప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళీ తెలిపారు. తీరప్రాంతాలలో ఇటివల మృతుల సంఖ్య పెరగడంతో జిల్లా కలెక్టర్ వెంకట మురళీ శనివారం అకస్మీకంగా తనీఖీ చేశారు.జిల్లాలోని చిన్నగంజాం మండలం మోటపల్లి,రుద్రమంబాపురం,నిరీక్షనగిరి,వేటపాలెం మండలం కటారివారిపాలెం గ్రామం,చీరాల మండలం చీరాల బీచ్ ,బాపట్ల మండలం సూర్యలంక బీచ్‌లలో జిల్లా కలెక్టర్ పర్యటించారు. ఈ



సందర్భంగా ఆయన మాట్లాడుతూ సముద్రంలోకి వెళ్లే మత్స్య కారులు జాగ్రత్తలు పాటించాలన్నారు. బీచ్లలో భద్రత మరింత పెంచాలని అధికారులను అదేశించారు.సముద్రంపై అదారపడి జీవిస్తున్న మత్స్యకారులతో ఆయన స్వయంగా మాట్లాడారు.వారి జీవిన శైలి,మత్స్య,వేటలో ఎదురయ్యే సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వేటకు అవసరమైన బోట్లు,ఇతర పరికరాలపై ఆరా తీసారు. మత్స్యకారుల జీవన స్దితిగతులు,గ్రామంలో మౌళిక సదుపాయాలపై వివరాలను అడిగి తెలుసుకున్నారు. వేట సమయంలో వవలల వేసిన్పుడు చెన్నై రాష్ట్రానికి చెందిన బోట్లు అక్రమంగా జోరబడి వలలు తెంపుకుని వెళ్తున్నారన్నారి దీంతో తీవ్రంగా నష్టపోతున్నామని మత్స్యకారులు ఆయకు వివరించారు.కొన్ని సందర్భాలలో వేటకు వెళితే వచ్చే చేపల,రొయ్యలతో భోజనానికి కూడా చాలటంలేదన్నారు. వేటకు వెళ్లిన సమయంలో మత్స్యకారులు అప్రమత్తంగా ఉండాలన్నారు. ముఖ్యంగా గ్రామంలో ని వారు కాకుండా పర్యాటకులు ఎవరైనా సముద్రంలో స్నానాలు చేయడానికి వస్తే జాగ్రత్తలు పాటించాలన్నారు. సముద్రంలో లోతుగా వెళ్ళకుండా వారికి అవగాహన కల్పించాలని మత్స్య కారులకు సూచించారు.తీరంలో మద్యం తాగి వెలుతున్నట్లు గమనిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలన్నారు. మోటుపల్లి రుద్రమంబాపురంలోని వీరభద్రాలయానినఓన ఆయన పరిశీలించారు.ప్రాచీన కాలంనాటి వీరభద్రాపుంలో పూజలు చేశారు. పురావస్తుశాఖ అధజకారులు భద్రపర్చిన శిలాఫలకాలను పరిశీలించారు.పిల్లలకు పాఠశాల లేదని ,తాగునీరు లేక ఇబ్బందులు పడుతున్నామని కలెక్టర్ దృష్టికి గ్రామస్తులు తీసుకువచ్చారు.విద్యుత్ స్తంబాల నిర్మాణ సమయంలో పైపు లైన్ల్ దెబ్బతిని తాగునీరు సక్రమంగా సరఫరా కావడం లేదని పిర్యాదు చేశారు. తుఫాను షెల్టర్ లేదని,ఒకటి నుంచి ఐదు తరగతుల వరకు పాఠశాల లేక ఇబ్బందులు పడుతున్నామని మత్స్యకారులు తెలిపారు.

## విద్యుత్ మీటర్ రీడర్స్‌కు ఉద్యోగ భద్రత కల్పించాలని మంత్రి మనోహర్‌కు వినతి

తెనాలి, జులై 13,ప్రభాతవార్త : గత ప్రభుత్వ హయాంలో విద్యుత్ రీడర్స్‌నే అనేక విధాలుగా ఇబ్బందులకు గురి చేశారని, ఉద్యోగ భద్రత లోపించే కార్యచరణకే ప్రాధాన్యం ఇచ్చారని, కూటమి ప్రభుత్వం విద్యుత్ మీటర్ రీడర్స్ ప్రయోజనాలను గుర్తించి వారికి ఉద్యోగ భద్రత కల్పించాలని తెనాలి నియోజకవర్గ విద్యుత్ మీటర్ల రీడర్స్ సంఘం నాయకులు మంత్రి మనోహర్‌కు వినతిపత్రం అందజేశారు. శనివారం స్థానిక బోసురోడ్డులోని కూటమి కార్యాలయానికి వెళ్ళిన విద్యుత్ మీటర్ రీడర్స్ పౌరసరఫరాలశాఖ మంత్రి నాదెండ్ల మనోహర్‌ను కలసి గత ప్రభుత్వ హయాంలో చోటు చేసుకున్న పరిణామాలు, భద్రత లేని విధానాలను వివరించి తమకు ఉద్యోగ భద్రత కల్పించాలని కోరారు. తమ న్యాయమైన కోర్కెలతో వినతిపత్రాన్ని అందజేశారు. విద్యుత్ మీటర్ రీడర్స్‌ను పని ధినాలు పెంచాలని, పీస్ రేట్ పెంచాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని కోరారు. మంత్రికి వినతిపత్రం అందించిన వారిలో ఎండి జాఫర్, గౌస్, భానుప్రకాష్, ఖాజావలి, నాగరాజు, నాగప్రదీప్ తదితరులున్నారు.



## గోమాతకు సీమంతం

కొల్లిపర,జూలై 13 ప్రభాతవార్త: అన్ని జీవుల కన్నా గోవు ఎంతో ఉత్తమమైనదని దానిలోని అనువణువు పవిత్రమైందని ఆధునిక శాస్త్రవేత్తలు కూడా వప్పుకుంటున్నారు.ఇంటి ముందు ఒక గోవు ఉంటే చాలు లక్ష్మీదేవి ఉన్నట్లేనని ఆస్థికుల నమ్మకం.అందులో భాగంగానే మండల కేంద్రం కొల్లిపరలో తీయగూర శ్రీనివాసరెడ్డి అనే రైతు తన గృహంలో పెంచుకున్న గోమాత గర్భదారణ చేయటంతో శ్రీమంతం చేసి భక్తి ప్రపక్తులు చాటుకున్నారు.ఆషాడ శుద్ద ఏకాదశనాడు గోపూజ చేస్తే సమస్త దేవతలను పూజించినంత పుణ్యం కలుగుతుందని శాస్త్రాలు చెబుతున్నాయి.తొలి ఏకాదశనాడు గోశాలను శుభ్రంగా అలికి బియ్యపు పిండితో 33 పద్మాల ముగ్గులను పెడతారని శాస్త్రం చెబుతుంది.దీంతో పలువురు మహిళలు శ్రీమంతం కార్యక్రమంలో పాల్గొని గోమాతకు పూజలు చేసారు.గోమాత శ్రీమంతం కార్యక్రమం తిలకించేందుకు గ్రామస్తులు వచ్చారు.గోమాతకు చీర,సారే పళ్ళు పెట్టి తమ భక్తి భావం చాటుకున్నారు.



## ముగిసిన ఉమ్మడి తెలుగు రాష్ట్రాల త్రోబాల్ పోటీలు


గుంటూరు స్పోర్ట్స్,జూలై 13,ప్రభాతవార్త : స్థానిక విద్యానగర్‌లోని స్టెమ్ పాఠశాల ఆధ్వర్యంలో రెండురోజులపాటు జరిగిన ఆంధ్ర,తెలంగాణా రాష్ట్రస్థాయి సిఐఎస్‌సిఈ పాఠశాల్లో త్రోబాల్ పోటీలు ముగిసాయి.పోటీల్లో అండర్-14 విభాగంలో జాన్సన్ గ్రామర్ స్కూల్ (హైదరాబాద్) అండర్ 17లో శ్రీవేద (మదనపల్లి) అండర్ 19 టెంపని స్కూల్ (వైజాగ్) విజేతలుగా నిలిచారు.ముగింపు పోటీలకు సమాచార హక్కు రాష్ట్ర కమీషనర్ చావలి సునీల్ హాజరై విజేతలకు ట్రోఫి అందజేశారు.ఈ




సందర్భంగా చావలి సునీల్ మాట్లాడుతూ గెలుపోటములు క్రీడల్లో సహజమని అన్నారు.క్రీడా స్ఫూర్తిని ప్రదర్శించాలని సూచించారు.అంతర్జాతీయ పోటీల్లో మరిన్ని పతకాలు సాధించాలని ఆకాంక్షించారు.కార్యక్రమంలో ఫాదర్ ఆంథోని,ప్రిన్సిపాల్ సంతోష్,టోర్నమెంట్ ఆర్గనైజింగ్ సెక్రటరీ ఫాదర్ భరత్‌రెడ్డి,క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

## ఆస్తి పన్ను సవరణ చట్టం రద్దుచేయాలి

గుంటూరు కల్చరల్,జూలై 13,ప్రభాతవార్త : రాష్ట్రంలో ఆస్తిపన్ను ఏటా 15శాతం పెరుగుదలను తక్షణమే నిలిపివేయాలని,ఆస్తిపన్ను సవరణ చట్టం 44/2020ని రద్దుచేయాలని,ఆస్తిపన్ను చెల్లింపు దార్ల విస్తృత సమావేశం రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తిచేసింది.సమావేశంలో సిటి హౌస్ ఓనర్స్ అసోసియేషన్ కార్యదర్శి పి.ఎస్.మూర్తి మాట్లాడుతూ ప్రభుత్వం అద్దెవిలువ మీద ఆస్తి పన్ను లెకి ౖంచే విధానాన్ని రద్దుచేసి ఆస్తి కేపిటల్ విలువ మీద ఆస్తిపన్ను లెకి ౖంచేవిధానాన్ని ప్రవేశ




పెట్టిందని దీనికోసం మున్సిపల్ చట్టాలకు సవరణ చేస్తూ సవరణ చట్టం 44/2020ని తెచ్చిందన్నారు.ఈ జీవో ప్రకారం ఆస్తిపను ్న ఏటా 15శాతం కాంపౌండింగ్ రూపంలో పెంచుతున్నారన్నారు.అవగాహన సంస్థ కార్యదర్శి కొండా శివరామిరెడ్డి మాట్లాడుతూ గత ప్రభుత్వం జీవో ప్రకారం గత నాలుగేళ్ళలో 75శాతం ఇళ్ళపన్నులు పెరిగాయని చివరికి ఆస్తిని తండ్రి కొడుకు పేర గిఫ్ట్ రాసినా,గిఫ్ట్‌గా రాసిన తేదిన ఉన్న కాపిటల్ విలువ ప్రకారం ఇంటిపన్ను విధిస్తున్నారు.కార్యక్రమంలో కేశవరావు,కొండయ్య,తదితరులు ప్రసంగించారు.



శనివారం పిడుగురాళ్లలో కాలువల్లో పేరుకుపోయని వ్యర్థాలను తొలగిస్తున్న మంత్రినారాయణ (పిడుగురాళ్ల-ప్రభాతవార్త)

## బాపట్ల పురపాలక సంఘం అభివృద్ధికి కృషి చేస్తా: కమిషనర్ నిర్మల్‌కుమార్



బాపట్ల, జులై13, ప్రభాతవార్త:బాపట్ల పురపాలక సంఘం అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని మున్సిపల్ కమీషనర్ నిర్మల్ కుమార్ తెలిపారు. బాపట్ల మున్సిపల్ నూతన కమీషనర్‌గా శనివారం నిర్మల్ కుమార్ బాధ్యతలు చేపట్టారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాపట్ల శాసన సభ్యులు వేగేశన నరేంద్రవర్మ సహాయ సహాకారంతో బాపట్ల పురపాలక సంఘాన్ని పూర్తి స్థాయిలో అభివృద్ధి చేస్తానన్నారు.తాను బాపట్ల వాసినేనని బాపట్ల పట్టణంలో ని ప్రధాన సమస్యలపై తనకు కొంత అవగాహన ఉందన్నారు. వాటి పరిష్కారమే ధ్యేయంగా తాను పని చేస్తానన్నారు. బాపట్ల పట్టణంలో మంచినీరు సమస్య లేకుండా అందరికి సకాలంలో అందించెందుకు ప్రయత్నం చేస్తానన్నారు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలనుంచి నిదులు రాబట్టేందుకు ఎమ్మెల్యే,ఎంపి ల సహాకారంతో తీసుకువచ్చి పట్టణ అభివృద్ధి చేస్తానన్నారు. బాధ్యతలు చేపట్టిన కమీషనర్ నిర్మల్‌కుమార్‌ను మున్సిపల్ డీఈ శ్రీనివాసరావు,శానిటరీ ఇన్స్‌పెక్టర్ నజీర్,ఉదయ్,మున్సిపల్ ఉన్నత పాఠశాల ఎన్‌సిసీ అధికారి కత్తి శ్రీనివాసరావు,టిడిపి పట్టణ అద్యక్షులు గొలపల శ్రీనివాసరావు,శ్రీనివాసరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## మాజీసైనికుల సమస్యల పరిష్కారానికి అసోసియేషన్ కృషి

బాపట్ల,జులై13,ప్రభాతవార్త: ఈ నెల 26వ తేదిన కార్గిల్ విజయ్ దివాస్‌ను ఘణంగా నిర్వహించనున్నట్లు బాపట్ల జిల్లా మాజీ సైనిక సంక్షేమ సంఘం అధ్యక్షులు ఎంపిటీసి తాండ్ర సాంబశివరావు తెలిపారు. మాజి సైనికుల అసోసియేషన్ అద్వర్యంలో అసోషయేషన్ కార్యాలయంలో శనివారం అసోసియేషన్ సాధారణ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా తాండ్ర సాంబశివరావు మాట్లాడుతూ ఆసోసియేషనన సభ్యులు సభ్యత్వ రుసుము ను అందరూ బాధ్యతగా చెల్లించాలన్నారు. ఎస్బీఐ బ్యాంకు అధికారులతో అతి త్వరలో మాజిసైనికుల



కార్యాలయంలోనే సమావేశాన్ని ఏర్పాటు చేసి మాజి సైనికులకు బ్యాంకు తరుపున అందించుసేవలు గురించి సంపూర్ణంగామాజి సైనికులకు మరియు కుటుంబ సభ్యులకు తెలియజేయాలని తీర్మానించామన్నారు. బ్యాంకు అధికారులతో డిఎస్పీ అకౌంట్ మాజి సైనికులకు వర్తించు లోన్‌ల వివరాలు సేకరించి బ్యాంకు ల పరంగా ఉన్న మాజి సైనికుల సమస్యల పరిష్కారం కోసం కృషి చేయడంజరుగుతుందన్నారు. మాజి సైనికులు వ్యక్తిగతంగా ఎదుర్కోంటున్న పలు అంశాలపై చర్చించారు. ఈ కార్యక్రమంలో బాపట్ల అసోసియేషన్ ఉపాధ్యక్షులు పుట్టా అధిశేషారెడ్డి,సెక్రటరీ సయ్యద్ అఖీల్,ట్రెజరర్ పువ్వాడ యల్లమంద,ఉమ్మడి గుంటూరు జిల్లా కో ఆర్డినేటర్ కమిటి అద్యక్షులు సుంకరశేషగిరిరావు,సీనియర్ మాజి సైనికుల అబ్దుల్ రజాక్,ఏమినేని సురేంద్ర,మునిపల్లె శ్రీనివాసరావు,మర్రి వీరాస్వామి,డి.వెంకటేశ్వర్లు,ఎల్వి నరసింహారావు,పుసుపులేటి ప్రసాద్,మున్నం కోటేశ్వరరెడ్డి,రుక్షదరరావు,తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బిఎస్ఆర్ డెవలపర్స్ అధినేత గుండ్రెడ్డి శివ జన్మదిన వేడుకలు

బాపట్ల,జులై13,ప్రభాతవార్త:ప్రముఖ రియల్‌ఎస్టేట్ వ్యాపారి,జిఎస్ఆర్ కన్‌స్ట్రక్షన్ అధినేత,సర్పంచ్‌ల సం ఘం మాజి అద్యక్షులు గుండ్రెడ్డి శివ జన్మధిన వేడుకలు శనివారం అభిమానులు,నాయకుల మద్య అత్యంత వైభవంగా నిర్వహించారు. యువత,గుండ్రెడ్డి శివ యూత్ ఫోర్స్ సభ్యులు,అభిమానులు శివ చేత పట్టణంలోని పలు ప్రాంతాలల్లో కేట్‌లు కట్ చేయించి శుభాక్షాంక్షలు తెలిపారు. బాపట్ల





నియోజకవర్గంలోని అందరితో స్నేహాభాంతో మెలుగుతూ అపదలోఉన్నవారికి తానున్నానంటూ సేవ,సహాయకార్యక్రమాలను అందిస్తూ ప్రజల మన్నలను పొందిన వ్యక్తి శివ జన్మదిన వేడుకలను అభిమానులు పండుగ వాతావరణంలో జరుపుకున్నారు.పట్టణంలో ఆయన స్వగృహంలో ఆయన అభిమానులు ఆయనకు పులమాలలు,దుశ్శాలువాలతో కేక్ కట్ చేయించి జన్మధిన శుభాకాంక్షలు తెలిపారు.అదే విధంగా పట్టణంలో పలు కూడలిలో అరవపాలెం యువత అధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించారు.పట్టణంలోని చీల్‌రోడ్డులో ఆయన అభిమానులు భారీ కేక్ కట్ చేయించి పంచి పెట్టారు. అదే విదంగా టాక్సి స్టాండ్,కర్లపాలెం మండలంలో అబ్దుల్ కలాం ఫౌండేషన్ కార్యాలయంలో సర్పంచ్‌ల సంఘం మాజి మండలాద్యక్షులు శివ జన్మదినవేడుకలను నిర్వహించారు.భవిష్యత్‌లో వ్యాపార పరంగా రాజకీయ పరంగా ఉన్నత స్థానాలకు ఎదగాలని పలువురు అకాంక్షించారు,.

## ప్రభుత్వ,విశ్రాంత ఉద్యోగులకు మధ్యంతర భృతి ప్రకటించాలి

గుంటూరు విద్య,జూలై 13,ప్రభాతవార్త : గత ప్రభుత్వం ఉద్యోగ,ఉపాధ్యాయ,విశ్రాంత ఉద్యోగులకు రివర్స్ పిఆర్‌సి ఇచ్చి మోసం చేసిందని,1-7-2023నుంచి ఇవ్వాల్సిన పిఆర్‌సి ఇవ్వకుండా,ఇప్పటికి 13నెలలు నష్టపోయామని,కమీషన్ వేసి ఐఆర్ కూడా ప్రకటన చేయకుండా గత ప్రభుత్వం దగా చేసిందని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం గుంటూరు జిల్లా అధ్యక్షులు చాంద్‌బాషా విమర్శించారు.జిల్లా కార్యాలయంలో అసోసియేషన్ సమావేశం జరిగింది.ఈ సమావేశంలో చాంద్‌భాషా మాట్లాడుతూ ఉద్యోగ,ఉపాధ్యాయులు రాష్ట్ర పునిర్నిర్మాణంలో భాగస్వాములు కావాలని ఈ ఎన్డీఏ కూటమి ప్రభుత్వాన్ని తెచ్చుకున్నామని తెలిపారు.ది. 16.7.2024న జరిగే రాష్ట్ర క్యాబినేట్ భేటీలో ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్లకు సంబంధించిన మధ్యంతర భృతిపై ముఖ్యమంత్రి నారా చంద్రబాబు ప్రకటన చేయాలని కోరారు.చంద్రబాబు ఆధ్వర్యంలో నడుస్తున్న ఈ ప్రభుత్వం ఉద్యోగ,ఉపాధ్యాయ సంక్షేమ ప్రభుత్వంగా నిలవాలని కోరుకుంటున్నామని తెలిపారు.ఈ ప్రభుత్వం పట్ల ఉద్యోగులకు పూర్తి విశ్వాసం ఉందని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు చాంద్‌బాషా,జిల్లా కార్యదర్శి శివారెడ్డి, నగరశాఖ అధ్యక్షులు నాగేశ్వరరావు,జిల్లా ఉపాధ్యక్షులు రహిమాన్,కోశాధికారి పోతురాజు,మహిళా విభాగం సహా అధ్యక్షురాలు,హేమలత,మహిళా విభాగం ఆర్గనైజింగ్ కార్యదర్శి రమణ, మల్లేశ్వరీ,రోజా,షబానా తదితరులు పాల్గొన్నారు.




## ఒరిజినల్ డాక్యుమెంట్స్ పోయినవి

గుంటూరు జిల్లా తాడికొండ మండలం నిడుముక్కల గ్రామ పంచాయితీలో బాకీ నాగేశ్వరరావు .S/O.జాన్ హెన్రీ కి చెందిన డి.నెంబర్ 183/ఏ లో డోర్ నెంబర్ 2-11లో 78 గజాల స్థలం కలదు దీనికి సంబంధించిన డాక్యుమెంట్ నెంబర్ 681/2016 బ్యాంకు పనుల నిమిత్తం ద్విచక్రవాహనంపై జూన్ 27న తాడికొండ వెళ్ళి వస్తుండగా పోయినవి దొరికినవారు 90109 19411కి తెలుపగలరు.

# ఆగస్టు 1న 'శివం భజే'



ఇటీవల విడుదలైన ఫస్ట్ లుక్, టీజర్‌తో అందరి దృష్టిని ఆకర్షించిన గంగా ఎంటర్‌టైన్మెంట్స్ 'శివం భజే' చిత్రం ఆగస్టు 1న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్ రిలీజ్ అవ్వనున్నట్లు నిర్మాత మహేశ్వర్ రెడ్డి మూలి తెలిపారు. అప్సర్ దర్శకత్వంలో తెరకక్కనున్న ఈ న్యూఏజ్ డివైన్ సస్పెన్స్ థ్రిల్లర్ చిత్రంలో హీరో-హీరోయిన్లుగా అశ్విన్ బాబు, దిగంగనా సూర్యవంశీ నటించారు. బాలీవుడ్ నటుడు అర్బాజ్ ఖాన్, మురళీ శర్మ, తనికెళ్ల భరణి, సాయి ధీన, అయ్యప్ప శర్మ, హైపర్ ఆది, బ్రహ్మాజీ, తులసి, దేవి ప్రసాద్ వంటి నటులు ముఖ్యమైన పాత్రలు పోషించారు. ఈ సందర్భంగా చిత్ర నిర్మాత మహేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ, 'వైవిధ్యమైన కథతో, సాంకేతిక విలువలతో మా సంస్థ గంగా ఎంటర్‌టైన్‌మెంట్స్ నిర్మాణంలో ఆగస్టు 1న విడుదలవ్వనున్న చిత్రం శివం భజే. ఫస్ట్ లుక్‌కి, టీజర్‌కి అద్భుతమైన స్పందన రావడంతో చిత్ర విజయంపై మాకున్న విశ్వాసం మరింత పెరిగింది. మా హీరో అశ్విన్ బాబు, దర్శకుడు అప్సర్, అర్బాజ్ ఖాన్, సాయి ధీనా, హైపర్ ఆది, మురళీ శర్మ, బ్రహ్మాజీ, తులసి వంటి నటులు, ఇండస్ట్రీ మేటి సాంకేతిక నిపుణుల సహకారంతో మా మొదటి చిత్రం అనుకున్నట్లుగా రూపు దిద్దుకుంది. ప్రస్తుతం నిర్మాణాంతర కార్యక్రమాలు చివరి దశలో ఉండగా, ఆగస్టు 1న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల చేయడానికి సిద్ధమవుతున్నాం. శివస్మరణతో మొదలైన మా చిత్రానికి ఆయన ఆశీస్సులతో అద్భుత స్పందన లభించడం చాలా ఆనందంగా ఉంది. అన్ని వర్గాల ప్రేక్షకులకు కచ్చితంగా నచ్చుతుంది. ట్రైలర్, పాటల విడుదల గురించి వివరాలు త్వరలో వెల్లడిస్తాం' అని అన్నారు. దర్శకుడు అప్సర్ మాట్లాడుతూ ఆగస్టు 1న ప్రపంచవ్యాప్తంగా విడుదలవుతూ అన్ని వర్గాల, వయసుల ప్రేక్షకులని అలరించడానికి సిద్ధంగా ఉంది మా శివం భజే. టైటిల్, టీజర్‌తో అందరి దృష్టి ఆకర్షించిన మాచిత్రంపై అన్ని భాషల ప్రేక్షకులలో మంచి అంచనాలున్నాయి. మా హీరో అశ్విన్ బాబే. ఇతర నటీనటులు, సాంకేతిక నిపుణులు, నిర్మాత మహేశ్వర్ రెడ్డి పూర్తి సహకారంతో ఈ చిత్రం అద్భుతంగా రూపొందింది. మా పాటలు, ట్రైలర్ త్వరలో విడుదల చేస్తాం అన్నారు. హీరో అశ్విన్ బాబు మాట్లాడుతూ, మాశివం భజే టీజర్‌కి వచ్చిన అనూహ్య స్పందనకి మా అందరి విశ్వాసం అమాంతం పెరిగిపోయింది. దర్శకుడు అప్సర్ వైవిధ్యమైన కథకి తగ్గట్టుగా కావాల్సిన సాంకేతిక విలువలు, నిపుణులని ఖర్చుకి వెనకాడకుండా మా నిర్మాత మహేశ్వర్ రెడ్డి గారు సహకారం అందించడం, ప్రతి ఒక్కరు తమ కెరేర్ బెస్ట్ ఇవ్వడంతో ఈ చిత్రం మేము ఊహించిన దానికంటే అద్భుతంగా వచ్చింది అన్నారు. నటీనటులు: అశ్విన్ బాబు, అర్బాజ్ ఖాన్, దిగంగనా సూర్యవంశీ, హైపర్ ఆది, మురళీ శర్మ, సాయి ధీన, బ్రహ్మాజీ, తులసి, దేవి ప్రసాద్, అయ్యప్ప శర్మ, శకలక శంకర్, కాశీవిశ్వనాథ్, ఇనాయ సుల్తాన తదితరులు.

# 'కమిటీ కుర్రోళ్లు' నుంచి లిరికల్ సాంగ్

నిహారిక కొణిదెల సమర్పణలో పింక్ ఎలిఫెంట్ పిక్చర్స్ ఎల్ఎల్‌పి, శ్రీరాధా దామోదర్ స్టూడియోస్ బ్యానర్‌పై రూపొందిన 'కమిటీ కుర్రోళ్లు' సినిమాకు యదు వంశీ దర్శకుడు. పక్కా ప్లానింగ్‌తో మేకర్స్ అనుకున్నసమయాని కన్నా ముందే సినిమా షూటింగ్‌ను పూర్తి చేయడం ఇక్కడ విశేషం. ఇప్పటికే రిలీజ్ చేసిన టీజర్, సాంగ్స్‌కు మంచి రెస్పాన్స్ వచ్చింది. తాజాగా ఈ చిత్రం నుంచి జాతర పాటను రిలీజ్ చేశారు. సందడి సందడి అంటూ సాగే ఈ పాటను సింహాచలం మన్నెల రచించగా, అనుదీప్ దేవ్, రేణూ కుమార్, శ్రీనివాస్ దరిమిశెట్టి ఆలపించారు. అనుదీప్ దేవ్ మంచి ఊపునిచ్చే బాణీని అందించారు. ఈ లిరికల్ విడియోలోని విజువల్స్, జాతర సన్నివేశాలు, కుర్రాళ్ల ధూంధాం స్టెప్పులు బాగున్నాయి. రాజు ఎదురోలు ఈ చిత్రానికి సినిమాటోగ్రఫీ అందిస్తున్నారు. అన్వర్ అలీ ఎడిటర్‌గా పనిచేశారు. ఈ చిత్రానికి సుభాష్ చీర్ల, కొండల రావు అడ్డగళ్ల సంభాషణలు రాశారు. ఆగస్టులో ఈ చిత్రాన్ని విడుదల చేసేందుకు మేకర్లు ప్లాన్‌చేస్తున్నారు. నటీనటులు: సందీప్ సరోజ్, యశ్వంత్ పెండ్యాల, ఈశ్వర్ రాచిరాజు, త్రినాథ్ వర్మ, ప్రసాద్ బెహరా, మణికంఠ పరసు, లోకేష్ కుమార్ పరిమి, శ్యామ్ కళ్యాణ్, రఘువరన్, శివకుమార్ మట్ట, అక్షయ్ శ్రీనివాస్, రాధ్య, తేజస్వి రావు, టీనా శ్రావ్య, విషిక, ముఖ్యపాత్రల్లో సాయి కుమార్, గోపరాజు రమణ, బలగం జయరాం, శ్రీ లక్ష్మి, కంచెరపాలెం కిషోర్, కిట్టయ్య, రమణ భార్గవ్, జబర్దస్త్ సత్తిపండు తదితరులు. సమర్పణ: నిహారిక కొణిదెల, బ్యానర్స్- పింక్ ఎలిఫెంట్ పిక్చర్స్ ఎల్.ఎల్.పి, శ్రీరాధా దామోదర్ స్టూడియోస్, నిర్మాతలు: పద్మజ కొణిదెల, జయలక్ష్మి అడపాక, రచన, దర్శకత్వం: యదు వంశీ, సినిమాటోగ్రఫీ: రాజు ఎదురోలు, మ్యూజిక్ డైరెక్టర్: అనుదీప్ దేవ్, ప్రొడక్షన్ డిజైనర్: ప్రణయ్ నైని, ఎడిటర్: అన్వర్ అలీ, డైలాగ్స్: వెంకట సుభాష్ చీర్ల, కొండల రావు అడ్డగళ్ల, ఫైట్స్: విజయ్, నృత్యం: జె.డి మాస్టర్, ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్: మన్యం రమేష్, సౌండ్ డిజైనర్: సాయి మణిదర్ రెడ్డి తదితరులు.



# 'కార్యకర్త' టైటిల్ పోస్టర్ లాంచ్

మోక్షజ్ఞ సమర్పణలో నక్షత్ర మీడియా అసోసియేషన్స్‌లో జిఎంఆర్ ప్రొడక్షన్ వారి 'కార్యకర్త' అనే పొలిటికల్ మూవీ సిరీస్ యొక్క టైటిల్ అనౌన్స్‌మెంట్ పోస్టర్ లాంచ్ కార్యక్రమం మాదాపూర్‌లో జరిగింది. ఈ కార్యక్రమానికి నాతో



నేను డైరెక్టర్ జబర్దస్త్ శాంతి కుమార్ విచ్చేశారు. ఈ చిత్రంలో ఆదిత్య ఓం ముఖ్య పాత్రలో నటిస్తుండగా, శ్రీనివాస రెడ్డి టైటిల్ రోల్ చేస్తున్నాడు. మిగతా పాత్రల్లో శిరీష, విజయ, సుమన్ శెట్టి, శాంతికుమార్, షానీ, నారి సర్కార్, మధు నటిస్తున్నారు. ఈ పొలిటికల్ మూవీ సిరీస్‌కు జి.శ్రీనివాస్ కథను అందిస్తుండగా రాఘవ తిరువాయిపాటి స్క్రీన్‌ప్లే దర్శకత్వం వహిస్తున్నారు.

# మల్వీ మల్హోత్రా స్పెషల్ పాట 'షాబానో' రిలీజ్!



ఆదు ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్‌పై హీరోయిన్ మాల్వీ మల్హోత్రా నర్తించిన స్పెషల్ సాంగ్ 'షాబానో' డివో మ్యూజిక్ ద్వారా విడుదల అయింది. గౌతమ్ చవాన్ నిర్మాతగా భాస్కర్ బంటుపల్లి దర్శకత్వంలో రూపొందిన ఈ సాంగ్‌కు ఎస్ మాస్టర్ డ్యాన్స్ కంపోజ్ చేశారు. సాంగ్ విడుదలైన తర్వాత యువత నుంచి మంచి రెస్పాన్స్ లభిస్తోంది. సోషల్ మీడియాలో సాంగ్ వైరల్ అవ్వడమే కాకుండా యంగ్ స్టర్స్ రీల్స్ చేస్తూ ఉండడం విశేషం. అద్భుతమైన లొకేషన్స్‌లో చిత్రీకరించిన ఈ సాంగ్ మెలోడిగా క్యాచీ లిరిక్స్‌లో ఆకట్టుకుంటుంది. టాలెంటెడ్ సింగర్ సాకేత్ కోమండూరి ఈ సాంగ్‌కు తనదైన శైలిలో సంగీతం అందించారు. ఎ.డి.మార్గల్ సినిమాటోగ్రఫీ అందించిన ఈ సాంగ్‌కు శ్రీకాంత్ పట్నాయక్ ఆర్ ఎడిటర్ అలాగే ఆర్.మురళీమోహన్ ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్, ఆర్.చంద్రమోహన్ ఈ సినిమాకు లైన్ ప్రొడ్యూసర్. షాబానో సాంగ్ తెలుగుతో పాటు హిందీ, తమిళ్, కన్నడ భాషల్లో ఒకేసారి విడుదల అయింది. అన్ని భాషల్లో ఈ సాంగ్‌ను సోనీ కోమండూరి పాడడం జరిగింది. సోని కోమండూరి బాహుబలి సినిమాలో హంసనావ పాట పాడడం విశేషం.

# 'ది గోట్' ఫస్ట్ సింగిల్ రిలీజ్



దళపతి విజయ్, వెంకట్ ప్రభుల మోస్ట్ ఎవైటెడ్ పాన్ ఇండియా మూవీ ది గోట్ (ది గ్రేటెస్ట్ ఆఫ్ ఆల్ టైమ్) ఫస్ట్ సింగిల్ రిలీజ్ అయింది. యువన్ శంకర్ రాజా కంపోజ్ చేసిన ఈ పాటకు యువన్ శంకర్ రాజా, నకాష్ అజీజ్ వారి ఎనర్జిటిక్ వోకల్స్‌తో ఎనర్జీని యాడ్ చేశారు. రామజోగయ్య శాస్త్రి రాసిన లిరిక్స్ ఆకట్టుకున్నాయి. ఈ సాంగ్ పవర్ ఫుల్ ఎనర్జీతో డ్యాన్స్ అంథమ్. ట్రాక్ స్పార్క్లింగ్ ఎట్మాస్ఫియర్‌ని క్రియేట్ చేసి లిజనర్స్‌కి ఫుట్ ట్యాపింగ్ నంబర్‌గా అలరించింది. ఛాంపియన్ షిప్‌ని సెలబ్రేట్ చేసుకునే సాంగ్ ఇది, సినిమా సెంట్రల్ థీమ్‌ని రిజనేట్ చేస్తోంది. లిరికల్ విడియోలో ప్రభు దేవా, ప్రశాంత్, అజ్మల్ అమీర్‌లతో కలిసి విజయ్ డ్యాన్స్ అదరగొట్టారు. రాజు సుందరం మాస్టర్ కొరియోగ్రఫీ చేశారు. కంప్లీట్ విజువల్స్‌తో పాటను చూపినప్పుడు మరింత ఇంపాక్ట్‌గా ఉండబోతోంది. విజయ్ ద్విపాత్రాభినయం చేస్తున్న ఈ చిత్రంలో ప్రశాంత్, ప్రభు దేవా, మోహన్, జయరామ్, స్నేహ, లైలా, అజ్మల్ అమీర్, మీనాక్షి చౌదరి, వైభవ్, యోగి బాబు, ప్రేమి అమరెన్, యుగేంద్రన్ వాసుదేవన్, అఖిలన్ కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ఎజిఎస్ ఎంటర్‌టైన్‌మెంట్ ప్రైవేట్ లిమిటెడ్‌పై కల్పాతి ఎస్ అఘోరమ్, కల్పాతి ఎస్ గణేష్, కల్పాతి ఎస్ సురేష్ నిర్మిస్తున్న ఈ చిత్రానికి సిద్ధార్థ నుని సినిమాటోగ్రఫీ అందించారు. పాన్ ఇండియా ప్రొడక్షన్ హౌస్ మైత్రీ మూవీ మేకర్స్ ఈ పాన్ ఇండియా మూవీ తెలుగు వెర్షన్‌ను గ్రాండ్‌గా విడుదల చేయనుంది.




# 'సర్దార్ 2' షూటింగ్ షురూ


హీరో కార్తీ సర్దార్ సినిమా తమిళం, తెలుగు భాషల్లో బంపర్ హిట్ అయ్యింది. సర్దార్ థియేటర్స్‌లో విడుదలైన కొద్ది రోజుల తర్వాత మేకర్స్ సినిమా పార్ట్ 2ని అఫీషియల్‌గా అనౌన్స్ చేశారు. సర్దార్ 2కి సంబంధించిన పూజా కార్యక్రమాలు ఇటీవల జరిగాయి. ఈ సినిమా షూటింగ్ 2024 జులై 15న చెన్నైలో భారీ సెట్స్‌లో ప్రారంభం కానుంది. ప్రీక్వెల్‌కి దర్శకత్వం వహించిన పిఎస్ మిత్రన్ సర్దార్ 2కి దర్శకత్వం వహించనున్నారు. ప్రిన్స్ పిక్చర్స్ నిర్మించనుంది. సర్దార్ ఎండింగ్‌లో నెక్స్ట్ మిషన్ కంబోడియాలో జరగబోతోందని రివిల్ అయ్యింది. సర్దార్ 2 భారీ బడ్జెట్‌తో హ్యూజ్ స్కేల్‌లో తెరకెక్కనుంది. టాప్ టెక్నిషియన్స్ ఈ సనిమాకి పని చేస్తున్నారు. సర్దార్ 2 చిత్రానికి యువన్ శంకర్ రాజా సంగీతం అందించనున్నారు. జార్జ్ సి విలియమ్స్ ఫోటోగ్రఫీ డైరెక్టర్, దిలీప్ సుబ్బరాయన్ స్టంట్ డైరెక్టర్. రాజీవ్ నంబియార్ ప్రొడక్షన్ డిజైనర్. విజయ్ వేలుకుట్టి ఎడిటర్, ఎపి పాల్ పాండి ప్రొడక్షన్ ఎగ్జిక్యూటివ్, ఎ.వెంకటేష్ సహ నిర్మాతగా, ఎస్.లక్ష్మణ్‌కుమార్ నిర్మాతగా వ్యవహరిస్తున్నారు. తారాగణం: కార్తీ, సంకేతిక సిబ్బంది: దర్శకత్వం: పిఎస్ మిత్రన్, నిర్మాత: ఎస్ లక్ష్మణ్ కుమార్,



బ్యానర్: ప్రిన్స్ పిక్చర్స్, సహ నిర్మాత: ఎ.వెంకటేష్, సంగీతం: యువన్ శంకర్ రాజా డివోపి: జార్జ్ సి విలియమ్స్, ఎడిటర్: విజయ్ వేలు కుట్టి, ప్రొడక్షన్ డిజైనర్: రాజీవ నంబి యార్, స్టంట్స్: దిలీప్ సుబ్బ రాయన్, ప్రొడక్షన్ ఎగ్జిక్యూటివ్: ఎపిపాల్ పాండి.

# 'డార్లింగ్' నుంచి 'సున్ చలియా'

రొమాంటిక్, ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ జానర్‌లలోకి వచ్చే సినిమాలు ఆడియన్స్ ఎక్స్‌పీరియన్స్‌ను బూస్ట్ చేయడానికి చార్ట్‌బస్టర్ ఆల్బమ్‌లు అవసరం. ఈ జానర్ చిత్రాలు ఇంపాక్ట్ క్రియేట్ చేయడంలో మ్యూజిక్ కీలక పాత్ర పోషిస్తుంది. 'డార్లింగ్' సినిమా విడుదలకు ముందే మ్యూజికల్ హిట్‌గా మారింది. ప్రైమ్‌షో ఎంటర్‌టైన్‌మెంట్ కె.నిరంజన్ రెడ్డి, శ్రీమతి చైతన్య నిర్మించిన ఈ చిత్రానికి అశ్విన్ రామ్ దర్శకత్వం వహిస్తున్నారు. ఈ సినిమాలోని మొదటి రెండు పాటలు సూపర్ డూపర్ హిట్ అయ్యాయి. మేకర్స్ థర్డ్ సింగిల్ సున్ చలియాను రిలీజ్ చేశారు. మొదటి రెండు పాటలు ప్రియదర్శి, నభా నటేష్‌ల సోలో నంబర్‌లు కాగా, మూడవ పాట ఇద్దరూ కలిసి ఆలపించిన డ్యూయెట్. వివేక్ సాగర్ ఈ పాటని ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న లవ్ సాంగ్ ఆఫ్ ది ఇయర్‌గా బ్యూటీఫుల్‌గా కంపోజ్ చేశారు. అద్భుతమైన ఆర్కెస్ట్రేషన్‌తో ఈ పాట మెస్మరైజ్ చేస్తోంది. వివేక్ మ్యూజిక్ సాంగ్ మూడ్‌కి పర్ఫెక్ట్. కాసర్ల శ్యామ్ లిరిక్స్ లవ్లీగా ఉండగా, అనురాగ్ కులకర్ణి వోకల్స్ ఎక్స్‌ప్రెసివ్‌గా ఉన్నాయి. ఈ పాట లీడ్ పెయిర్ ప్రియదర్శి, నభా నటేష్‌ల లవ్లీ జర్నీని అద్భుతంగా ప్రజెంట్ చేస్తోంది. ఈ పాటలో వీరిద్దరూ స్పార్క్లింగ్ కెమిస్ట్రీని షేర్ చేసుకున్నారు. ఈ పాట ఇన్‌స్టంట్ ఇంప్రెషన్‌ని క్రియేట్ చేస్తోంది. థియేట్రికల్ రిలీజ్‌కి ముందే ఇది చాలా పాపులర్ అవుతుంది. ఈ చిత్రానికి హేమంత్ డైలాగ్స్ రాస్తుండగా, లవ్ టుడే ఫేం ప్రదీప్ ఇ రాఘవ్ ఎడిట్ చేస్తున్నారు. గాంధీ ప్రొడక్షన్ డిజైనర్. డార్లింగ్ మూవీ జులై 19న ప్రపంచ వ్యాప్తంగా విడుదల కానుంది. నటీనటులు: ప్రియదర్శి, నభా నటేష్, బ్రహ్మానందం, విష్ణు, కృష్ణ తేజ్, అనన్య నాగళ్ల తదితరులు. సాంకేతిక సిబ్బంది: రచన-దర్శకత్వం: అశ్విన్ రామ్, నిర్మాతలు: కె.నిరంజన్ రెడ్డి, శ్రీమతి చైతన్య, బ్యానర్: ప్రైమ్‌షో ఎంటర్‌టైన్‌మెంట్, సంగీతం: వివేక్ సాగర్, డివోపి: నరేష్ రామదురై, ఎడిటర్: ప్రదీప్ ఇ రాఘవ, డైలాగ్స్: హేమంత్, ప్రొడక్షన్ డిజైనర్: గాంధీ, పబ్లిసిటీ డిజైనర్: అనంత్ కంచర్ల, క్రియేటివ్ ప్రొడ్యూసర్: సీతారామ్ వై, లిరిక్స్: కాసర్ల శ్యామ్.



# పవర్ ఫుల్ రోల్‌లో 'ఆర్‌సి 16'

ఆర్ఆర్ఆర్ గ్లోబల్ సక్సెస్ గ్లోబల్ స్టార్ రామ్‌చరణ్‌కు ప్రపంచవ్యాప్తంగా ఫేమ్ తెచ్చింది. ఉప్పెనతో బ్లాక్ బస్టర్ డెబ్యూ చేసిన సెన్సేషనల్ బుచ్చిబాబు సానాతో కలిసి తన 16వ సినిమా చేయనున్నారు రామ్‌చరణ్. పాన్ ఇండియా ప్రొడక్షన్ హౌస్ మైత్రి మూవీ మేకర్స్, సుకుమార్ రైటింగ్స్ సగర్వ సమర్పణలో వృద్ధి సినిమాస్ బ్యానర్‌పై మెగా బడ్జెట్, హై-క్లాస్ ప్రొడక్షన్, టెక్నికల్ వాల్యూస్‌తో రూపొందే ఈ మోస్ట్ ఎవెయిటింగ్ ప్రాజెక్ట్ ఆర్‌సి 16తో వెంకట సతీష్ కిలారు గ్రాండ్‌గా ఫిల్మ్ ప్రొడక్షన్‌లోకి ఎంట్రీ ఇస్తున్నారు. ఈ క్రేజీ పాన్ ఇండియా ప్రాజెక్ట్‌లో వివిధ భాషలకు చెందిన పలువురు ప్రముఖ నటీనటులు కనిపించనున్నారు. తాజాగా టీమ్ ఆర్16 తెలుగు సినిమాకి కరుణాడ చక్రవర్తి శివ రాజ్ కుమార్ ఎరైవల్‌ని సెలబ్రేట్‌చేసుకుంటుంది. కన్నడ సూపర్ స్టార్ ఈ చిత్రంలో వెరీ పవర్‌ఫుల్ రోల్ పోషించడానికి సైన్ చేశారు. ఈ న్యూస్‌ని శివ రాజ్‌కుమార్ పుట్టిన రోజు ప్రత్యేకత సందర్భంగా అనౌన్స్ చేశారు. ఈ న్యూస్‌తో ఇద్దరు స్టార్స్ అభిమానులు ఆనందంగా ఉన్నారు. ఇద్దరు సూపర్ స్టార్‌లను కలిసి తెరపై చూసేందుకు ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. రామ్ చరణ్ సరసన జాన్వీ కపూర్ హీరోయిన్‌గా కనిపించనున్న ఈ మ్యాసీవ్ మూవీకి అకాడమీ-అవార్డ్-విన్నింగ్ కంపోజర్ ఎఆర్ రెహమాన్ సంగీతం అందిస్తున్నారు. ఆర్ రత్నవేలు డివోపి కాగా, అవినాష్ కొల్లా ప్రొడక్షన్ డిజైనర్. ఈ చిత్రానికి సంబంధించిన ఇతర నటీనటులు, సాంకేతిక నిపుణులవివరాలు మేకర్స్ త్వరలో తెలియచేస్తారు. నటీనటులు: రామ్ చరణ్, జాన్వీ కపూర్, శివరాజ్ కుమార్, సాంకేతిక సిబ్బంది: రచన, దర్శకత్వం: బుచ్చిబాబు సాన, సమర్పణ: మైత్రి మూవీ మేకర్స్, సుకుమార్ రైటింగ్స్, బ్యానర్: వృద్ధి సినిమాస్, నిర్మాత: వెంకట సతీష్ కిలారు, సంగీతం: ఎఆర్ రెహమాన్, డివోపి: ఆర్ రత్నవేలు, ప్రొడక్షన్ డిజైన్: అవినాష్ కొల్లా, మార్కెటింగ్: ఫస్ట్ షో.



# లెఫ్టినెంట్ గవర్నర్‌కు మరిన్ని అధికారాలు

## జమ్ముకాశ్మీర్ పునర్వ్యవస్థీకరణ చట్టానికి సవరణలు

**న్యూఢిల్లీ,జులై 13:** జమ్ముకాశ్మీర్ పునర్వ్యవస్థీకరణ చట్టానికి కేంద్ర హోంశాఖ సవరణలు తెచ్చింది. కొత్త సవరణలతో లెఫ్టినెంట్ గవర్నర్‌కు మరిన్ని అధికారాలు దఖలుపడతాయి. రాష్ట్రపతి ద్రౌపదిముర్ము ఈ సవరణలకు తన ఆమోదం తెలిపారు. జమ్ముకాశ్మీర్ పునర్వ్యవస్థీకరణ చట్టం సెక్షన్ 55 (34 ఆఫ్ 2019) ప్రకారం గవర్నర్‌కు కొన్ని ప్రత్యేక అధికారాలు ఇచ్చారు. ఈసవరణలకు ఎలాంటి ప్రభుత్వ శాఖల ఆమోదం అవసరం లేదని, ఆర్థికశాఖ, పోలీస్, పబ్లిక్ ఆర్డర్ ఆలిండియా సర్వీస్, అవినీతి నిరోధక శాఖలు వంటివి ఇకపై లెఫ్టినెంట్ గవర్నర్ విచక్షణతోనే పనిచేయాల్సి ఉంటుంది. అలాగే అడ్వకేట్ జనరల్, ఇతర న్యాయాధికారులను నియమించేందుకు అడ్వకేట్ జనరల్‌కు కోర్టు వ్యవహారాల్లో సహకరించేందుకుగాను కొన్ని నియామకాలకు ఈ చట్టం సవరణలు తెచ్చింది. చీఫ్ సెక్రటరీ ద్వారా లెఫ్టినెంట్ గవర్నర్‌కువెళ్లే ప్రతి ఫైలు ఇకపై ఎల్జీ అనుమతితోనే అమలుకువస్తుంది. అలాగే రూల్42బి ప్రకారం ఇక ఏవిధమైన ప్రాసిక్యూషన్ అయినా సరే ప్రధాన కార్యదర్శి ద్వారా లెఫ్టినెంట్ గవర్నర్‌కు వచ్చిన తర్వాత ఎల్జీ ఆమోదంతోనే నిర్వహిస్తారు. జైళ్లు, డైరెక్టర్‌ఆఫ్ ప్రాసిక్యూషన్, ఫోరెన్సిక్ సైన్స్ లేబొరేటరీ వ్యవహారాలు పాలనా కార్యదర్శి ఎల్జీకి నివేదిస్తారు. ఇక అడ్మినిస్ట్రేటివ్ కార్యదర్శులు ఆలిండియా సర్వీస్ అధికారుల నియామకాలు బదలీలు అన్నీ కూడా ప్రతిపాదనలు లెఫ్టినెంట్ గవర్నర్‌ద్వారానే జరుగుతాయి. ఇక ఇతరత్రా 2020 ఆగస్టు 27వ తేదీ గెజిట్‌లో ప్రచురించిన నియమనిబంధనలు అన్నీ యధాతథంగా అమలవుతాయని, ఆ తర్వాత 2024 ఫిబ్రవరి 28వ తేదీ తెచ్చిన సవరణలు కూడా లెఫ్టినెంట్ గవర్నర్ పరిధిలోనే అమలవుతాయని హోంశాఖ తెలిపింది.



# స్వపక్షం వద్దంటున్నా బైడెన్‌కు విదేశీ నేతల మద్దతు

**వాషింగ్టన్, జులై 13:** అమెరికా అధ్యక్షరేసులో ఉన్న డెమొక్రాట్ అభ్యర్థి ప్రస్తుత అధ్యక్షుడు జోబైడెన్ వయసు ఎన్నికల్లో ఇపుడు కీలకంగా నిలిచింది. ఆయన దిగిపోవడమే మేలని స్వపక్షం నేతలే డిమాండ్ చేస్తుండటం గమనార్హం. ఈనేపథ్యంలో బైడెన్‌కు ప్రపంచ నేతలనుంచి మద్దతు లభించింది. మూడురోజులపాటు జరిగిన నాటో దేశాధినేతల సదస్సులో వారు ఆయన్ను గమనించారు. రేసు నుంచి బైడెన్ వైదొలగాలంటూ వస్తున్న విమర్శలపై బ్రిటన్ కొత్తప్రధాని కీర్ స్టార్మర్ మాట్లాడుతూ తమ అధ్యక్షుడుగా ఎవరు ఉండాలో అమెరికా ప్రజలు నిర్ణయించుకోవాలని, చర్చల సమయంలో ఆయన మంచి ఫామ్‌లో కనిపించారన్నారు. డిన్నర్‌లో భాగంగా బైడెన్‌తో చాలాసేపు మాట్లాడాను. బాధ్యతాయుతమైన అధ్యక్షుడిని చూసానని ఆయనకు తెలిసిన అంశాలపై మంచి స్పష్టతతో ఉన్నారన్నారు. కొన్నిసార్లు పొరపాట్లు జరుగుతుంటాయని, అలా నాక్కూడా జరిగాయన్నారు. భవిష్యత్తులో కూడా అలా జరగవచ్చని ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మాక్రాన్ అన్నారు. జర్మనీ అధ్యక్షుడు ఒలాఫ్ షూల్జ్ కూడా అదే తరహాలో స్పందించారు. మీరు ఒక వ్యక్తిని తదేకంగా గమనిస్తే ఆ పొరపాట్లు ఎక్కువ కనిపిసానతయని ఆయన అవేమీ పెద్దవిషయాలు కాదన్నారు. ప్రత్యర్థి డొనాల్డ్‌ట్రంప్‌తో జరిగిన టివి చర్చలో తడబడిన బైడెన్ వాషింగ్టన్‌లో జరిగిన నాటో శిఖరాగ్ర సదస్సు సందర్భంగా కూడా తన పొరపాట్లు కొనసాగించారు. ఉపాధ్యక్షురాలు కమలా హ్యారిస్ అనబోయి ట్రంప్ అన్నారు. అలాగే ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీని మిస్టర్‌ప్రెసిడెంట్ పుతిన్ అంటూ పరిచయం చేసారు. 81 ఏళ్ల వయసులో బైడెన్ మానసిక సామర్థ్యం సన్నగిల్లుతోందని విమర్శలు వస్తున్న వేళ ఈ పరిణామాలు చోటుచేసు కున్నా యి.తాను రేసునుంచి వైదొలగనని ట్రంప్ ప్రమాదకర ముప్పు అని తాజా ఎన్నికల ర్యాలీలో అమెరికన్ పౌరులకు బైడెన్ హితబోధలు చేసారు.




# జమ్ముకాశ్మీర్ మాజీ సిఎంల గృహనిర్బంధం



**శ్రీనగర్, జులై13:** జమ్ముకాశ్మీర్ మాజీ ముఖ్యమంత్రి పిడిపి అధినేత్రి మెహబూబా ముఫ్తీని గృహనిర్బంధం చేసినట్లు ఆమె ఆరోపించారు. కాశ్మీర్ అమరవీరుల దినోత్సవం సందర్భంగా మజార్ ఏ షుహదాను సందర్శించకుండా తనను అడ్డుకునేందుకే ఈ గృహనిర్బంధం అని ఆమె ఆరోపించారు. మజార్ ఏషుహదాను సందర్శించకుండా హౌస్ అరెస్టుచేసారని, మరోసారి మా ఇంటి గేటుకు తాళాలు వేసారన్నారు. కశ్మీర్ ప్రజల స్ఫూర్తిని అణిచివేయలేరనడానికి అమరవీరుల త్యాగాలే నిదర్శనమన్నారు. వారికి నివాళులర్పించడాన్ని నేరంగా పరిగణిస్తున్నారన్నారు. ఈచర్యల ద్వారా మన హక్కులు గౌరవాన్ని కాపాడుకునేందుకు పోరాటం చేయాలనే మా సంకల్పాన్ని మరింత బలపరుస్తాయని సోషల్‌మీడియాలో ముఫ్తీ పోస్టు చేసారు. తాళం వేసి ఉన్న తన ఇంటి గేటు ఫోటోను కూడా ఆమె పోస్టుచేసారు. మరోవైపు మాజీ సీఎం నేషనల్ కాన్ఫరెన్స్ ఉపాధ్యక్షుడు ఒమర్ అబ్దుల్లాకూడా గృహనిర్బంధంలో ఉన్నట్లు తెలుస్తోంది. అమరవీరులకు నివాళులర్పించేందుకు వీలు కల్పించకుండా అడ్డుకుంటున్న పోలీసుల తీరుపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేసారు. 1931లో మహారాజు నిరంకుశత్వానికి వ్యతిరేకంగా పోరాడిన 22 మంది నిరసనకారులు నాటి సైన్యం చేతిలోప్రాణాలు కోల్పోయారు. వారి త్యాగాలకు గుర్తుగా కాశ్మీర్‌లో మజార్ ఏ షుహదానున ఏర్పాటుచేసారు. ఈనెల 13న అమరవీరుల దినోత్సవం సందర్భంగా ఈ పరిణామం చోటుచేసుకుంది.



## ఎయిమ్స్‌నుంచి రాజ్‌నాథ్ సింగ్ డిశ్చార్జి

**న్యూఢిల్లీ, జులై 13:** రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్‌ను ఎయిమ్స్ వైద్యులు శనివారం డిశ్చార్జి చేసారు. రెండురోజులక్రితమే ఆయనకు వెన్నునొప్పి అధికం అయిందన్న సమస్యతో ఎయిమ్స్‌లో చేరారు. ఎయిమ్స్ మీడియాసెల్ ఇన్‌ఛార్జి డా.రిమా దాదా మాట్లాడుతూ రాజ్ నాథ్‌సింగ్‌కు వచ్చిన వెన్నునొప్పిపై సుదీర్ఘ పరిశీలన పరీక్షలు చేసారని, అనంతరం ఇంటి వద్దనుంచే మందులు వాడవచ్చని తేల్చారన్నారు. మంత్రిని శనివారం మధ్యాహ్నం రెండుగంటలకు డిశ్చార్జి చేసినట్లు తెలిపారు. రక్షణమంత్రిని పాత ప్రైవేటు వార్డులో న్యూరోసర్జరీ విభాగంకిందకు వచ్చే వార్డులో రెండురోజుల క్రితం చేర్చారు. అప్పటి నుంచి ఆయన్ను ఆసుపత్రిలోనే ఉంచి చికిత్సలు జరుపుతున్నారు.

# పాక్ సుప్రీంకోర్టులో ఇమ్రాన్‌ఖాన్‌కు భారీ విజయం

## ఆయన పార్టీకి రిజర్వుడు సీట్ల అర్హత ఉందని ధర్మాసనం తీర్పు

**ఇస్లామాబాద్, జులై 13:** జైలులో ఉన్న పాకిస్థాన్ మాజీ ప్రధాని ఇమ్రాన్‌ఖాన్‌కు సుప్రీంకోర్టులో భారీ విజయం లభించింది. రిజర్వుడు సీట్లకు ఆయన పార్టీ.. పాకిస్థాన్ తెహ్రీకే ఇన్సాఫ్ (పిటిఐ) అర్హురాలని శుక్రవారం ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ కాజీ ఫైజ్ ఈసా నేతృత్వంలోని 13 మంది సభ్యుల ధర్మాసనం తీర్పు వెలువరించింది. పార్లమెంటు, ప్రొవిన్షియల్ అసెంబ్లీల్లో ఇమ్రాన్ పార్టీకి రిజర్వుడు సీట్లు కేటాయించకూడదంటూ పాకిస్థాన్ ఎన్నికల కమిషన్ (ఇసిపి) తీసుకున్న నిర్ణయాన్ని తప్పుపట్టింది. రాజ్యాంగ విరుద్ధమని పేర్కొంది. సున్నీ ఇత్తిహాద్ కౌన్సిల్ (ఎస్ఐసి) వేసిన పిటిషన్‌కు అనుకూలంగా తీర్పు ఇచ్చింది. ఫిబ్రవరి 8న జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో పార్టీ గుర్తు బ్యాట్‌పై ఇసిపి నిషేధం విధించడంతో ఎన్నికల్లో పోటీ చేసే అర్హతను పిటిఐ కోల్పోయింది. దీంతో ఇమ్రాన్ మద్దతుదారులు స్వతంత్రులుగా పోటీ చేసి నెగ్గారు. అనంతరం ఎస్ఐసి పార్టీలోకి చేరి కూటమిగా ఏర్పడ్డారు. అయితే పార్లమెంట్, ప్రొవిన్షియల్ అసెంబ్లీల్లో దామాషా పద్ధతిలో పార్టీలకు విధిగా ఇవ్వాల్సిన రిజర్వుడు సీట్లను ఎస్ఐసికి కేటాయించలేదు ఇందుకు ఎస్ఐసి అర్హత లేదని ఇసిపి ఉత్తర్వులు జారీ చేసింది. ఇప్పుడు సుప్రీం తీర్పుతో ఇక భారీ సంఖ్యలో ఇమ్రాన్ మద్దతుదారులు రిజర్వుడు సీట్ల ద్వారా పార్లమెంటు, ప్రొవిన్షియల్ అసెంబ్లీల్లోకి అడుగుపెడతారు. ఇది ప్రధాని షెహబాద్ షరీఫ్ నేతృత్వంలోని సంకీర్ణ కూటమికి పెద్ద ఎదురుదెబ్బే.



# హమాస్‌ను ఉగ్రసంస్థగా ప్రకటించిన అర్జెంటీనా

**బ్యూనస్‌ఏయిర్స్, జులై 13:** అర్జెంటీనా తాజాగా హమాస్‌ను ఉగ్రవాద సంస్థగా ప్రకటించడంతోపాటు దాని ఆర్థిక మూలాలను జప్తు చేయాలని అధికారులను ఆదేశించింది. అమెరికా, ఇజ్రాయెల్‌తో తమ దేశ సంబంధాలను బలోపేతం చేసే దిశగా యోచిస్తున్న అర్జెంటీనా అధ్యక్షుడు జేవియర్ మెయిలీ ఈ విధమైన ప్రకటన చేశారు. గత అక్టోబరు 7న ఇజ్రాయెల్‌లో పాలస్తీనా గ్రూపు జరిపిన దాడిని అర్జెంటీనా ఖండించింది. ఇజ్రాయెల్ 76 యేళ్ల చరిత్రలో ఈ దాడి మాయని మచ్చగా మిగిలిపోతుంది. అర్జెంటీనా దేశంలోని యూదులు ఉంటున్న ప్రాంతాపై హమాస్ ఉగ్రదాడులు చేసిందని, ఈ సంస్థకు ఇరాన్‌తో సన్నిహిత సంబంధాలున్నాయని అర్జెంటీనా ఆరోపించింది. ఇదిలా ఉండగా ఇజ్రాయెల్ తరచూ హమాస్‌ను లక్ష్యంగా చేసుకుని దాడులు చేస్తోంది. గాజాలో జరిగిన ఈ దాడుల్లో 70 మందికిపైగా పాలస్తీనియన్లు మృతి చెందారు. హమాస్ ప్రతినిధి ఒకరు మీడియాతో మాట్లాడుతూ ఇజ్రాయెల్ ఇక్కడి ప్రజలను ఊచకోత కోస్తున్నదని ఆరోపించారు. తూర్పు గాజా నగరంలోని వేలాది మంది పాలస్తీనియన్లను ఇజ్రాయెల్ దళాలు పశ్చిమ, దక్షిణ ప్రాంతాలకు తరిమికొట్టాయని, అయితే వారు అక్కడికి రాగానే వారిపై కాల్పులు జరిపారని హమాస్ ప్రభుత్వ మీడియా కార్యాలయం డైరెక్టర్ జనరల్ ఇస్మాయిల్ అల్ తౌబ్తా పేర్కొన్నారు. పాలస్తీనియన్లంతా గాజా సిటీని ఖాళీ చేసి దక్షిణం వైపు వెళ్లాలని ఇటీవల ఇజ్రాయెల్ ఆర్మీ ఆదేశించింది. ఇజ్రాయెల్ దళాలు గాజా నగరంలో హెచ్చరికల కరపత్రాను జారవిడిచాయి. అక్కడి ప్రజలంతా దక్షిణం వైపునకు వెళ్లాలని దానిలో కోరాయి.





# స్కైడైవింగ్ చేసిన గజేంద్ర సింగ్ షెకావత్


## 56 యేళ్ల వయసులో మంత్రి సాహసం

**న్యూఢిల్లీ, జులై13:** వరల్డ్ స్కై డైవింగ్ రోజున కేంద్ర పర్యాటక శాఖ మంత్రి గజేంద్రసింగ్ షెకావత్ అరుదైన సాహసం చేశారు. 56 ఏళ్ల వయసులో ఆయన స్కై డైవింగ్‌చేశారు. భారతదేశంలో ప్రైవేటు రంగంలో మొట్టమొదటి స్కై డైవింగ్ కేంద్రాన్ని ప్రారంభించిన సందర్భాన్ని ఇలా సెలబ్రేట్ చేసుకున్నారు. భారత్‌తో పాటు ఈ ప్రపంచానికి ఈ రోజు అతి ముఖ్యమైనది. హర్యానాలోని నార్నౌల్‌లో ఈ కేంద్రం ఏర్పాటైంది. దేశ పర్యాటక శాఖ మంత్రిగా ప్రజలకు ఈ తరహా సదుపాయాలు అందుబాటులో ఉంచడం నా బాధ్యత అని షెకావత్ అన్నారు. అలాగే తాను స్కైడైవింగ్ చేసిన చిత్రాలను ఎక్స్ వేదికగా షేర్ చేశారు. ఆ థ్రిల్‌ను నేనూ ఎంజాయ్ చేశాను. భారత పర్యాటక రంగం అంతర్జాతీయ వసతులను పొందుతున్నందుకు సంతోషంగా ఉంది అంటూ పోస్టు పెట్టారు. స్కై డైవింగ్ ఎంతో సాహసంతో కూడుకున్న ఓ విన్యాసం. మొదటి, రెండో ప్రపంచ యుద్ధంలో సైనికులు అవసరాన్ని బట్టి పారాచూట్ జంప్ చేసేవారు. ఇటీవలి కాలంలో సామాన్యులు సైతం స్కైడైవింగ్ చేస్తున్నారు.

# కాంగ్రెస్ తప్పులు మనం చేయొద్దు

## బిజెపికి నితిన్‌గడ్కరీ హెచ్చరిక

**పనాజీ, జులై 13:** కాంగ్రెస్‌ను అధికారం నుంచి గద్దె దింపడానికి దారితీసిన తప్పిదాలను బిజెపి పునరావృతం చేయవద్దని కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ అన్నారు. ఈ మేరకు ఆయన సొంత పార్టీని హెచ్చరించారు. భిన్నత్వం ఉన్న పార్టీ బిజెపి అన్న ఎల్‌కె అద్వానీ వ్యాఖ్యలను గుర్తు చేశారు. శుక్రవారం గోవాలో జరిగిన పార్టీ అత్యున్నత స్థాయి సమావేశంలో నితిన్ గడ్కరీ మాట్లాడారు. అధికారంలో ఉన్నప్పుడు కాంగ్రెస్ పార్టీ చేసిన తప్పుల వల్లనే ప్రజలు బిజెపిని ఎన్నుకున్నారని తెలిపారు. 'కాంగ్రెస్ చేసిన పనిని మనం కొసాగిస్తే, (అధికారంనుంచి) వారి నిష్క్రమణ, మన ప్రవేశం వల్ల ప్రయోజనం ఉండదు' అని అన్నారు. కాగా, తన గురువు, మాజీ ఉపప్రధాని ఎల్‌కె అద్వానీ వ్యాఖ్యలను ఈ సందర్భంగా నితిన్ గడ్కరీ ప్రస్తావించారు. 'మనది భిన్నత్వం ఉన్న పార్టీ అని అద్వానీ చెప్పేవారు. ఇతరపార్టీలకంటే మనం ఎంత భిన్నంగా ఉన్నామో అర్థం చేసుకోవాలి' అని అన్నారు. మరోవైపు రాబోయే రోజుల్లో దేశంలో సామాజిక, ఆర్థిక సంస్కరణలు తీసుకురావడానికి రాజకీయాలు ఒకసాధనమని, పార్టీ కార్యకర్తలు ఇది తెలుసుకోవాలని నితిన్ గడ్కరీ తెలిపారు. సొంత రాష్ట్రమైన మహారాష్ట్ర రాజకీయాలను ఆయన ప్రస్తావించారు. కుల ప్రాతిపదికన రాజకీయాలు చేయకూడదని సూచించారు. 'ఈధోరణిని అనుసరించకూడదని నేను నిర్ణయించుకున్నా. కుల ఆధారిత రాజకీయాలు చేయబోనని ప్రజలకుచెప్పా. కులం గురించి మాట్లాడే వారికి బలమైన కిక్ వస్తుంది' అని అన్నారు. అలాగే అవినీతిరహిత దేశాన్ని సృష్టించడానికి సరైన ప్రణాళిక చేయాలని పార్టీకి పిలుపు నిచ్చారు.



# చాందిపుర వైరస్‌తో నలుగురు చిన్నారులు మృతి



**హిమ్మత్‌నగర్, జులై 13:** గుజరాత్‌లోని సబర్ కాంతజిల్లాలో చాందిపురవ ఐరస్‌సోకి నలుగురు పిల్లలుచనిపోయారు. మరో ఇద్దరు చిన్నారులు ప్రస్తుతం చికిత్సపొందుతున్నారు. హిమ్మత్ నగర్‌జిల్లా కేంద్రంలోని సివిల్ ఆసుపత్రిలో చిన్నారులకు చికిత్స అందుతోంది. చాందిపురవ వైరస్‌కేసుల్లో జ్వరం లక్షణాలు ఎక్కువగా ఉంటాయి. ఆ వైరస్ సోకిన వారికి ఫ్లూ లాంటి లక్షణాలుకూడా ఉంటాయి. తీవ్రస్థాయి ఇన్‌సెఫలిటిస్‌కూడా వస్తుంది. దోమలు, పురుగుల ద్వారా ఆ వైరస్ వ్యాప్తి చెందుతుంది. ఆరుగురు చిన్నారులకు చెందిన రక్తపు నమూనాలను పూణెలోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ వైరాలజీకి పంపించారు. ఆ శాంపిళ్ల ఫలితాలకోసం ఎదురు చూస్తున్నట్లు సబర్‌కాంత జిల్లా ఆరోగ్యశాఖ అధికారి రాజ్‌సుతారియా తెలిపారు. ఈనెల 10వ తేదీన నలుగురు చిన్నారులకు చాందిపురవ ఐరస్‌సోకి మృతిచెందారని తొలుత హిమ్మత్ నగర్ ఆసుపత్రి చిన్నపిల్లల వైద్యులు అనుమానాలు లేవనెత్తారు. ఆ పిల్లల లక్షణాలే మరో ఇద్దరిలో గమనించామని అన్నారు. చాందిపుర వైరస్‌వల్ల మృతిచెందినవారిలో ఒకరు సబర్‌కాంత్‌జిల్లా వాసి అయితే మరో ఇద్దరు ఆరావలిజిల్లావాసులున్నారు. నాలుగోచిన్నారి మాత్రం రాజస్థాన్‌కు చెందిన వ్యక్తి. ప్రస్తుతం చికిత్సపొందుతున్న ఇద్దరు కూడా రాజస్థానీయులే. రక్షణాత్మక చర్యల్లో భాగంగా ప్రభావితప్రాంతాల్లో రెక్కల పరుగులను చంపాలని ఆదేశించడంతో ఇపుడు ఆ కార్యాచరణ ముమ్మరంగా సాగుతోంది.

## మా సిఎం కేజ్రీవాల్ షుగర్ లెవెల్స్ ఐదు సార్లు తగ్గాయి

# కోమాలోకి వెళ్లే ప్రమాదం: ఆప్ ఎంపి సంజయ్‌సింగ్

**న్యూఢిల్లీ, జులై 13:** మద్యం కుంభకోణానికి సంబంధించిన మనీలాండరింగ్ కేసులో అరెస్టయిన ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ ప్రస్తుతం తీహార్ జైల్లో ఉన్నారు. ఆయన 8.5 కిలోల బరువు తగ్గారని, షుగర్ లెవెల్స్ దారుణంగా పడిపోయాయని ఆమ్ ఆద్మీ పార్టీ వర్గాలు పేర్కొన్నాయి. ఆయన ఆరోగ్యం క్షీణిస్తోందని ఆప్ నేతలు ఆందోళన వ్యక్తం చేశారు. చక్కెర స్థాయిల్లో తీవ్ర హెచ్చుతగ్గులు ఉంటున్నట్లు తెలుస్తోంది. షుగర్ లెవెల్ 50 ఎంజి స్థాయికి పడిపోయింది. ఇది ప్రమాదకర పరిస్థితికి దారి తీస్తుంది. బిజెపి నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం కేజ్రీవాల్‌ను అనారోగ్యానికి గురి చేస్తూ, బాధ పెట్టేందుకు కుట్ర పన్నుతోంది. ఆయనను చిత్రహింసలు పెట్టడమే బిజెపి లక్ష్యం అని ఆప్ రాజ్యసభ ఎంపి సంజయ్‌సింగ్ ఆరోపించారు. మార్చి 21న ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ కేజ్రీవాల్‌ను అరెస్టు చేసినప్పుడు 70 కిలోల బరువు ఉన్న ఆయన ఇప్పుడు 61.5కు తగ్గారని వాపోయారు. దాదాపు అయిదుసార్లు కేజ్రీవాల్ షుగర్ లెవల్ 50ఎంజి, డిఎల్ కంటే తక్కువకు వెళ్లిందని,తరచుగా ఇలా జరిగితే కోమాలోకి వెళ్లే ప్రమాదముందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇడి నమోదు చేసిన కేసులో కేజ్రీవాల్‌కు సుప్రీంకోర్టు శుక్రవారంమధ్యంతరబెయిల్ మంజూరు చేసింది. అయితే సెంట్రల్ బ్యూరో ఆఫ్ ఇన్వె స్టిగేషన్ దర్యాప్తుచేస్తున్న అవినీతి కేసులో అరెస్టు అవడంతో జైల్లోనే ఉన్నారు. దీనిపై సంజయ్ సింగ్ స్పందిస్తూ కేజ్రీవాల్‌కు సుప్రీంకోర్టు నుంచి ఉపశమనం లభిస్తుందేమో అనే అను మానం తోనే సిబిఐ కల్పిత కేసు పెట్టిందన్నారు. ఈ విధంగా తప్పుడు కేసులు పెడుతూ కేంద్రం ఆయన జీవితంతో ఆడుకుంటోందని విమర్శించారు.



# బస్సు ట్రక్కు ఢీ.. ముగ్గురు మృతి

## 14 మందికి తీవ్రగాయాలు




**బారిపద(ఒడిశా),జులై 13:** రాష్ట్రంలోని మయూర్ భంజ్ జిల్లాలో ప్రయాణీకులతో వెళుతున్న ఒక బస్సు ట్రక్ ఢీకొనడంతో ముగ్గురు చనిపోగా 14 మంది తీవ్ర గాయాల పాలయ్యారు. శనివారం ఉదయం 18వ నెం బరు జాతీయ రహదారిపై ఉదయం 5.30 గం టలకు ఈ ప్రమాదం సంభవించింది. ముదిక్ మరి స్క్వేర్‌వద్ద హటాత్తుగాజరిగిన ప్రమాదంతో బస్సులోని ప్రయాణీకులు ఏంజరుగుతుందో తెలుసుకోడానికి ఎక్కువ తాపత్రయపడ్డారు. ఈ భయాందోళనల్లోనే ముగ్గురు మృతిచెందారని పోలీసులు తెలిపారు. హైదరాబాద్ నుంచి బీహార్‌లోని గయకు వెళుతున్నట్లు పోలీసులు తెలిపారు. హైదరాబాద్‌లోని చార్మినార్‌ప్రాంతానికి చెందిన ఉదయ్‌సింగ్ గా ఒక ప్రయాణీకుడిని గుర్తించారు. పండిట్ రఘునాథ్ ముర్ము వైద్యకళాశాల ఆసుపత్రికి క్షతగాత్రులను తరలించి చికిత్స అందిస్తున్నట్లు తెలిపారు. అదనపు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి బిజయ్‌కుమార్ దాస్ మాట్లాడుతూ స్పాట్‌లోనే డ్రైవర్‌చనిపోయాడని ఆతడిపేఊరు ఉదయ్‌సింగ్ అని తెలిపారు. మరో ఇద్దరుచికిత్సలో ఉండగా చనిపోయారని తెలి పారు. 14మంది ఇప్పటికీ ఆసుపత్రుల్లోనే చికిత్సల్లో కొనసాగుతున్నారు. ప్రమాదం జరగడంతోనే ట్రక్కుడ్రైవర్ ఆ ప్రాంతంనుంచి పరారయ్యాడని పోలీసులు తెలిపారు. కేసునమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని, మృతదేహాలను పోస్టుమార్టంకు తరలించినట్లు తెలిపారు.

# రూ.29వేలకోట్ల ప్రాజెక్టులు ప్రారంభించిన ప్రధాని మోడీ

**ముంబయి,జులై 13:** మహారాష్ట్రపర్యటనలో భాగంగా ముంబయి వచ్చిన ప్రధాన మంత్రి 29,400 కోట్ల రూపాయల విలువయిన అభివృద్ధి పనులను ప్రారంభించారు. మహారాష్ట్ర దేశ అభివృద్ధిలో కీలకపాత్ర పోషిస్తుందని ఈసందర్భంగా ప్రభుత్వ పెద్దలను ప్రశంసించారు. లోకమాన్య తిలక్ టెర్మినస్ ఎక్స్‌టెన్షన్, 10,11 ప్లాట్‌ఫారాల విస్తరణవంటి పనులు కూడా వీటిలో ఉన్నాయి. థాణె బోరివాలి ప్రాంతాల్లో నిర్మించనున్న రెండు సొరంగాల నిర్మాణానికి భూమిపూజ నిర్వహించారు. అలాగే బృహన్ ముంబయి మున్సిపల్ కార్పొరేషన్ గోరెగాంవ్ ములుంద్ లింక్ రోడ్డును కూడా ప్రారంభించారు. ఈ అభివృద్ధి పనులతో కనెక్టివిటీ పెరు గుతుందని నగర మౌలికవసతులు మరింతగా వృద్ధిలోకి వస్తాయన్నారు. మహారాష్ట్ర ముఖ్యమంత్రి ఏక్‌నాథ్‌షిండే డిప్యూటి సిఎంలు దేవేంద్రఫడ్నవిస్,అజిత్‌ఫవార్‌లు కూడా ఈ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ముంబయి పర్యటనలతోనే ప్రధాని మోడీ సెంట్రల్ రైల్వే కల్యాన్ యార్డు రీమోడలింగ్ పనులు, గతిశక్తి మల్టీ మోడల్ కార్గో టెర్మినల్‌ను తురభిలోను శంకుస్థాపనచేస్తారు. ఈ కార్యక్రమాలన్నింటినీ రిమోట్ ద్వారా కొనసాగించారు. గోరెగాంవ్‌లోని నెస్కో ఎగ్జిబిషన్ సెంటర్‌లో ఈ కార్యక్రమం జరిగింది. రెండు సొరంగాల నిర్మాణానికే రూ.6300 కోట్లు ఖర్చవుతుందని తెలిపారు. వీటినిర్మాణం పూర్తయితే ప్రయాణసమయం 75 నిమిషాలనుంచి 25 నిమిషాలకు తగ్గుతుందని బిఎంసి అధికారులు చెపుతున్నారు. ఇదే కార్యక్రమంలో ప్రధాని మోడీ ముఖ్యమంత్రి యువ కార్యపరీక్షన్ యోజనను కూడా ప్రారంభించారు. మహారాష్ట్ర ప్రభుత్వం ఈ పథకానికి 5600 కోట్ల రూపాయల నిధులు కేటాయించింది.



# అధ్యక్ష అభ్యర్థి ట్రంప్‌కు టెస్లా అధినేత భారీ విరాళం

**న్యూయార్క్, జులై 13:** అమెరికాలో ప్రముఖ బిలియనీర్, టెస్లా అధినేత ఎలాన్ మస్క్ అధ్యక్ష ఎన్నికల బరిలో ఉన్న రిపబ్లికన్ అభ్యర్థి డొనాల్డ్ ట్రంప్‌కు భారీ విరాళమిచ్చినట్లు తెలుస్తోంది. ట్రంప్ గెలుపుకోసం పనిచేస్తున్న అమెరికా పొలిటికల్ యాక్షన్ కమిటీ (ఎప్యాక్)కు ఈనిధులను మస్క్ విరాళంగా ఇచ్చినట్లు అంతర్జాతీయ మీడియా కథనాలు వెలువడ్డాయి. అయితే ఎంత మొత్తం మస్క్ విరాళం ఇచ్చారనేది తెలియరాలేదు. ఎప్యాక్ తమ గ్రూపునకు విరాళం ఇచ్చినవారి జాబితాను జులై 15న అధికారికంగా వెల్లడించనున్నది. ఈ ఎన్నికల్లో తాను బైడెన్, ట్రంప్‌లో ఎవరి తరపునా ఖర్చుచేయనని మస్క్ గతంలోప్రకటించారు. అయితే తాజాగా మస్క్ ట్రంప్‌నకు భారీగా విరాళం ఇవ్వడం చర్చనీయాంశం అయింది. ఎన్నికల కోసం ధనవంతుల నుంచి ప్రచార నిధుల సేకరణలో బైడెన్‌కంటే ట్రంప్ ముందున్నారు. ఈ పరిస్థితుల్లో మస్క్ కూడా ట్రంప్‌కు విరాళం ఇచ్చారు. మస్క్ ఇప్పటికే డెమొక్రాట్ అభ్యర్థి బైడెన్‌ను అనేక సార్లు విమర్శించిన సంగతి తెలిసిందే. గత ఎన్నికల సమయంలో ట్రంప్ ట్విట్టర్ ఖాతాను బ్యాన్ చేయగా ట్విట్టర్‌ను కొనుగోలుచేసిన వెంటనే మస్క్ ఆఖాతాను పునరుద్ధరించారు.



# 'కేంద్ర సర్కార్ నిర్ణయంలో ఆశ్చర్యం లేదు'

## రాజ్యాంగ హత్యా దినంపై ప్రియాంక గాంధీ

**న్యూఢిల్లీ, జులై 13:** దేశంలో అత్యవసర పరిస్థితిని విధించిన జూన్ 25ను ఇకపై ఏటా 'రాజ్యాంగ హత్యాదినం'గా జరుపుకోవాలని కేంద్ర ప్రభుత్వం తీసుకున్న కీలక నిర్ణయంపై కాంగ్రెస్ అగ్ర నాయకురాలు ప్రియాంకగాంధీ స్పందించారు. మోడీ సర్కార్ తీసుకున్న చర్యలపై మండిపడ్డారు. రాజ్యాంగాన్ని పూర్తిగా మార్చి ప్రతికూల రాజకీయాలకు పాల్పడేవారు ఇలా చేయడంలో వింతేమీలేదని విమర్శలు గుప్పించారు. దేశంలోని గొప్ప వ్యక్తులు కలిసికట్టుగా స్వాతంత్ర్యాన్ని మాత్రమే కాకుండా రాజ్యాంగాన్ని రూపొందించుకున్నారు. కానీ, కేంద్రంలోని మోడీ సర్కార్ ఎప్పటి నుంచో రాజ్యాంగాన్ని మార్చాలని ప్రయత్నిస్తోంది. దాని రద్దు చేయడానికి విశ్వ ప్రయత్నాలు చేస్తోంది. ప్రతికూల రాజకీయాలకు పాల్పడేవారు 'సంవిధాన్ హత్యాదివస్' ప్రకటించడంలో ఆశ్చర్యం ఏమీ లేదు. రాజ్యాంగంపై విశ్వాసం ఉన్నవారు మాత్రమే పరిరక్షణ కోసం పోరాడుతున్నారు అని ప్రియాంక గాంధీ పేర్కొన్నారు. నాటి ప్రధానమంత్రి ఇందిరాగాంధీ 1975 జూన్ 25న దేశంలో ఎమర్జెన్సీ విధించిన సంగతి తెలిసిందే. ఆమె ప్రజాస్వామ్యం గొంతు నులిమేశారని, కారణం లేకుండా లక్షలాది మందిని జైల్లో పెట్టారని ఎన్డీయే సర్కార్ గుర్తుచేసింది.



14-7Pg6exHMNWJQE.qxd:14-7Pg6exHMNWJQE.qxd 01/01/01 7:35 AM Page 1



# సిబిఐ లంచం కేసు నిందితులపై పక్షపాత ధోరణి అవలంభిస్తున్న రైల్వే

## - అరెస్టు చేసి పది రోజులైనా సస్పెన్షన్‌పై కొనసాగుతున్న ఉత్కంఠ

**గుంతకల్లు రైల్వే, జులై 13 ప్రభాతవార్త** భారతీయ రైల్వే చరిత్రలోనే సంచలనం సృష్టించిన సిబిఐ లంచం కేసులో రైల్వే గుత్తేదారుల నుంచి లంచం తీసుకుంటూ సిబిఐ వలలో చిక్కిన అధికారులు అరెస్టు అయి, రిమాండ్‌లో ఉన్న దక్షిణ మధ్య రైల్వే గుంతకల్లు డిఆర్ఎం వినీత్‌సింగ్ సహా మరో ఇద్దరు రైల్వే జేఏ గ్రేడ్ అధికారులు, మరో ఇద్దరు రైల్వే సిబ్బందిని రైల్వే యాజమాన్యం అరెస్టు చేసిందా..? లేదా.. ? అనే అంశంపై కార్మిక వర్గాల్లో తీవ్ర ఉత్కంఠ నెలకొంది.

.డివిజన్ పరిధిలోని ఎల్‌సి నెంబర్ 125ను ఆర్‌యూబిగా మార్చే విషయంలో గుత్తేదారుల నుంచి భారీ ఎత్తున నగదు, వజ్రాల బంగారు ఆభరణాలతో సిబిఐకి పట్టుబడి అరెస్టు చేసిన నింధజతులైన రైల్వే అధికారులకు రైల్వే ది రైల్వే సర్వేంట్స్ (డిసిప్లైన్, అప్పీల్డ్) రూల్స్-1968, పార్ట్-2, సస్పెన్షన్‌కు సంబంధించిన 5 నిబంధనలలోని (2), (బి) నిబంధనల ప్రకారం, రైల్వేలో పనిచేస్తున్న ఏ రైల్వే అధికారి/ఉద్యోగి అయినా అరెస్టు అయిన పక్షంలో, యాజమాన్యం అరెస్టు చేసిన 48 గంటల్లో సదరు ఉద్యోగిని సస్పెండ్ చేయాలి. అలాగే తదుపరి ఆదేశాలు జారీ చేసేవరకు సదరు కేసు నింధితులను విధుల నుంచి సస్పెండ్ చేయాల్సి ఉంటుంది. కాని కళంకిత అధజకారులు సిబ్బంది అరెస్టు అయి పది రోజులైనా సదరు నింధితులను సస్పెండ్ చేశారా, లేదా అనే మిమాంస కార్మి వర్గాల్లో నెలకొంది. నిజంగానే సస్పెండ్ చేసి ఉంటే దాచడం వెనుక ఆంతర్యం ఏమిటో అధికారులకే తెలవాలి అని రైల్వే కార్మికులు ప్రశ్నిస్తున్నారు. రైల్వే డివిజన్ నిర్వహణలో ఎలాంటి అంతరాయం ఏర్పడకుండా, సాక్షాత్తు భారత రాష్ట్రపతి ద్రౌపతి ముర్ము ఆమోదంతో వినీత్‌సింగ్ స్థానంలో తదుపరి డిఆర్ఎంగా యం.విజయ్‌కుమార్‌ను రైల్వే బోర్డు, దక్షిణ మధ్య రైల్వే జోన్ ప్రిన్సిపల్ ఆర్థిక సలహాదారు వెంకటరెడ్డి, గుంతకల్లు సీనియర్ డిఎఫ్ఎంగా పగడాల వి.రామిరెడ్డిలను నియమించిన విషయం తెలిసిందే. అరెస్టు అయిన ఐదుగురికి సస్పెండ్ చేశారా..? లేదా..? అనేది మాత్రం సస్పెన్స్‌గానే ఉంది. దురదృష్ట వశ్శాత్తు నాన్-గెజిటెడ్(గ్రూప్-సి/గ్రూప్-డి) ఉద్యోగిని ఏదేని కేసులో అరెస్టు అయితే ఆఘమేఘాల, క్షణాల మీద కంట్రోల్ మెసేజ్‌లపై సస్పెండ్ చేసే అధికారులు, దేశ వ్యాప్తంగా సంచలనం సృష్టించిన గుంతకల్లు

రైల్వే అధికారుల సిబిఐ లంచం కేసులో నింధితుల సస్పెన్షన్ విషయంలో ఇంతగా ఉదాసీనత ప్రదర్శించడం చూస్తుంటే అధికారులకు ఒక న్యాయం, కార్మికులకు ఒక న్యాయమా..? అని కార్మిక లోకం ప్రశ్నిస్తోంది.

# దుర్గమ్మకు భాగ్యనగర్ మహంకాళి అమ్మవారి సారె

**ఇంద్రకీలాద్రి, జూలై 13, ప్రభాత'వార్త' :** అమ్మలగన్నమ్మ బెజవాడ దుర్గమ్మకు నేడు హైదరాబాద్‌లోని భాగ్యనగర్ కు చెందిన శ్రీ మహంకాళి జాతర బోనాల ఉత్సవాల ఉమ్మడి దేవాలయ ఊరేగింపు కమిటీ బంగారు బోనం, ఆషాడం సారె, పట్టువస్త్రములను సమర్పించనున్నారని ఇఓ కెఎస్ రామారావు తెలిపారు. ఈ సందర్భంగా బంగారు బోనంతో పాటు పట్టువస్త్రాలను అమ్మవారికి సమర్పిస్తారని తెలిపారు. 14వ తేదీ ఆదివారం ఉదయం విజయవాడలోని బ్రాహ్మణ వీదిలోని జమ్మిదొడ్డి నుండి వివిధ రకాల కళాకారులతో సుమారు 1000 మంది బృందంతో అత్యంత వైభవంగా కనుల పండువగా బోనాల జాతర ఊరేగింపుగా బృందం 40 మంది, విజయవాడకు చెందిన నాగమణి బృందం 40, తాడిగడప శ్రీ కృష్ణరెసిడెన్సీ భక్తిబృందం 50, తాడేపల్లి కి చెందిన పూజిత బృందం 40 మంది, కృష్ణలంక అంకమ్మ తల్లి దేవస్థానం నుడి 40 మంఇ, చిట్టినగర్ రాజేశ్వరి బృందం 30 మంది, వి జ య ి ం ఎ ా డ ి ముక్తేశ్వరరావు బృందం



దుర్గమ్మకు ఆషాడం సారె తెచ్చిన భక్తబృందాలతో శోభలీనుతున్న ఆలయం



అలహాబాద్ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ డి రమేష్ కు దుర్గమ్మవారి చిత్రపటం అందజేస్తున్న దృశ్యం

నుండి పి దుర్గాభవానీ బృందం 30, విజయవాడ నుండి విజయదుర్గాసేవా సమితి బృందం 50, విజయవాడకు చెందిన అంజనీ భక్తిబృందం 40, విజయవాడనుండి సి ఆదిలక్ష్మి బృందం 70 మంది, విజయవాడనుండి యు ఇందిరా బృందం 50, విజయవాడకు చెందిన ఎల్ సుహాసిని బృందం 50, విజయవాడ జనార్ధన్ బృందం 40, మరియు వివిధ ప్రాంతాలకు చెందిన 73 బృందాలు వారు కలిపి మొత్తం 2159 మందిపైగా సభ్యులు ఆషాడం సారెను వేడుకగా తీసుకురాగా శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం ఇఓ కెఎస్ రామారావు ఈ భక్తబృందాలవారికి మేళతాళాలు, మంగళవాయిద్యాలతో స్వాగతం పలికి శ్రీ అమ్మవారి సన్నిధికి తోడ్కొని వెళ్ళగా, దుర్గమ్మ దర్శనానంతరం వారు మహామండపం లోని 6 వ అంతస్తు లోని దుర్గమ్మవారికి ఆషాడం సారెను సమర్పించారు. అక్కడ ప్రత్యేక పూజలు పూర్తయిన తరువాత భక్తబృందాల వారికి వేదాశీర్వచనాలు పండితులు అందించారు. దుర్గమ్మ కు ఆషాడం సారె సమర్పించడానికి వచ్చే భక్తజనంతో ఆలయప్రాంగణమంతా కళకళలాడుతోంది. ఈ సందర్భంగా భక్తులు రాకతో శ్రీ అమ్మవారి ఆలయానికి విశేషమైన ఆదాయం లభించినట్లు ఇఓ కెఎస్ రామారావు తెలిపారు. శనివారం సాయంత్రం 7 గంటలవరకు దర్శనం, ప్రసాదం, కేశఖండన వంటి అన్ని రకాల టికెట్ల ద్వారా మరియు విరాళాలు రు.3,15,819లతో కలిపి మొత్తం రు.37,03,032లు లభించాయన్నారు.

శ్రీకనకదుర్గమ్మవారి దేవస్థానంకు చేరుకుని దుర్గమ్మ కు ఆషాడం సారె సమర్పిస్తారని దానికి తగినట్లుగా ఏర్పాట్లు సిద్ధం చేసినట్లు ఇఓ తెలిపారు. అమ్మలగన్నమ్మ బెజవాడ దుర్గమ్మకు పలు భక్తబృందాలవారు ఆషాడం సారెను శనివారం సమర్పించుకున్నారు. విజయవాడకు చెందిన ఉయ్ కనెక్ట్ సంస్థ తరపున 100 మంది బృందం, ఉయ్యూరు నుండి 100 మందిబృందం, ఉంగుటూరు నుండి శ్రీ సీతారామాంజనేయ భజన బృందం 100 మంది, విజయవాడ నుండి కిరణ్‌కుమార్ బృందం 150, తెల్రప్రోలు శ్రీరంగమ్మ తల్లి కోలాటం సంఘం 30 మంది, మధురానగర్ నుండి కనకదుర్గాసేవా కమిటీ బృందం 30 మంది, విజయవాడ కు చెందిన శ్రీదేవీ బృందం 37 మంది, విజయవాడ చిట్టినగర్ నుండి పి కమల బృందం 50, విజయవాడ కుమ్మరిపాలెం నుండి రమణ బృందం 50, విజయవాడ రజనీ బృందం 40, విజయవాడ దాసాంజనేయ స్వామి భక్తిబృందం 90 మంది, గుంటూరు నుండి ఎస్ రాధాబాయి బృందం 60 మంది, విజయవాడ నుండి కె భవానీ బృందం 30, విజయవాడ నుండి ఎన్ హైమవతి బృందం 35, హనుమాన్‌జంక్షన్ నుండి కె ప్రభావతి బృందం 30, గన్నవరం

# ఒకరికి ఒకే పెన్షన్



### రెండు పెన్షన్లు పొందుతున్న 1,826 మందికి నోటీసులు ఇచ్చాం : మంత్రి సీతక్క

### దాసరి మల్లమ్మకు రెండు పెన్షన్‌లు ..

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జులై 13:** తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం పింఛన్లు అందుకున్న వారికి నోటీసులు ఇచ్చి వారి నుంచి పింఛన్ డబ్బులు రికవరీ నోటీసులు ఇచ్చినట్లు వార్తలు వచ్చాయి. ఈ వార్తలపై పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క స్పందించారు. దాసరి మల్లమ్మకు వృద్ధాప్య పెన్షనన తిరిగి ఇవ్వాలని పంపిన నోటీసులపై మంత్రి వివరణ ఇచ్చారు. దాసరి మల్లమ్మ కుమార్తె రాజేశ్వరి వైద్య ఆరోగ్య శాఖలో ఏఎన్ఎంగా పనిచేస్తూ... ఇటీవల మృతి చెందారు. దీంతో ఫ్యామిలి పెన్షన్ కింద దాసరి మల్లమ్మకు రూ.24,073 పెన్షన్ అందుతోందని మంత్రి పేర్కొన్నారు. మల్లమ్మ ఇద్దరు కుమారుల్లో ఒకరు ప్రభుత్వ ఉద్యోగం చేస్తుండగా, మరొకరు ప్రైవేటు ఉద్యోగం చేస్తున్నారన్నారు. కుమారుడితో పాటు సొంత పక్కా ఇంట్లో మల్లమ్మ నివసిస్తుందని, అలాగే, 2014 నుంచి ఆసరా వృద్దాప్య పెన్షన్ కూడా ఆమె తీసుకుంటుంది. రూల్స్ ప్రకారం ఒకే వ్యక్తి రెండు పెన్షన్లు తీసుకోవడం నిబంధనలు అంగీకరించవని మంత్రి సీతక్క తెలిపారు. అక్రమంగా పెన్షన్లు పొందుతున్న వారిని గుర్తించి వారికి నోటీసులు ఇస్తున్నామనియ పేర్కొన్నారు. ఈ క్రమంలోనే రాష్ట్ర వ్యాప్తంగా వృద్దాప్య,ఫ్యామిలి పెన్షన్లను 1,826 మంది పొందుతున్నట్లు ట్రెజరీ శాఖ ఈ మధ్యనే గుర్తించి వారందరికీ రికవరీ నోటీసులు పంపింది. 2 పెన్షన్ పొందుతున్నట్లు గుర్తించిన వారికి నోటీసులు జారీ చేశామని ఇందులో భాగంగా దాసరి మల్లమ్మకు నోటీసులు వెళ్లాయని మంత్రి సీతక్క తెలిపారు. వాస్తవాలు ఈ రకంగా ఉంటే ప్రభుత్వం మీద బురద జల్లడమే పనిగా పెట్టుకున్న కొందరు ప్రభుత్వానికి దురుద్దేశాలను ఆపాదిస్తూ తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నారని మంత్రి పేర్కొన్నారు. ఎందరో అర్హులకు పెన్షన్లు అందించకుండా గత ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించిందని ఒక పంట కూడా సరిగా పండని అడవిలో కొండలు,గుట్టలతో కూడిన పోడు భూమి 5 ఎకరాలకు మించి ఉందన్న కారణం చూపి ఇచ్చిన పెన్షన్లను గత ప్రభుత్వం రద్దు చేసిందని సీతక్క తెలిపారు. ఆటోలు,కార్లు నడపుకునే బతికే కుటుంబాలకు రేషన్ కార్డుతో పాటు పెన్షన్లకు కోతలు పెట్టిందని, కానీ తమ ప్రభుత్వం మానవీయ కోణంలో ఆలోచిస్తోందని మంత్రి తెలిపారు. అర్హులందరికీ పెన్సన్ అందడమే తమ ప్రభుత్వ లక్ష్యమని, ప్రతి పైసా అర్హులకే దక్కాలన్నది తమ ప్రభుత్వ సంకల్పం అని పేర్కొన్నారు.గత ప్రభుత్వంలో జరిగిన పొరపాట్లను సరిదిద్దుతూ సంక్షేమ ఫలాలు అర్హులకు,అవసరం ఉన్నవాళ్లకే దక్కేలా ప్రజల నుంచి ఫీడ్ బ్యాక్ తీసుకుంటూ మానవీయ కోణంలో పాలన సాగిస్తున్నామని చెప్పారు. దాసరి మల్లమ్మ విషయంలో రెండు రకాల పెన్షన్లు ఇచ్చేందుకు ప్రభుత్వ నిబంధనలు అంగీకరించవన్న విషయాన్ని గుర్తెరిగి వ్యవహరించాలని కోరుతున్నామన్నారు.

# పెన్షన్ డబ్బు తిరిగి ఇవ్వాలంటూ వృద్ధురాలికి ప్రభుత్వం నోటీసు

## ఇదే రివర్స్ పాలన అంటే: ఘాటుగా స్పందించిన కెటిఆర్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జులై 13:** ఆసరా పెన్షన్‌దారులకు రేవంత్‌రెడ్డి సర్కార్ నోటీసులు ఇవ్వడంపై బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీమంత్రి కల్వకుంట్ల తారక రామారావు సీరియస్ అయ్యారు. కొత్తగూడెం జిల్లాలో ఆసరా పెన్షన్లపై ఇటీవల సర్వే నిర్వహించగా దాసరి మల్లమ్మ(80) అనే వృద్ధురాలు ఆసరా పెన్షన్‌కి అనర్హురాలు అని... ఇప్పటి వరకు ఆమె తీసుకున్న రూ.1,72,928 తిరిగి ప్రభుత్వానికి 7 రోజుల లోగా చెల్లించాలని ఆమెకు నోటీసు ఇచ్చారు. అయితే... ఈ వివాదంపై కెటిఆర్ ఎక్స్ ద్వారా స్పందించారు. రేవంత్ సర్కార్ వింత చేష్టలు మొదలు పెట్టిందని ఆగ్రహించారు. కొత్త పథకాలు ఇస్తామని గతంలో దొంగ హామీలు ఇచ్చారని మండిపడ్డారు. ఇప్పుడు లబ్దిదారుల సొమ్ము వెనక్కి అడుగుతున్నారని ఆగ్రహించారు. ఇదే రివర్స్ పాలన అంటే ఇదే అంటూ మండిపడ్డారు. పెన్షన్ తిరిగి ఇవ్వాలని వృద్ధురాలికి నోటీసులిచ్చారని ఫైర్ అయ్యారు. అడిగితే సాంకేతిక కారణాల వంక చూపిస్తున్నారని నిప్పులు చెరిగారు. కొండ నాలుకకు మందేస్తే ఉన్న నాలుక ఊడినట్లుందన్నారు.

పేదలపై దుర్మార్గపు చర్యలు మానుకోవాలని కోరారు. లేకపోతే ప్రజలే కాంగ్రెస్ సర్కార్‌పై తిరగబడతారని హెచ్చరించారు.



# సంపద సృష్టికి అన్ని రంగాలపై దృష్టి కేంద్రీకరించాం

### పారిశ్రామిక రంగంలో రాష్ట్రాన్ని ముందుకు తీసుకు వెళ్తాం :సిఎం చంద్రబాబు

### పెట్టుబడులను ఆకర్షించే దిశలో అడుగులు ముందుకు వేస్తున్నాం

### అధికారంలోకి వచ్చేశామనే అలసత్వాన్ని నేతలు వీడాలి

**విజయవాడ,జూలై13,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పర్చేందుకు తమ ప్రభుత్వం తీసుకుంటున్న కార్యచరణకు మంచి స్పందన లభిస్తోందని ఏపీ సీఎం నారాచంద్రబాబు నాయుడు స్పష్టం చేసారు.సంపద సృష్టికి అన్ని రంగాలపై దృష్టి కేంద్రీకరించి పనిచేస్తున్నామన్నారు. ఇందుకు అనుగుణంగా ప్రాధాన్యతారంగాల్లో సంస్కరణలు తీసుకుని రావాల్సి ఉందన్నారు,పెట్టుబడిదారులకు మన రాష్ట్రంపై క్రమంగా నమ్మకం కలిగించే రీతిలో మనం ముందుకు సాగుతున్నాం,తద్వారా మనం ఆర్థికంగా వరివృష్ట మవుతున్నామన్నారు.ఏపీ లో ముఖ్యమంత్రి చంద్రబాబు నేతృత్వంలో ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ఏర్పాటయి నెల రోజులవుతుంది.ప్రభుత్వం ఆయా ప్రాధాన్యతా రంగాలపై దృష్టి కేంద్రీకరించి పనిచేస్తోంది.ఈ రంగాలపై 7శ్వేత పత్రాలను విడుదల చేస్తామని సీఎం చంద్రబాబు నాయుడు ప్రకటన చేసారు.పోలవరం,అమరావతి,ఇంధన శాఖలపై ఆయన శ్వేతపాత్రలను విడుదల చేసారు.ఆర్థికశాఖతో సహా ఎక్సైజ్ ,రెవెన్యూ ఇతర రంగాలపై ఆయన శ్వేత ప్రతాలు విడుదల చేస్తారు.కీలకంగా ఈ నెల 18న ఆర్థిక శాఖపై శ్వేత పత్రం విడుదలవుతుండి.ఈ నేపథ్యంలో శనివారం సీఎం చంద్రబాబు తనకు అందుబాటులో ఉన్నమంత్రులు, ప్రజాప్రతి నిధులతో మాట్లాడారు.ఈ సందర్భంగా ఆయన వారితో విధ్వంసమైన రాష్ట్రాన్ని విజయోత్సాహంతో ముందుకు నడిపించే దిశలో మన ప్రభుత్వం అడుగులు ఉండాలన్నారు.ప్రజల్లో మనం ఇచ్చిన వాగ్దానాల అమలుపై ప్రజలు గురిపెట్టి ఉంటారన్నారు.ఈ విషయాన్ని మనం గమనిస్తూ అడుగులు ముందుకు వేయాలన్నారు.రాష్ట్రాన్ని ఆర్థికంగా పరిపుష్టం చేయాల్సిన బాధ్యత ఇప్పుడు మన తక్షణ కర్తవ్యంగా ఉంది.గత ప్రభుత్వం అనుసరించిన విధానాల కారణంగానే రాష్ట్రం తీవ్రనష్టాన్ని చవిచూసిందన్నారు.ఈ పరిస్థితులు మారాలంటే మనం కుడా మన విధానాల్లో మార్పులు తెచ్చుకోవాలన్నారు. రాష్ట్రంలో భారీగా పెట్టుబడులు పెట్టే దిశలో జాతీయ,అంతర్జాతీయ సంస్థలతో చర్చలు జరుపుతున్నామన్నారు.ఇందుకు అనుగుణంగా నిర్మాణాత్మక దిశలో కార్యచరణను రూపొందిస్తున్నట్లు స్పష్టం చేసారు.పెట్రో రసాయనిక రంగాల్లో విస్తారంగా పెట్టుబడులు సాధించేందుకు వీలుగా,భారీ క్యారిడర్ ఏర్పాటు జరుగుతుందన్నారు.విద్యుత్తు వాహనాల తయారీ సంస్థ విన్‌ఫాస్ట్ రాష్ట్రంలో యూనిట్ ఏర్పాటుకు ఆసక్తి చూసిస్తోంది రూ.4 వేల కోట్ల పెట్టుబడితో ప్లాంట్ పెట్టేందుకు ఉన్న అవకాశాల్ని పరిశీలిస్తోంది. రాయలసీమలో పరిశ్రమ ఏర్పాటు చేస్తే అవసరమైన భూమిని కేటాయించేందుకు సంసిద్ధత వ్యక్తం చేసినట్లు తెలిపారు. వియత్నాంకు చెందిన ఈ సంస్తకు విద్యుత్తు వాహనాల తయారీలో ప్రపంచంలోనే మంచి పేరుంది. తెదేపా ప్రభుత్వం హయాంలోనే అంతర్జాతీయంగా పేరున్న కియా సంస్థ రాష్ట్రంలోకి అడుగుపెట్టింది. అనంతపురం జిల్లాలో వాహన తయారీ యూనిట్ ఏర్పాటు చేసింది. దీంతో జిల్లా రూపురేఖలే మారిపోయాయి. ఇప్పుడు ఈ విద్యుత్తు వాహన, బ్యాటరీ తయారీ పరిశ్రమ కూడా రాష్ట్రానికి వస్తే..మరింత అభివృద్ధికి అవకాశం ఉంటుంది. అందులోనూ పెట్టుబడిదారుల్ని ఆకట్టుకుని రాష్ట్రానికి రప్పించడంలో చంద్రబాబుకు ఎంతో అనుభవం ఉంది.భారత్‌లో ఈవీ ప్లాంటు ఏర్పాటులో భాగంగా వచ్చిన విన్‌ఫాస్ట్ ప్రతినిధి బృందంతో ఇటీవల సమావేశమైనట్లు తెలిపారు.రాష్ట్రంలో పెట్టుబడులకు ఉన్న అవకాశాలను సంస్థ సీఈఓ పామ్ సాన్ చౌ, ప్రతినిధులకు వివరించామన్నారు.ఎలక్ట్రిక్ వాహనాల తయారీలో ఎంతో పేరున్న ఆ సంస్థను రాష్ట్రానికి ఆహ్వానించామన్నారు. ఈవీ, బ్యాటరీ తయారీ యూనిట్‌ను ఆంధ్రప్రదేశ్‌లో ఏర్పాటు చేయాలని కోరినట్లు వివరించారు. అవసరమైన భూమి, ఇతర మౌలిక సౌకర్యాల కల్పనకు సిద్ధంగా ఉన్నామని తెలిపామన్నారు.. రాష్ట్ర ప్రభుత్వం తరపున అన్ని విధాలా సహకారం అందిస్తామని హామీ ఇచ్చామన్నారు. వారు తమ ఆహ్వానంపై సానుకూల రీతిలో స్పందించారన్నారు. రాయితీలపై చర్చించి, అంతా అనుకూలంగా ఉంటే. రాష్ట్రంలో ఎక్కడ ఏర్పాటు చేస్తారనే విషయమై నెల రోజుల్లో స్పష్టత వస్తుందని వివరించారు. రాష్ట్రంలో పెట్రోల్ రిఫైనరీ పరిశ్రమ ఏర్పాటుపై చర్చించామన్నారు. సుమారు రూ.70 వేల కోట్లతో రిఫైనరీ ఏర్పాటు అంశంపై ప్రభుత్వం, బీపీసీఎల్ మధ్య సంప్రదింపులు జరిగిన విషయాన్ని గుర్తు చేసారు.అంతకు ముందు ఆయన టీడీపీ కార్యాలయంలోను మంత్రులుతో ప్రత్యేకంగా మాట్లాడుతూ అధికారంలోకి వచ్చేశామనే అలసత్వాన్ని నేతలు వీడాలని సీఎం చంద్రబాబు సూచించారు. "మంత్రులు కూడా పార్టీ కార్యాలయానికి తరచూ రావడం సేవగా భావించాలి. రోజూ ఇద్దరు మంత్రులైనా వచ్చి కార్యకర్తలకు అందుబాటులో ఉండాలి. వారిని పార్టీ కార్యాకర్తలకు అందుబాటులో ఉండాలి. వారిని పార్టీ కార్యాలయానికి తీసుకొచ్చే బాధ్యత జోనల్ ఇన్‌ఛార్జులదే. వినతులు స్వీకరించి వాటి పరిష్కారాన్ని మంత్రులంతా బాధ్యతగా తీసుకోవాలి. వనతుల స్వీకరణకు ప్రత్యేక వ్యవస్థ ఏర్పాటు చేయాలి. ప్రత్యేక వ్యవస్థతో పాటు ప్రత్యేక కమిటీ కూడా ఏర్పాటు చేస్తా. పార్టీ నేతలెవరూ వ్యక్తిగత దాడులు, కక్ష సాధింపులకు దిగొద్దు.

# సినిమాటోగ్రఫీ మంత్రి దుర్గేష్‌తో మా-ఎపి ప్రతినిధుల భేటీ

**అమరావతి, జూలై 13, ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్ర సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేష్‌తో శనివారం మా- ఎపి (మూవీ ఆర్టిస్ట్స్ అసోసియేషన్, 24 విభాగల యూనియన్) ప్రతినిధులు శనివారం సచివాలయంలో భేటీ అయ్యారు. ఎపిలో సినీ పరిశ్రమ అభివృద్ధిపై సినిమాటోగ్రఫీ మంత్రితో చర్చించిన ప్రధాన అంశాల వివారలను మా-ఎపి వ్యవస్థాపక అధ్యక్షుడు, సినీ దర్శకుడు దిలీప్‌రాజా వెల్లడించారు. ప్రధానంగా మౌలిక సదుపాయాల కల్పనపై తక్షణ చర్యలు తీసుకోవాల్సిందిగా కోరినట్టు తెలిపారు. అమరావతి సినిమా స్టూడియోస్ పేరుతో అమరావతిలో వంద ఎకరాల్లో ప్రభుత్వమే స్టూడియోను నిర్మించాలని అలాగే రాజమహేంద్రవరం, విశాఖబీచ్, తిరుపతిలో కూడా స్టూడియోలు నిర్మించుకునేందుకు ఆసకినత చూసిన నిర్మాతలకు కనీసం పది ఫ్లోర్‌లకు తగ్గకుండా ఏర్పాటు చేసుకునేందుకు తగిన చర్యలు తీసుకోవాల్సిందిగా కోరినట్టు తెలిపారు. నిర్మాతలు, దర్శకులు, నటీనటులు, సాంకేతిక నిపుణులుకు అమరావతిలోనే ఇళ్లస్థలాలను కేటాయిం చాలని విన్నవించినట్టు తెలిపారు. ఆంధ్రాలో 1090 తెలంగాణలో 485 సినిమా థియేటర్లు ఉన్నప్పటికీ ఆంధ్రాలో ఆయా థియేటర్లు మూతబడకుండా ప్రభుత్వం ఆదుకోవాల్సిన అవసరం ఉందనే అభిప్రాయాన్ని వ్యక్తం చేసినట్టుగా తెలిపారు. తాము తెలంగాణకు గానీ వేరెవ్వరికీ గానీ వ్యతిరేకం కాదని, ఆంధ్రాలో సినీ పరిశ్రమ అభివృద్ధి మాత్రం తమ ఏకైక ఎజెండా అని ఆయన స్పష్టం చేశారు.ఈ మేరకు ప్రతిపాదనలను మంత్రికి అందజేసినట్టు తెలిపారు. మంత్రిని కలిసిన ప్రతినిధుల్లో నటుడు మిలటరీ ప్రసాద్, హీరోయిన్ టీనా చౌదరి, మన్నె సత్యనారాయణ తదితరులున్నారు.



మంత్రిని కలిసి ప్రతిపాదనల వినతి పత్రం అందజేస్తున్న ఎపి-మా నేతలు

# ప్రజల నుంచి నేరుగా వినతులు స్వీకరించిన సిఎం చంద్రబాబు



**అమరావతి, జూలై 13, ప్రభాతవార్త ప్రతినిధి:** టిడిపి కేంద్ర కార్యాలయంలో వందల మంది నుంచి సిఎం చంద్రబాబునాయుడు వినతులు స్వీకరించారు. ప్రతి శనివారం పార్టీ కార్యాలయానికి వెళుతున్న సిఎం శనివారం ఉదయం పార్టీ కార్యాలయానికి చేరుకుని తన కోసం వేచి ఉన్న ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. ముందుగా గేటు వద్ద రాజమండ్రి నుంచి వచ్చిన దివ్యాంగుల నుంచి వినతి పత్రాలు తీసుకున్నారు. అనంతరం మీడియా రూంలో ప్రజలను, కార్యకర్తలను, వివిధ సమస్యలపై వచ్చిన వారిని కలిశారు. ఆరోగ్య సమస్యలు, భూవివాదాలు, వ్యక్తిగత సమస్యలపై ప్రజలు సిఎంకు విన్నవించారు. కార్యకర్తలు, నేతలు నామినేటెడన పదవుల్లో తమకు అవకాశం ఇవ్వాలని సిఎం చంద్రబాబును కోరారు. నాడు తెలుగుదేశం ప్రభుత్వంలో పనిచేసిన బీమా మిత్రలు తమను మళ్లీ విధుల్లోకి తీసుకోవాలని కోరారు. విజయవాడకు చెందిన షేక్ ఆసిన్, మహ్మద్ ఇంతియాజ్ రాజధాని అమరావతి కోసం రూ.లక్ష విరాళంగా అందించారు. ఫర్నిచర్ షాపు నడుపుతున్న వీరు రూ.లక్ష విరాళం ఇవ్వటాన్ని సిఎం చంద్రబాబు అభినందించారు. ఈ కార్యక్రమంలో పార్టీరాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు, ఎమ్మెల్సీ అశోక్‌బాబుతో సహా పలువురు నేతలు పాల్గొన్నారు. గుంటూరుకు చెందిన వెచ్చా ప్రీతమ్ దంపతులు తమ పాప హితైషీను తీసుకువచ్చి సిఎం చంద్రబాబును కలిశారు. ఏడాది వయసున్న హితైషీ తీవ్రమైన వ్యాధితో బాధపడుతోంది. స్పైనల్ మసక్యులర్ అట్రోఫీ అనే ప్రాణాంతక వ్యాధతో బాధపడుతున్న పాపకు చికిత్స కోసం వారు సిఎంను కలిశారు. పాపకు ఉన్న జబ్బు నయం కావాలి అంటే జోల్‌జెన్స్‌మా అనే ఇంజక్షన్ ఇవ్వాల్సి ఉంటుంది. దీని ధర రూ.16 కోట్లు కావటంతో తల్లిదండ్రులు సాయం కోసం ప్రయత్నాలు చేస్తున్నారు. ఇప్పటికే ఫండ్ రైజింగ్ కార్యక్రమం కూడా చేపట్టాలరు. మరో నెల రోజుల్లో ఈ చికిత్స అందించాల్సి ఉందని తల్లిదండ్రులు సిఎంకు తెలిపార. దీనిపై వెంటనే పరిశీలన జరుపుతామని సిఎం వారికి హామీనిచ్చారు. అనంతరం తన ఛాంబర్‌లో నేతలను చంద్రబాబు కలిశారు. పార్టీ అంశాలపై వారితో చర్చించారు.

# సిఐ గోవిందరావుపై హోంమంత్రి అనిత సీరియస్



**ఆరిలోవ, జూలై 13, ప్రభాతవార్త** విశాఖ సిటీ పరిధిలోని ఆరిలోవ పోలీస్‌స్టేషన్ సిఐ గోవిందరావుపై ఎపి హోంమంత్రి అనిత సీరియస్ అయ్యారు. ఇటీవల కాలంలో ఆ పోలీస్‌స్టేషన్ నుంచి ఫిర్యాదులధికంగా వస్తుండడంతో జాగ్రత్తగా ఉండాల్సిందేనని సిఐని హెచ్చరించారు. కేసుల పరిష్కారంలో నిర్లక్ష్యం వీడాలని సూచించారు. ఫిర్యాదీలపట్ల మర్యాదపూర్వకంగా వ్యవహరించి, ప్రజలకు జవాబుదారీగా ఉండాలన్నారు.

పోలీస్ శాఖకు చెడ్డపేరు తెస్తే సహించేది లేదన్నారు. విశాఖలోని హోంమంత్రి స్వగృహంలో ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆరిలోవ, త్రీటౌన్, పిఎంపాలెం పోలీస్‌స్టేషన్ల నుంచి అధిక ఫిర్యాదులొస్తున్నాయని అనిత తెలిపారు. ఆరిలోవ సిఐ గోవిందరావును పిలిపించి మాట్లాడారు.

ప్రజలకు సహాయంచేసే విషయంలో ముందుండాలంటు సూచించారు.

# ఉచిత చేపపిల్లల పథకానికి నోటిఫికేషన్

**హైదరాబాద్, జులై 13, ప్రభాతవార్త:** తెలంగాణలో ఉచిత చేపపిల్లల పథకానికి ప్రభుత్వం చర్యలు చేపట్టింది. ఇందులో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా 26 వేల నీటి వనరుల్లో 86 కోట్ల చేప పిల్లలు, 10 కోట్ల రొయ్య పిల్లలను వేయాలని నిర్ణయించింది. ఇందుకు గాను ప్రస్తుత 2024-25 ఆర్థిక సంవత్సరంలో దాదాపు 114 కోట్ల రూపాయల మేర ఖర్చవుతుందని అంచనా వేసి ఆ మేరకు అధికారులు ప్రతిపాదనలు రూపొందించారు. ఈ మేరకు దీనికి సంబంధిచి మత్స్య శాఖ తాజాగా టెండరు నోటిఫికేషన్ జారీ చేసింది. టెండరు డాక్యుమెంట్ డౌన్‌లోడ్ చేసునేందుకు ఈ నెల 20వ తేదీ మధ్యా హ్నం వరకూ గడువు ఇచ్చింది. దీనికి సంబంధించి మత్స్య శాఖ డైరక్టరు కార్యాలయంలో ప్రీబిడ్డింగ్ సమావేశానిన అధికారులు నిర్వహిం చారు. టెండరు బిడ్లను దాఖలు చేసేందుకు ఈ నెల 15వ తేదీ ఉదయం 11 గంటల నుండి 23వ తేదీ మధ్యాహ్నాం 3 గంటల వరకూ అవకాశం కల్పిం చారు. ఈ గడువు ముగిసిన వెంటనే అరగంటలో బిడ్డింగ్‌లు తెరుస్తారు. చేపపిల్లల టెండర్లనుఈ ప్రొక్యూర్‌మెంట్ కింద నిర్వహించనున్నారు. ఈ టెండర్ల నిర్వహణ జిల్లాల వారీగా కలెక్టర్ల ఆధ్వర్యంలో జరగనుంది.

14-7P□g7exHMNWJQE.qxd:14-7P□g7exHMNWJQE.qxd 01/01/01 7:33 AM Page 1





పాతబస్తీలో మొహరం ఏర్పాట్లను క్షేత్రస్థాయిలో పరిశీలిస్తున్న కొత్వాల్ కొత్తకోట శ్రీనివాస్‌రెడ్డి. చిత్రంలో అదనపు సిపి (శాంతిభద్రతలు) విక్రంసింగ్ మాన్ తదితరులు

# మొహరం ఊరేగింపులో అవాంఛనీయ ఘటనలు జరగనీయొద్దు

## ఏర్పాట్లను క్షేత్రస్థాయిలో పరిశీలించిన కొత్వాల్ కొత్తకోట శ్రీనివాస్‌రెడ్డి

**హైదరాబాద్, జులై 13, ప్రభాతవార్త:** ఈ నెల 17న జరగనున్న మొహరం ఊరేగింపు కోసం జరుగుతున్న ఏర్పాట్లను నగర పోలీసు కమిషనర్ కొత్తకోట శ్రీనివాస్ రెడ్డి శనివారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. పాత బస్తీలోని చార్మినార్, దారుషిఫా, మీర్‌చౌక్, చార్మినార్ సహా ఇతర ప్రాంతాల్లో మొహరం ఊరేగింపు జరగనుం డడం తెలిసిందే. ఈ ఊరేగింపులో సాంప్రదాయ ప్రకారం ఏనుగు కూడా ఉండనుంది. ఈ సందర్భంగా ఆయా ప్రాంతాలలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని కమిషనర్ శ్రీనివాస్‌రెడ్డి పోలీసులను ఆదేశించారు. ఊరేగింపు సాగే మార్గంలో ట్రాఫిక్ మళ్లింపు ముందుగానే సాగాలని, ఎక్కడా ఎలాంటి అవాంఛనీయ ఘటనలు కూడా జరగకుండా జాగ్రత్తగా వ్యవహరించాలని ఆయన ఆదేశించారు.

అనంతరం బీబీకా అలావా వద్ద మొహరం సందర్భంగా ఏర్పాటు చేసిన వేదికను కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి సందర్శించారు. ఈ సందర్భంగా అక్కడి మత పెద్దల నుంచి ఆశీర్వచనాలు అందుకున్నారు. ఇదే సమయంలో ఊరేగింపు కోసం ఎంపిక చేసిన ఏనుగును కూడా ఆయన చూశారు.

ఊరేగింపులో పాల్గొనే ఏనుగు విషయంలో మావాటితోపాటు అటవీ శాఖ అధికారులు జాగ్రత్తగా ఉండాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి వెంట అదనపు పోలీసు కమిషనర్ (శాంతి భద్రతలు) విక్రంసింగ్‌మాన్, సిటీ ట్రాఫిక్ చీఫ్ విశ్వప్రసాద్, దక్షిణ మండల డిసిపి స్నేహ మెహ్రా తదితరులు పాల్గొన్నారు.



శనివారం గాంధీభవన్‌లో మీడియాతో మాట్లాడుతున్న భువనగిరి ఎంపి చామల కిరణ్‌కుమార్‌రెడ్డి

# తెలంగాణలో అధికారంలోకి వస్తామని కలలు కంటున్న కేంద్రమంత్రి

## ప్రజాసంగ్రామ యాత్ర పేరుతో కిషన్‌రెడ్డి పైసల వసూళ్ల యాత్ర చేశాడు

### భువనగిరి ఎంపి చామల కిరణ్‌కుమార్‌రెడ్డి

**హైదరాబాద్, జులై 13, ప్రభాతవార్త:** తెలంగాణలో బిజెపి అధికారంలోకి వస్తుందని కేంద్రమంత్రి ధర్మేంద్రప్రధాన్ కలలు కంటున్నారని భువనగిరి ఎంపి చామల కిరణ్‌కుమార్‌రెడ్డి అపహాస్యం చేశారు. శనివారం గాంధీ భవన్‌లో మీడియాతో మాట్లాడుతూ బిజెపి గాలిలో నాలుగు ఎంపి సీట్లను ఎక్కువ గెలిచిందని అంతమాత్రాన అధికారంలోకి వస్తామనుకోవడం భ్రమ అని ఆయన జోస్యంచెప్పారు. మీ బలం ఎంతో అసెంబ్లీ ఎన్నికలు చెప్పాయి. రేపు స్థానికసంస్థల ఎన్నికలలో తెలుపుతాయని అందులో సున్నా ఫలితాలు వస్తాయని ఆయన ఎద్దేవా చేశారు. ప్రజా సంగ్రామ యాత్ర పేరుతో నువ్వు చేసిన వసూళ్ళు అందరికి తెలుసు, పాదయాత్రపేరుతో పైసల యాత్ర చేశావు నువ్వు మా సిఎం గురించి మాట్లాడుతావా అని ఆగ్రహం వ్యక్తంచేశారు. మా రాహుల్‌కు దమ్ముంది కాబట్టి మీడియా ముందుకు వచ్చిన అడిగిన ప్రశ్నలకు సమాధానం ఇస్తున్నారు. మా రాహుల్‌కు దమ్ముంది కాబట్టి మణిపూర్ బాదితుల వద్దకు వెళ్ళి ఓదార్పు ప్రకటిస్తున్నారు దేశంలో ఎక్కడ ఏం జరిగినా ధైర్యంగా వెళ్ళుతున్నారు నీ మోడీ లాగా రాహుల్‌సెక్యూరిటి వెనకాలదాక్కోలేదు బండిసంజయ్ నీ బడాయి కబుర్లు ఆపు అనిఆయన అన్నారు. ఇంఫాల్ నుంచి ముంబాయివరకు భారత్‌న్యాయ్ యాత్ర చేశారు. కన్యాకుమారి నుంచి కశ్మీర్ వరకు 4000 కి.మి భారత్ జోడోయాత్రను చేశారు రాహుల్‌గాంధీకి దమ్ముంటే ఉస్మానియా యూనివర్సిటికి రావాలని బండి సంజయ్ సవాల్ చేయడం తగదు.

తెలంగాణలో నడిరోడ్డుపై రాజ్యాంగాన్ని అవహేళన చేస్తున్నారని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి అంటున్నారు కానీ ఈ దేశాన్ని రాజ్యాంగాన్ని అవహేళన చేసేది బిజెపి అని ఆయన అన్నారు. పదేళ్ళుగా ప్రజాస్వామ్యయుతంగా ఏర్పాటైన ప్రభుత్వాలను కూల్చిన చరిత్ర మీదని ఆయన ఏకరవు పెట్టారు. సుప్రీంకోర్టుతో బిజెపి కేంద్రపాలకులు చీవాట్లు తిన్నా రాష్ట్రాప్రభుత్వాలను కూల్చివేస్తూ ఇడి సిబిఐ ఇన్‌కంటాక్స్ వంటి సంస్థలతో బెదిరించి ఎమ్మెల్యేలను చేర్చుకొని ప్రభుత్వాలనుకూల్చేసిన బతుకులు మీవి అని ఆయన అన్నారు. ఫిరాయింపులపై నీతులు పలికే కిషన్‌రెడ్డి నాలుగు రోజుల క్రితం మధ్యప్రదేశ్‌లో బిజెపిలోకి కాంగ్రెస్ ఎమ్మెల్యేను చేర్చుకొని మంత్రివర్గంలో చోటు ఇచ్చారని ఆవేదన చెందారు. ఆరుసార్లు కాంగ్రెస్ ఎమ్మెల్యేగా గెలచిన రామ్ నివాస్‌రావత్ ను జులై 9న సిఎం మోహన్ యాదవ్ తన మంత్రివర్గంలోకి తీసుకున్నారని అన్నారు. విజయ్‌పూర్ నుంచి రావత్ కాంగ్రెస్ నుంచి గెలిచారని ఇప్పటి వరకు ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేయలేదని ఆయన అన్నారు. మధ్యప్రదేశ్‌లో మీరు చేసింది రాజ్యాంగహేళన కాదా అన ప్రశ్నించారు. 2014లోతలసాని శ్రీనివాస్‌కు 2018 సబితా ఇంద్రారెడ్డికి మంత్రివర్గంలో చోటు ఇచ్చారని చరిత్రను గుర్తుచేశారు. బిఆర్‌ఎస్ బిజెపి రెండు పార్టీల డిఎన్‌ఏ ఒకటే అని కిరణ్‌కుమార్‌రెడ్డి అన్నారు.

పార్లమెంట్ ఎన్నికలలో ఒక తల్లికి పుట్టిన బిడ్డల్లా ఎంత కలిసిపోయాయో అని ఆశ్చర్యం వ్యక్తంచేశారు. సికిందరబాద్‌లో కిషన్ రెడ్డిఎలా గెలిచారు బిఆర్‌ఎస్ చచ్చిపోయి కిషన్‌రెడ్డికి అవయవ దానం చేశారని అన్నారు.హరీష్‌రావు కెటిఆర్ ఢిల్లీ వేదికపై బిఆర్‌ఎస్ బిజెపితో చర్చలు జరిపారని ఆరోపించారు. బిఆర్‌ఎస్ రాజ్యసభ ఎంపిలను బిజెపిలోకి చేర్పించడానికి యత్నం చేస్తున్నారని ఆయన అన్నారు. గతంలో తెలుగుదేశం అనుసరించిన వ్యూహం తెలంగాణలో బిఆర్‌ఎస్ అమలు చేస్తున్నదని ఆయన అన్నారు.

# బైరాగిగూడలోని ఓ ఇంట్లోకి దూసుకొచ్చిన బుల్లెట్

## భయాందోళనలో కుటుంబసభ్యులు

**హైదరాబాద్ (నార్సింగి), జులై 13, ప్రభాతవార్త :** గండిపేట మండలం బైరాగిగూడ గ్రామంలోని ఓ ఇంట్లోకి బుల్లెట్ దూసుకు వచ్చింది. ఈ సంఘటన నార్సింగి పోలీసు స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసులు, ఇంటి కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం.. నార్సింగి మున్సిపల్ పరిధిలోని బైరాగిగూడ గ్రామంలో ఉన్న ఆర్.కె.అద్వైత్ అపార్ట్‌మెంట్ ఐదో అంతస్థులో సిద్దార్థ ఇళ్లు ఉంది. శనివారం ఉదయం ఆయన ఇంటి కిటికి అద్దాలను చీల్చుకొని, పెద్ద శబ్దం చేస్తూ ఓ బుల్లెట్ వచ్చి పడింది. అదృష్ణవశాత్తు ఆ సమయంలో అక్కడ ఎవరూ లేరు. ఆ బుల్లెట్ వచ్చిన సమయంలో మనుషులు ఉంటే ప్రాణాపాయం కూడా సంభవించే ప్రమాదం ఉండేదన్నారు. కిటికి అద్దాలు పగులిన శబ్దం రావడంతో కుటుంబ సభ్యులు ఎవరైనా రాళ్లతో కొట్టారా? అని పరిశీలించారు. ఇంట్లో లభించిన బుల్లెట్‌ను చూసి షాక్ తిన్నారు. వెంటనే ఈ బుల్లెట్ విషయంను నార్సింగి పోలీసుల దృష్టికి తీసుకెళ్లారు. భవిష్యత్తులో మరోమారు ఇలాంటి ప్రమాదం జరుగకుండా చూడాలని పోలీసులను కోరారు. ఈ ఇంటికి కొద్ది దూరంలోని మిలిట్రీ ఏరియా ఉంది. అక్కడ నిత్యం జవాన్లు గన్ ఫైరింగ్ ప్రాక్టీస్ చేస్తుంటారు. అది మిస్ అయ్యి వీరి ఇంట్లోకి దూసుకు వచ్చి ఉంటుందని పోలీసులు అనుమానిస్తున్నారు. బుల్లెట్‌ను తీసుకొని, బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు నార్సింగి పోలీసులు తెలిపారు.

# అమృత్ పథకం నిధుల టెండర్లలో భారీగా అవినీతి

## గ్లోబల్ టెండర్లలో 40శాతం లెస్‌కు పనులు చేయడానికి ముందుకురాకపోతే రాజీనామా

### బిజెపిఎల్‌పి నేత ఏలేటి మహేశ్వర్‌రెడ్డి

**హైదరాబాద్, జులై 13, ప్రభాతవార్త:** కేంద్ర సర్కార్ ఇచ్చిన అమృత్ పథకం నిధుల టెండర్లలో భారీగా అవినీతి జరిగిందని, ఈ అవినీతిని నిరూపించేందుకు సిద్దంగా ఉన్నానని బిజెపి ఎల్‌పి నేత ఏలేటి మహేశ్వర్‌రెడ్డి అన్నారు. శనివారం బిజెపిఎల్‌పి కార్యాలయంలో మీడియాతో మాట్లాడారు. అమృత్ పథకంలో గ్లోబల్ టెండర్‌లలో 40శాతం లెస్‌కు పనులు చేయడానికి కాంట్రాక్టర్లు ముందుకు రాకపోతే నేను రాజీనామా చేస్తానన్నారు. ఈ విషయంలో రాష్ట్ర ప్రభుత్వానికి చెవిటి వాడి ముందు శంఖం ఊదినట్లుగా ఉందన్నారు. జవాబుదారి తనం లేదు, పారదర్శకత లేదన్నారు. ప్రజాపాలన పేరు మీద రాక్షస రాజ్యం నడుస్తోందన్నారు. రేవంత్ అవినీతి పాలనపై బిజెపి పోరాటం చేస్తుందన్నారు. ప్రజాక్షేత్రంలో వాటిని బయటపెడతామన్నారు. దొంగలు పోయి గజదొంగలు వచ్చినట్లుగా పరిస్థితి తయారైందన్నారు. రాష్ట్రంలో రేవంత్‌బాబా దజను దొంగల పాలన నడుస్తోందంటూ ఘాటు వ్యాఖ్యలు చేశారు. ప్రజలకు తెలియకుండా దొంగ జిఓలు జారీ చేస్తున్నారన్నారు. బిఆర్‌ఎస్ ఎమ్మెల్యేలను బెదిరించి కాంగ్రెస్‌లో చేర్చుకుంటున్నారన్నారు. బిఆర్‌ఎస్ ఎమ్మెల్యేలు చాలా మంది బిజెపితో టచ్‌లో ఉన్నారని, అయితే రాజీనామా చేసి రావాలని షరతు ఉండడంతో వెనకడుగు వేస్తున్నారేమోనని తెలిపారు. రాష్ట్రంలో ఎప్పుడైనా ఏదమైనా జరగవచ్చునన్నారు. కొడంగల్ ఎత్తిపోతల పథకానికి గ్లోబల్ టెండర్లు పిలవాల్సిందేనని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో దొంగలు పడ్డారని, పట్టపగలే దోచుకుంటున్నారన్నారు. అతి తక్కువ కాలంలో అప్రతిష్టను కాంగ్రెస్ ప్రభుత్వం మూటకట్టుకుందన్నారు.

# రాష్ట్రంలోనే తొలి కంటైనర్ ఆస్పత్రి ములుగులో ప్రారంభం

## కెజిబివి తరగతి గదులు, వసతిగృహాన్ని ప్రారంభించిన మంత్రి సీతక్క

### పోడుభూముల పట్టాలకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్న ప్రభుత్వం

**ములుగు, జులై 13, ప్రభాతవార్త :** విద్యార్థులకు సంపూర్ణ విద్యను అందిం చాలని, విద్యార్థులు విద్యతోపాటు సమాజంపై కూడా అవగాహన పెంచుకో వాలని పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి గ్రామీణ నీటి సరఫరా స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క అన్నారు. గోవిందరావుపేట మండలం చల్వాయి లో 135.00 లక్షల రూపాయలు, తాడ్వాయి మండలంలో 205.00 లక్షల రూపాయలు సమగ్ర శిక్ష నిధులతో నూతనంగా నిర్మించిన కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయ తరగతి గదులు, వసతిభవనాన్ని మంత్రి సీతక్క ప్రారంభించి మాట్లాడారు. కస్తూర్బాగాంధీ బాలికల విద్యాలయంలో విద్యార్థులకు అన్ని ఏర్పాట్లు, సదుపాయాలు కల్పిస్తున్నామని పదవ తరగతి నుంచి కస్తూర్బా గాంధీ పాఠశాలలను అప్‌గ్రేడ్ చేసి ఇంటర్మీడియట్ విద్య అందించడం జరుగుతుందని తెలిపారు. విద్యార్థులను అనుమతి లేకుండా బయటికి పంపకూడదని విద్యాలయ అధికారులను ఆదేశించారు. గ్రౌండ్ లేవలింగ్ బోర్స్ సమస్యలను త్వరలోనే పరిష్కరిస్తామని తెలిపారు.

**ప్రజాదర్బారులో పాల్గొన్న మంత్రి సీతక్క**

తాడ్వాయి మండలంలోని లింగాల గ్రామంలో ప్రజా దర్బార్‌లో మంత్రి పాల్గొ న్నారు. గిరిజన ప్రాంతంలో ఉన్నా సమస్యలను పరిష్కరించడానికి ప్రభుత్వం ముందడుగు వేస్తుందని ప్రతి సీతక్క అన్నారు. కొత్త పోడు కొట్టడం మానేసి ప్రతి ఒక్కరూ బాధ్యతగా మొక్కలను పెంచాలన్నారు. ప్రభుత్వం త్వరలో పోడు భూములకు పట్టాలు ఇచ్చేందుకు ప్రణాళికలు సిద్దం చేస్తుందన్నారు. జిల్లా కలెక్టర్ దివాకర్ టీ.ఎస్.ఎస్పీ. శబరీష్, అదనపు కలెక్టర్ స్థానిక సంస్థల పి.శ్రీజలతో కలిసి ప్రజా దర్బార్ కార్యక్రమాన్ని నిర్వహించారు.



లింగాల, లవ్వల, బందాల, కొడిశాల గ్రామాలకు చెందిన ప్రజల నుంచి పోడు భూముల పట్టాలు, జీసీసీ డిపో ఏర్పాటు, రహదారి సౌకర్యం, విద్యుత్ ఏర్పాటు, బస్సు రవాణా సౌకర్యం వంటి సమస్యలపై దరఖాస్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ గిరిజన ప్రాంతాలలో నెలకొన్న సమస్యలను త్వరలోనే పరిష్కరిస్తామని, వికలాంగులకు సదరం క్యాప్, ఏర్పాటు చేస్తామని తెలిపారు.

**రాష్ట్రంలోనే తొలి కంటైనర్ ఆస్పతి ప్రారంభించిన మంత్రి**

రాష్ట్రంలోనే తొలి కంటైనర్ ఆస్పత్రిని (ఆరోగ్య ఉప కేంద్రం) మంత్రి సీతక్క, జిల్లా కలెక్టర్ దివాకర్ టి.ఎస్. ఎస్పీ శబరీష్, అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు, పి.శ్రీజలతో కలసి ప్రారంభించారు. సమీపంలో ఉన్న ఐదు గ్రామా లకు ఈ కంటైనర్ ఆసుపత్రి అందుబాటులో ఉంటుంది. ఏజెన్సీ ప్రాంతంలో సీజనల్ వ్యాధులుపై ప్రత్యేక దృష్టితో ఐదు మారుమూల గ్రామాల కోసం రాష్ట్రంలోనే తొలి కంటైనర్ ఆసుప్రతి అందుబాటులో ఉంటుంది.

ఏజెన్సీ ప్రాంతంలో సీజనల్ వ్యాధులపై ప్రత్యేక దృష్టితో ఐదు మారుమూల గ్రామాల కోసం రాష్ట్రంలోనే తొలి కంటైనర్ ఆసుపత్రి (ఆరోగ్య ఉపకేంద్రం) ను ఏర్పాటు చేసి ప్రజలకు వైద్యసేవలు అందిస్తున్నామని మంత్రి సీతక్క తెలిపారు.అనంతరం మంత్రి పోచపూర్‌లోని గురుకులాన్ని పరిశీలించారు. ఉపాధ్యాయులు సమయపాలన పాటించాలని పిల్లలకు అందించే ఆహారంలో నాణ్యత పాటించాలని ఉపాధ్యాయులకు సూచించారు.

# జిఓ 317 సవరణ కోసం 52,235 దరఖాస్తులు

## వీటిలో స్థానికత కోల్పోయిన 30 వేల ఉద్యోగులు

### పరిష్కారంపై సర్కార్ దృష్టి

**హైదరాబాద్, జులై 13, ప్రభాతవార్త:** జిఓ 317కు సంబంధించి తమకు న్యాయం చేయాలని కోరుతూ రాష్ట్ర ప్రభుత్వానికి ఇప్పటి వరకూ 52,235 మంది అధికారులు, ఉద్యోగులు దరఖాస్తు చేసుకున్నారు. వీరిలో 30 వేల మంది స్థానికతను కోల్పోయిన వారు ఉండటం విశేషం. శాఖల వారీగా వచ్చిన దరఖాస్తుల వివరాలను సాధారణ పరిపాలన శాఖ రఘునందర్‌రావు సంబంధిత శాఖలకు పంపించారు. వీటిని పరిశీలించి ఫార్మాట్ ప్రకారం రిపోర్ట్ ఇవ్వాలని అన్ని శాఖల అధికారులకు సూచించారు. ఈ దరఖాస్తుల్లో ఎక్కువగా వ్యవసాయ, విద్య, హోం, రెవెన్యూ, హెల్త్, పంచాయితీరాజ్ శాఖలకు సంబంధించిన దరఖాస్తులు ఉన్నాయి. కాగా ఇప్పటికే 317 జిఓపై రాష్ట్ర ప్రభుత్వం దృష్టిసారించింది. ఇందు కోసం ప్రత్యేకించి మంత్రివర్గ ఉప సంఘాన్ని నియమించింది. పలుమార్లు భేటీ అయిన ఈ ఉప సంఘం ఇటీవల కొన్ని నిర్ణయాలు తీసుకుంది. ఇందులో బాగంగా స్పౌజ్, మెడిక్, మ్యూచువల్, కేంద్ర ప్రభుత్వ ఉద్యోగుల భార్య లేదా భర్త చేసుకున్న దరఖాస్తులపై కమిటీ సానుకూలత కనపరచింది. చేసుకున్న దరఖాస్తులను సంబంధిత శాఖాధిపతులకు పంపించాల్సిందిగా మంత్రివర్గ ఉప సంఘం సాధారణ పరిపాలన శాఖ అధికారులను ఆదేశించింది. మిగిలిన ధరఖాస్తులను వివిధ శాఖలకు పంపి, వాటిని పరిశీలించిన తర్వాత తిరిగి తమ దృష్టికి తీసుకురావాలని స్పష్టం చేసింది. ఈ నేపథ్యంలో సాధారణ పరిపాలన అధికారులు దరఖాస్తులు సంబంధిత శాఖలకు పంపించారు. కాగా గత ప్రభుత్వం కొత్తగా ఏర్పాటు చేసిన జిల్లాలు, జోన్లు, మలీన జోన్లకు ఉద్యోగాలను సర్దుబాటు చేసేందుకు 2021, డిసెంబరు 6న 317 జిఓ జారీ చేసింది. ఈ జిఓ ప్రకారం ఉద్యోగులు కొత్తగా ఏర్పడిన జిల్లాలు, జోన్లు, మల్టీ జోన్లలో తాము కోరుకున్న చోటుకు వెళ్లేందుకు ఆఫ్షను ఎంచుకునే వీలు కల్పించింది. అయితే పోస్టింగ్ విషయంలో సీనియార్టీకి ప్రాధాన్యత ఇవ్వడం వివాదాస్పదమైంది. సీనియర్లు డిమాండ్ ఉన్న చోటుకు వెళ్తే మిగిలిన వారికి అవకాశం ఉండదు. దాంతో సొంత జిల్లాలకు చెందిన వారైనప్పటికీ, కోరుకున్న ప్రాంతంలో పోస్టింగ్ లభించదు. ఫలితంగా ఉద్యోగుల ప్రమోషన్లు, పే స్కేల్స్ వంటి వాటిపై తీవ్ర ప్రభావం చూపనుంది. దాంతో ప్రభుత్వ ఉద్యోగులు 317 జిఓను తీవ్రంగా వ్యతిరేకించారు. దీంతో దీనిపై ఫోకస్ పెట్టిన కాంగ్రెస్ సర్కార్ ఈ జిఓపై మంత్రివర్గ ఉప సంఘాన్ని ఏర్పాటు చేసి సమస్యను పరిష్కరించే దిశగా చర్యలు చేపట్టింది.

# ప్రభుత్వ సంస్థలతోనే ప్రజాసంక్షేమం సాధ్యం

## విద్యుత్ సంస్థలను ప్రైవేట్‌కు అప్పగిస్తే కేంద్రంపై పోరాటం

### విద్యుత్ ఉద్యోగుల ఆత్మీయ సభలో ఎంపి మల్లు రవి



**హైదరాబాద్, జులై 13, ప్రభాతవార్త:** ప్రభుత్వసంస్థలున్నప్పుడే ప్రజా సంక్షేమమే సాధ్యమని రైతులకు ఉచిత కరెంట్,గృహజ్యోతి లబ్ధిదారులకు 200 యూనిట్లు ఉచిత విద్యుత్ కాంగ్రెస్‌తోనే సాధ్యమవుతుందని ఎంపి మల్లురవి అన్నారు. కేంద్రం విద్యుత్ సంస్థలను ప్రైవేట్‌కు అప్పగిస్తే ఊరుకోమని ఉద్యోగులు కేంద్ర ప్రభుత్వంపై ఎలాంటి పోరాటాలు చేసిన అండగా నిలుస్తామన్నారు. తెలంగాణ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ 1104 యూనియన్ ఆధ్వర్యంలో శనివారం ఖైరతాబాద్ మింట్‌కాంపౌండ్‌లోని 1104 కార్యాలయంలో మల్లురవికి ఆత్మీయ సన్మానసభ నిర్వహించి సత్కరించారు. ఈసందర్భంగా మల్లురవి మాట్లాడుతూ కార్మికుల సంక్షేమమే లక్ష్యంగా 70ఏళ్లుగా పనిచేస్తున్న ఏకైక యూనియన్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ 1104 యూనియన్ అన్నారు. పరిస్థితులకు అనుగునంగా మారినప్పుడే ప్రజల్లో గుర్తింపు ఉంటుందన్నారు. అదేవిధంగా యూనియన్లు కార్మికుల సమస్యలపై పోరాడితే వారే అండగా నిలుస్తారన్నారు. ప్రభుత్వాలు మారినా ప్రభుత్వ సంస్థలు మారవని ..ఏప్రభుత్వాలు వచ్చినా కార్మికుల సమస్యల పరిష్కారమే ఎజెండాగా యూనియన్లు పనిచేయాలన్నారు.

**పదోన్నతులు కల్పించిన తర్వాతే బదలీలు చేపట్టాలి : జి.సాయిబాబా**

విద్యుత్ సంస్థల్లో ఉద్యోగులకు పదోన్నతులు కల్పించిన తర్వాతే బదిలీలు చేపట్టాలని తెలంగాణ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జి.సాయిబాబా డిమాండ్ చేశారు. మార్చిలోనే ఈఅంశాన్ని సిఈసి మీటింగ్‌లో పెట్టినా ఇప్పటివరకు యాజమాన్యం నుంచి ఎలాంటి ప్రకటన రాలేదన్నారు. 5ఏళ్లుగా ప్రమోషన్లు పెండింగ్‌లో ఉన్నాయని, ఈమార్చి నుంచి ఉద్యోగుల పదవివిరమణ ప్రారంభం కావడం ఉద్యోగులు తీవ్రంగా నష్టపోతున్నారన్నారు. ప్రభుత్వంతో ముందుగా చర్చల ద్వారానే సమస్యలు పరిష్కరించుకునే ప్రయత్నాలు చేస్తామని అప్పటికీ స్పందించకపోతే ఆందోళన చేపడతామన్నారు.

# ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల డిమాండ్లను పరిష్కరించాలి

## ఎంపిలు, ఆర్.కృష్ణయ్య, ఈటల డిమాండ్

**హైదరాబాద్, జులై 13, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ప్రభుత్వ సంస్థల్లో 2లక్షలకుపైగా ఉన్న ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల డిమాండ్లను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని ఎంపిలు, ఆర్.కృష్ణయ్య ఈటెల రాజేందర్‌లు డిమాండ్ చేశారు. ఈమేరకు శనివారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో తెలంగాణ ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల జేఏసీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రౌండ్‌టేబుల్ సమావేశానికి వారు హాజరై ప్రసంగించారు. ముందుగా ఆర్.కృష్ణయ్య మాట్లాడుతూ సమానపనికి సమాన వేతనం ఇవ్వాలని ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల కోసం ఏళ్లుగా పోరాటం చేస్తున్నామన్నారు. సిఎం రేవంత్‌రెడ్డి ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల భాదలను గుర్తించి వారిని కాంట్రాక్టు ఉద్యోగులుగా మార్చి కనీసం 25వేల జీతం ఇవ్వాలన్నారు. గతంతో ఇదేఅంశంపై పార్లమెంట్‌లో సైతం ప్రస్తావించానని తెలిపారు. కావున ఉద్యోగులకు ఉద్యోగభద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. ఈటెల రాజేందర్ మాట్లాడుతూ ప్రభుత్వం కార్యాలయాల్లో లక్షల జీతాలు తీసుకుంటున్న ఆఫీసర్లు చేయని పనులను ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులు చేస్తారన్నారు.కావున వారికి ఉద్యోగ భద్రత అవసరమన్నారు. ప్రభుత్వ ఉద్యోగుల్లాగానే వీళ్ల కుటుంబసభ్యులకు ఏదైనా ఆరోగ్యపరమైన సమస్య వస్తే వారికి హెల్త్‌కార్డులు ఇవ్వాలన్నారు. అలాగే ఆటో మెటిక్ రెన్యూవల్, పిఆర్‌సి వంటివి వర్తింపచేయాలన్నారు. అంతేకాకుండా డిపార్ట్‌మెంట్‌లు ఏజెన్సీలతో సంబంధం లేకుండా వారికి నేరుగా జీతాలు ఇవ్వాలన్నారు.

# కాంగ్రెస్ అధికారంలోకొచ్చి ఆర్నెల్లయినా ఆరు గ్యారెంటీలు అమలు కాలేదు

## ఎక్స్(ట్విటర్)లో మెదక్ ఎంపి రఘునందన్‌రావు

**హైదరాబాద్, జులై 13, ప్రభాతవార్త:** కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఆరు నెలలు పూర్తయినా ఆరు గ్యారెంటీలు అమలు కాలేదని మెదక్ ఎంపి రఘునందన్‌రావు విమర్శించారు. ఈ మేరకు ట్వీట్ చేశారు. ఇవి గుర్తుకు ఉన్నాయయా ఎవరికైనా? రాష్ట్ర ప్రజలు లైనులో నిలబడి ఫామ్ నింపి ఆరు నెలలు అయిందన్నారు. కానీ ఆరు గ్యారెంటీలు మాత్రం అమలు కాలేదన్నారు. పార్టీ ఫిరాయింపుల మీద ఉన్న శ్రద్ధ ఇచ్చిన హామీల మీద లేకపోయే ఇదేనా తెలంగాణ ప్రజాపాలన అంటూ ప్రశ్నించారు.



ఉప్పల్‌లో జరిగిన వివాహిత హత్య కేసు వివరాలు వెల్లడిస్తున్న ఎసిపి ఎస్.చక్రపాణి, సిఐ ఎలక్షన్‌రెడ్డి తదితరులు

# మహిళ హత్యకు దారితీసిన టిక్‌టాక్ విడియోలు!

## 12 గంటలో నిందితుడి పట్టివేత

**హైదరాబాద్ (ఉప్పల్), జులై 13, ప్రభాతవార్త :** ఉప్పల్‌లో శుక్రవారం హత్యకు గురైన ఒడిశా మహిళ హత్య కేసును రాచకొండ పోలీసులు చేధించారు. భార్య టిక్‌టాక్ విడియోలు తీసి సోషల్ మీడియాలో పెట్టడం, భర్తను సరిగ్గా పట్టించుకోకపోవడంతోనే ఆమెను హత్య చేసినట్లు నిందితుడి అంగీకరించాడు. శనివారం ఉప్పల్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఎసిపి ఎస్.చక్రపాణి, సిఐ ఎలక్షన్‌రెడ్డి హత్య కేసు వివరాలు వెల్లడించారు. ఒడిశా లోని కేంద్రపర మండలం, అయాబా గ్రామానికి చెందిన నప్రదీప్‌బోలా ఉప్పల్‌లోని కోణార్క్ టిపిన్ సెంటర్‌లో వంట మాస్టర్‌గా చేరినట్లు తెలిపారు. డ్యూటీ నుంచి ఇంటికి వచ్చిన భర్తను మధుస్మిత పట్టించుకోకపోవడం, టిక్‌టాక్ విడియోలు చేసి సోషల్ మీడియాలో పెట్టడంతో పలుమార్లు మందలించినా ఉపయోగం లేకపోయింది. గత ఆదివారం భార్యభర్తల మధ్య గొడవ జరిగిందని, దీంతో రోటిమేకర్ బండతో తలపై కొట్టడంతో అపస్మార కస్థితిలోకి చేరినట్లు తెలిపారు. అనంతరం ఆమెను చున్నీతో ఉరివేసి హత్య చేసి గోనె సంచిలో కుక్కి బాత్‌రూమ్‌లో పెట్టినట్లు తెలిపారు. నిందితుడు పనిచేసిన టిపిన్ సెంటర్ నిర్వహకుడు ఇచ్చిన సమాచారం ఆధారంగా బేగం పేటలో నిందితుడిని పట్టుకున్నట్లు తెలిపారు. నిందితుడిని 12 గంటలలోనే పట్టుకున్న సిఐ ఎలక్షన్‌రెడ్డి, సిఐ మన్మదకుమార్‌లను అధికారులు అభినందించారు. ఉప్పల్ పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

# ప్రపంచంలో అన్నింటికంటే ఎక్కువ రాజ్‌తరుణ్

## వస్తాడన్న నమ్మకంతో పోరాటం చేస్తున్నా

### నా ప్రేమ నిజమైతే వస్తాడు..: లావణ్య



**హైదరాబాద్ (బేగంపేట) జులై 13, ప్రభాతవార్త :** నాకీ ప్రపంచంలో అన్నింటికంటే ఎక్కువ రాజ్‌తరుణ్. వస్తాడో రాడో తెలియదు. వస్తాడన్న నమ్మకంతో పోరాటం చేస్తున్నాను. నా ప్రేమ నిజమైతే వస్తాడు అంటూ లావణ్య మీడియా సమావేశంలో వెల్లడించారు. రాజ్‌తరుణ్, లావణ్య వివాదంలో ఎప్పటికప్పుడు కొత్త ట్విస్టులు చోటు చేసుకుంటున్నాయి. ఈ వివాదంలో లావణ్య తరఫున లాయర్ పోరాటం చేయడానికి రెడీ అయ్యారు. లావణ్య కూడా లాయర్‌తో కలిసి మీడియా ముందుకొచ్చి, తర్వాత పోలీసులకు సాక్ష్యాలు సమర్పించింది.

మాల్వీ మల్హోత్రా వల్లే ఇదంతా చేస్తున్నారు. వాళ్లిద్దరూ మాట్లాడుకుంటు న్నా రు. రాజ్ ప్రస్తుతం మాల్వీ సొంతూరైన మండీలో ఉన్నా డని సమాచారం వచ్చింది. ఆమె వల్లే నన్ను వద్దంటు న్నాడు. రాజ్‌కు మేము ఒక్కసారిగా రూ 70లక్షలు ఇవ్వలేదు. మాది సుమారు పదకొండేళ్ల రిలేషన్. ఇప్పటి వరకూ ఆ మొత్తాన్ని నేను ఇచ్చా. రాజ్ చెడ్డ వాడని నేను అనలేదు. ఇప్పుడు దూరం పెడుతున్నాడనే పోలీసులకు ఫిర్యాదు చేసాను. నా గురించి తప్పుగా మాట్లాడిన తర్వాతే అతడి విషయాలు బయటపెట్టా. వీటిన్నింటికీ ఆధారాలున్నాయి. ఆమె తండ్రి మాట్లాడుతూ.. రాజ్ షూటింగ్స్‌తో బిజీగా ఉండేవాడు. వర్క్‌లైఫ్‌ను దృష్టిలో ఉంచుకుని వీలు కుదిరినపుడు ఫోన్‌లో మాట్లాడేవాళ్లం. బంధుమిత్రుల సమక్షంలో ఘనంగా పెళ్లి చేయాలను కున్నాం. కానీ అతడు విషయాన్ని సాగదీస్తూ వచ్చాడని తెలిపారు. ఆమె తరుపు న్యాయవాది ప్రెస్‌మీట్‌లో పాల్గొన్నారు. ఒకానొక సమయంలో నటి అరియానా లావణ్యకు కాల్ చేసి మాట్లాడారు. వద్దు అంటున్నా అతడి వెంట ఎందుకు పడుతున్నావు. నీ జీవితాన్ని నువ్వెందుకు చూసుకోకూడదని సలహా ఇచ్చారన్నారు. లావణ్య గోవాలో ఈవెంట్ కోసం వెళ్లగా రాజారవీంద్ర ఫోన్‌చేసి నువ్వు లేకపోతే రాజ్‌తరుణ్ గాడితప్పుతున్నాడని చెప్పడంతో ఆమె హైదరాబాద్‌కు వచ్చేసిందన్నారు. దీనికి సంబంధించిన ఆడియో క్లిప్స్ కూడా మా వద్ద ఉన్నాయన్నారు. వాటిని న్యాయస్థానానికి అందజేస్తామన్నారు. రాజ్‌తరుణ్‌ను తన కుటుంబం ఆదుకుందన్న లావణ్య రూ 70లక్షలు ఇచ్చినట్లు ఫిర్యాదులో పేర్కొంది. నటి మాల్వీ పరిచయం అయ్యాకే రాజ్ దూరమయ్యాడని ఇదే విషయాన్ని ప్రశ్నిస్తే మాల్వీతో పాటు ఆమె సోదరుడు మయాంక్ బెదిరించారని తెలిపింది.

14-7pg10.qxd:14-7pg10.qxd 01/01/01 8:24 AM Page 1



# టి20 ట్రోఫీ భారత్ కైవసం



## 3-1తో దక్కించుకున్న సిరీస్

## చితక్కొట్టిన యశస్వీ, గిల్

**న్యూ ఢిల్లీ:** ప్రపంచకప్ విజేత టీమిండియా రెండు వారాల వ్యవధిలోనే మరో సిరీస్‌ను పట్టేసింది. సీనియర్ ప్లేయర్లు లేకుండానే జింబాబ్వే టూర్‌కు వెళ్లిన యంగ్ ఇండియా అదరగొట్టింది. జింబాబ్వేతో ఐదు టీ 20ల సిరీస్‌ను మరో మ్యాచ్ మిగిలి ఉండానే 3-1 తేడాతో టీ 20 ట్రోఫీని భారత్ సొంతం చేసుకుంది. శనివారం జరిగిన నాలుగో టీ 20లో టీమిండియా 10 వికెట్ల తేడాతో ఘన విజయం సాధించింది. జింబాబ్వే నిర్ధేశించిన 153 పరుగుల లక్ష్య ఛేదనలో బరిలోకి దిగిన టీమిండియా కుర్రాళ్లు ఈ మ్యాచ్‌లో తమ ప్రతాపం చూపించారు. ఓపెనర్లు యశస్వీ జైస్వాల్ 93 పరుగులతోనూ, శుభ్‌మన్ గిల్ 58 పరుగులతో నాటౌట్‌గా ఆతిధ్య జట్టు బౌలర్లకు చుక్కలు చూపించారు.

తొలి ఓవర్ నుంచే ఔండరీలతో విరుచుకుపడ్డారు. బౌలర్ మారినా బంతి వెళ్లాల్సిందే బౌండరీయే అన్నట్లు చితకొట్టారు. దీంతో ఈ జంట రికార్డు భాగస్వామ్యంతో టీమిండియాను గెలుపు బాట పట్టించింది. తొలి ఓవర్‌లోనే యశస్వీ 15 పరుగులు పిండుకుని తన ఉద్దేశం చాటగా, గిల్ సైతం దూకుడుగా ఆదాడు. దాంతో స్కోర్ బోర్డు పరుగులు పెట్టగా, జింబాబ్వే ఫీల్డర్లు బౌండరీ లైన్‌కు పరుగులు పెట్టారు. 29 బంతుల్లోనే యశస్వీ అర్ధ సెంచరీ సాధించాడు. కెప్టెన్ గిల్ కూడా మెరుపు ఫిఫ్టీతో జింబాబ్వే ఆటగాళ్లను అసహనానికి గురి చేశాడు. ముజరబనీ వేసిన 16వ ఓవర్ రెండో బంతికి యశస్వీ బౌండరీ కొట్టడంతో 10 వికెట్లతో గెలిచిన శుభ్‌మన్ సేన 3-1తో సిరీస్‌ను కైవసం చేసుకుంది. తొలుత టాస్ ఓడి బ్యాటింగ్ చేసిన జింబాబ్వే నిర్ణీత 20 ఓవర్లలో 7 వికెట్ల నష్టానికి 152 పరుగులు చేసింది. సొంతగడ్డపై టీ 20 సిరీస్‌లో వెనుకబడిన జింబాబ్వే నాలుగో మ్యాచ్‌లో పోరాడగలిగే స్కోర్ చేసింది. గత రెండు మ్యాచ్‌ల్లోనూ భారత్ బౌలర్ల ధాటికి చేతులెత్తేసిన బ్యాటర్లు పట్టుదలగా ఆడారు. ఓపెనర్లు తడివనషె మరుమని 32 పరుగులు, వెస్లీ మధెవెరె 25 పరుగులతో శుభారంభం ఇవ్వగా, సికిందర్ రజా 0 కెప్టెన్ ఇన్నింగ్స్ ఆడి స్కోర్ బోర్డును నడిపించాడు. అయితే భారత్ బౌలర్లు వరస విరామాల్లో వికెట్లు తీస్తూ జింబాబ్వే జట్టును కట్టడిచేశారు. చివర్లో డియాన్ యోర్స్ 13 పరు గులు, కల్ఐవ్ మడండే 7 పరుగులతో పోరాడ డంతో జింబాబ్వే నిర్ణీత ఓవర్లలో 7 వికెట్లు కోల్పోయి 152 పరుగలకు పరిమితమైంది. భారత్ బౌలర్లలో ఖలీల్ అహ్మద్ 2 వికెట్లు పడగొట్టాడు.



# నేడు వింబుల్డన్ ఫైనల్

## టాప్ సీడ్‌లు అల్కారజ్‌తో జోకోవిచ్ ఢీ

**న్యూ ఢిల్లీ:** ప్రతిష్టాత్మక వింబుల్డన్ గ్రాండ్‌స్లామ్ టెన్నిస్ టోర్నీ టైటిల్ పోరులో టాప్ సీడ్‌లో తలపడనున్నాయి. ఈ టెన్నిస్ టోర్నీ టైటిల్ పోరు ఆదివారం లండన్‌లో జరిగే ఫైనల్లో డిఫెండింగ్ ఛాంపియన్, స్పెయిన్‌కు చెందిన మూడో సీడ్ కార్లోస్ అల్కారజ్‌తో సెర్బియా దిగ్గజం రెండో సీడ్ జోకోవిచ్ అమీతుమీ తేచ్చుకోనున్నాడు. గత ఏడాది కూడా వీరిద్దరి మధ్యే ఫైనల్ జరగ్గా అల్కారజ్ ఛాంపియన్‌గా నిలిచాడు. కాగా రికార్డు స్థాయిలో 25వ గ్రాండ్‌స్లామ్ సింగిల్స్ టైటిల్ కోసం వీరిద్దరి మధ్య టైటిల్ పోరు ఆసక్తికరంగా మారింది. ఇక స్పెయిన్ నయా సంచలనం అల్కారజ్ వరుస విజయాల ప్రస్థానం దిగ్విజయంగా కొనసాగుతోంది. ఇటీవలె ఫ్రెంచ్ ఓపెన్‌లో టైటిల్‌తో మెరిసిన అల్కారజ్ తాజాగా లండన్ వేదికగా జరుగుతున్న సెమీస్‌లో వింబుల్డన్ ఫైనల్ పోరుకు దూసుకెళ్లాడు. డిపెండింగ్ ఛాంపియన్‌గా బరిలోకి దిగిన ఈ 21 ఏండ్ల స్పెయిన్ నయాబుల్ తనకు తిరుగు లేదని ఘనంగా చాటిచెప్పాడు. పురుషుల సింగిల్స్ సెమీ ఫైనల్లో మూడో సీడ్ అల్కారజ్ 6-7 (1-7), 6-3, 6-4, 6-4తో మెద్వడెవ్‌పై అద్భుత విజయంసాధించాడు. మూడు గంటల పాటు హోరా హోరీగా సాగిన పోరులో అల్కారజ్ మెద్వడెవ్‌పై పూర్తి ఆధిపత్యం ప్రదర్శించాడు. మెద్వడెవ్‌కు తొలి సెట్ చేజార్చుకున్న అల్కారజ్ మళ్లీ వెనుదిరిగి చూసుకోలేదు. కోర్టులో చిరుతను తలపిస్తూ వరుసగా మూడు సెట్లలో మ్యాచ్‌ను తన సొంతం చేసుకున్నాడు. మరో సెమీస్‌లో రెండో సీడ్ జోకోవిచ్ ఫైనల్స్‌లోకి దూసుకెళ్లాడు. సెమీఫైనల్స్‌లో జోకోవిచ్ 2 గంటల 4 నిముషాల్లో 53, 7-6 (7/2), 6-4తో ఇటలీకి చెందిన 25వ సీడ్ లొరెంజో ముసెట్టిపై గెలుపొందాడు. ఈ మ్యాచ్‌లో జోకోవిచ్ 6ఏస్‌లు సంధించడంతో పాటు, ప్రత్యర్థి సర్వీస్‌ను నాలుగుసార్లు బ్రేక్ చేశాడు. ఇందులో ముసెట్టీపై లవోక విజయం సాధించి ఫైనల్లోకి ప్రవేశించాడు.

# పారిస్ ఒలింపిక్స్ గ్రూపులు ఖరారు



**న్యూ ఢిల్లీ:** పారిస్ ఒలింపిక్స్‌లో బ్యాడ్మింటన్ డ్రాలు ఖరారయ్యాయి. డబుల్ ఒలింపిక్ ఛాంపియన్ పీవీ సింధుతో పాటు, హెచ్‌ఎస్ ప్రణయ్‌కు సులవైన డ్రా ఎదురు కాగా, లక్ష్యసేన్, తనీషా క్యాస్ట్రో, అశ్విని పొనప్ప జోడీకి మాత్రం కఠిన ప్రత్యర్థులతో తలపడనున్నారు. మహిళల సింగిల్స్ ప్రపంచ ర్యాకింగ్స్‌లో ప్రస్తుతం 13వ ర్యాంక్‌లో కొనసాగుతున్న సింధు గ్రూప్ ఎమ్‌లో ఈస్టోనియకు చెందిన క్రిస్టిన్ కుబా, మాల్దీవులుకు చెందిన ఫతిమత్ నబాతోకలిసి బరిలోకి దిగనుంది. మూడో ఒలింపిక్స్ పతకంకోసం పట్టుదలగా ఉన్న సింధుకు ప్రిక్వార్టర్స్‌లో చైనాకు చెందిన హీ బింగ్ జియావో, క్వార్టర్స్‌లో చెన్‌యుఫీ ఎదురుకానున్నారు.

# వరల్డ్ ఛాంపియన్స్‌ఆఫ్ లెజెండ్స్ ఫైనల్స్‌కు భారత్

## ఆస్ట్రేలియాపై ఘన విజయం



**న్యూ ఢిల్లీ:** వరల్డ్ ఛాంపియన్ షిప్ ఆఫ్ లెజెండ్స్-2024 టోర్నీలో ఫైనల్స్‌కు టీమిండియా ఛాంపియన్స్ దూసుకుపోయింది. ఆస్ట్రేలియా ఛాంపియన్స్‌ను ఓడించి టీమిండియా ఛాంపియన్స్ ఫైనల్ బెర్త్‌ను ఖరారు చేసుకుంది. ఇంగ్లండ్‌లోని ఎడ్జ్‌బాస్టన్ క్రికెట్ స్టేడియంలో ఆస్ట్రేలియా ఛాంపియన్స్‌తో జరిగిన సెమీ ఫైనల్లో 86 పరుగుల తేడాతో టిమిండియా ఛాంపియన్స్ ఘన విజయం సాధించింది. తొలుత టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన టీమిండియాకు శుభారంభం దక్కలేదు. అంబటి రాయుడు 11 బంతుల్లో 14 పరుగులు, 3 ఫోర్లు, సురేశ్ రైనా 11 బంతుల్లో 14 పరుగులు, 3 ఫోర్లు చేసి తక్కువ స్కోరుకే వెనుదిరిగారు. ఈ దశలో బ్యాటింగ్‌కు వచ్చిన యువరాజ్‌తో కలిసి ఉతప్ప ఇన్నింగ్స్ చక్కదిద్దాడు. ఊతప్పదూకుడుగా ఆడటం, యువరాజ్ అతనికి సహకరించడంతో స్కోరు బోర్డు పరుగులు పెట్టింది. నాకౌట్ మ్యాచ్‌లో ఆస్ట్రేలియాతో మ్యాచ్ అంటే చెలరేగిపోయే యువరాజ్ 28 బంతుల్లో 59 పరుగులు, 4 ఫోర్లు, 5 సిక్సర్లతో ఈ సారి కూడా విజృంభించాడు. దీంతో 10 ఓవర్లకు జట్టు స్కోరు 101/2కు చేరింది. ఆ తర్వాత ఉతప్ప ఔటైన అనంతరం యువరాజ్ టాప్ గేర్‌లోకి వెళ్లాడు. బౌండరీలు, సిక్సర్లతో హోరెత్తించాడు.

దీనికి తోడు మరోపక్క భారత్ ఆల్ రౌండర్ ఇర్ఫాన్ పఠాన్ విధ్వంసం సృష్టించి, ఆస్ట్రేలియా బౌలర్లను ఊచకోత కోశాడు. ఏడో స్థానంలో బ్యాటింగ్‌కు వచ్చిన పఠాన్ బౌండరీల వర్షం కురిపించాడు కేవలం 19 బంతుల్లోనే పఠాన్ తన హాఫ్ సెంచరీ మార్క్‌ను అందుకున్నాడు. 19 బంతుల్లో 3 ఫోర్లు, 5 సిక్స్‌లతో 50 పరుగులు చేసి పఠాన్ ఔటయ్యాడు. ఇర్ఫాన్ పఠాన్‌తో పాటు, రాబిన్ ఉతప్ప 65 పరుగులు, యూసఫ్ పఠాన్ 51 పరుగులు, యువరాజ్ 59 పరుగులతో హాఫ్ సెంచరీలతో చెలరేగిపోయారు. వీరి నలుగురి విధ్వంసకర ఇన్నింగ్స్ ఫలితంగా టీమిండియా ఛాంపియన్స్ నిర్ణీత 20 ఓవర్లలో 6 వికెట్ల నష్టానికి 254 పరుగుల భారీ స్కోర్ సాధించింది. అనంతరం 255 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన ఆస్ట్రేలియా నిర్ణీత 20 ఓవర్లలో 7 వికెట్లు కోల్పోయి 168 పరుగులకే పరిమితమైంది. ఆస్ట్రేలియా బ్యాటర్లలో టిమ్ పైన్ 32 బంతుల్లో 40 పరుగులు, 2 ఫోర్లు, 3 సిక్సర్లతో తో టాప్ స్కోరర్‌గా నిలిచాడు. ధావల్ కులకర్ణి, పవన్ నేగి తలో రెండు వికెట్లు తీశారు.

# బిగ్ బాష్ షెడ్యూల్ ఫైనల్

## డిసెంబరు 15 నుండి జనవరి 27 వరకూ టోర్నీ

**న్యూ ఢిల్లీ:** ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపిఎల్) తర్వాత అతి పెద్ద లీగ్ అయిన బిగ్ బాష్-2024-25 త్వరలో ప్రారంభం కానుంది. ఇండియన్ ప్రీమియర్ లీగ్ తర్వాత క్రికెట్ ఫ్యాన్స్ ఎక్కువగా ఈ లీగ్ చూడడానికే అసక్తి చూపిస్తారు. ఇప్పటి వరకూ 13 సీజన్‌లు పూర్తి చేసుకున్న బిగ్ బాష్ లీగ్, తాజాగా 14వ సీజన్‌కు సిద్ధమైంది. దీనికి సంబంధించిన షెడ్యూల్‌ను తాజాగా విడుదలచేశారు. ఈ టోర్నీ డిసెంబరు 15వ తేదీ నుండి ప్రారంభమై 2025 జనవరి 27వ తేదీతో ముగియనుంది. ఇక 21న క్వాలిఫైయర్, 22న నాకౌట్, 24న ది ఛాలెంజర్, 27వ తేదీన ఫైనల్స్ జరగనున్నాయి. ఈ మ్యాచ్‌లన్నీ అప్టస్ స్టేడియం, మనుకా ఓవల్, ఎంసిజి, జిఎంహెచ్‌బిఎ, అడిలైట్ ఓవల్, బ్లాండ్‌స్టోన్ అరేనా, ఇఎన్‌జిఐఇ, గబ్బా, మార్వెల్ స్టేడియంలో జరగనున్నాయి. ఈ సీజన్ తొలి మ్యాచ్‌లో పెర్త్ స్కార్చర్స్‌తో మెల్‌బోర్న్ స్టార్స్ తలపడుతోంది. డిఫెండింగ్ ఛాంపియన్‌గా బ్రిస్బేన్ హీట్ బరిలోకి దిగుతుంది. పెర్త్ స్కార్చర్స్, మెల్బోర్న్ స్టార్స్, సిడ్నీ సిక్సర్స్, మెల్బోర్న్ రెనెగేడ్స్, సిడ్నీ థండర్, అడిలైడ్ స్ట్రైకర్స్, బ్రిస్బేన్ హీట్, హోబర్డ్ హరికేన్స్ టైటిల్ కోసంతలపడతాయి. ఇదేసమయంలోఆస్ట్రేలియా స్టార్ఆటగాళ్లు భారత్‌తోబోర్డర్‌గవాస్కర్ సిరీస్ అడనున్నారు.

# ప్రత్యక్ష పన్ను వసూళ్లు రూ.5.74 లక్షల కోట్లు

**న్యూఢిల్లీ, జులై 13:** దేశంలో నికర ప్రత్యక్ష పన్ను వసూళ్లు భారీగా పెరిగాయి. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో జులై 11 వరకు ప్రత్యక్ష పన్ను వసూళ్లు 19.54శాతం వృద్ధి చెంది రూ.5.74 లక్షల కోట్లకు చేరాయని ఆదాయపు పన్ను శాఖ తెలిపింది. 2024 ఆర్థిక సంవత్సరం ఇదే సమయంలో ఈ పన్ను వసూళ్లు రూ.4.80 లక్షల కోట్లుగా ఉన్నాయని పేర్కొంది. నికర ప్రత్యక్ష పన్ను వసూళ్లు రూ.5.74 లక్షల కోట్లలో కార్పొరేషన్ పన్ను రూ.2.1 లక్షల కోట్లు, వ్యక్తిగత ఆదాయపు పన్ను రూ.3.46 లక్షల కోట్లు, సెక్యూరిటీస్ ట్రాన్సాక్షన్ టాక్స్ రూ.16,634 కోట్లు ఉన్నట్లు కేంద్ర ప్రత్యక్ష పన్నుల బోర్డు (సిబిడిటి) వివరించింది. కాగా ప్రభుత్వం 2024-25లో జులై 11 వరకు రూ.70,902 కోట్ల ప్రత్యక్ష పన్ను రీఫండ్‌లను జారీ చేసింది. 2023-24లో జారీ చేసిన రూ.43,105 కోట్లతో పోలిస్తే ఇది 64.49 శాతం పెరిగింది. ప్రత్యక్ష పన్ను వసూళ్లకు సంబంధించి ప్రభుత్వం సవరించిన అంచనాల్లో పూర్తి ఆర్థిక సంవత్సరానికి రూ.21.99 లక్షలకోట్ల వసూళ్లను అంచనా వేసింది. ఒక నిర్దిష్ట సంవత్సరానికి ప్రభుత్వం తన ఆర్థిక లోటు లక్ష్యాన్ని చేరుకోవడంలో సహాయపడుతుంది. కాబట్టి ఆరోగ్యకరమైన పన్ను వసూళ్లు ముఖ్యమైనవి. కేంద్రం మధ్యంతర బడ్జెట్లో ఆర్థిక లోటు 5.2 శాతం లక్ష్యంగా పెట్టుకుంది. స్థూల ప్రాతిపదికన, రీఫండ్‌లను సర్దుబాటు చేయడానికి ముందు, ప్రత్యక్ష పన్ను వసూళ్లు జులై 11 నాటికి రూ.6.45 లక్షల కోట్లుగా ఉన్నాయి. ఇది గత యేడాది ఇదే కాలంతో పోలిస్తే 23.24 శాతం వృద్ధి.




# వాణిజ్యం

# బ్యాంకుల్లో ఆరు రెట్లు పెరిగిన మోసాలు

**ముంబై, జులై 13:** ప్రభుత్వ రంగ బ్యాంకుల్లో 2024 ఆర్థిక సంవత్సరంలో మోసాలు గత యేడాది కంటే దాదాపు ఆరు రెట్లు పెరిగినట్లు ఎనిమిది పిఎస్‌బిల వార్షిక నివేదికలో వెల్లడైంది. 2023 ఆర్థిక సంవత్సరంలో 4,787 మోసాలు జరగ్గా, ఇప్పుడు ఆ సంఖ్య దాదాపు 28వేలకు చేరుకున్నట్లు నివేదిక పేర్కొంది. వీటిలో రుణ పోర్ట్‌ఫోలియో, నెట్‌బ్యాంకింగ్, కార్డులు, డిజిటల్ చెల్లింపులు, ఇతర సైబర్ మోసాలు ఉన్నాయి. బ్యాంకు ఆఫ్ బరోడాకు సంబంధించి ఎఫ్‌వై24లో అత్యధికంగా 12,061 మోసాలు జరగ్గా, గత యేడాది ఎఫ్‌వై23లో 784 కేసులు మాత్రమే నమోదయ్యాయి. పంజాబ్ నేషనల్ బ్యాంకులో ఎఫ్‌వై23లో 289 మోసాలు జరగ్గా ఎఫ్‌వై24లో ఇది 7,112కు పెరిగినట్లు డేటా పేర్కొంది. రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా కూడా ఎఫ్‌వై24 వార్షిక నివేదికలో గత రెండేళ్లుగా ఆన్‌లైన్ మోసాలు సంఖ్య క్రమంగా పెరుగుతుందని పేర్కొంది. నివేదిక ప్రకారం, గత రెండేళ్లలో ఆన్‌లైన్ మోసాల కేసులు 708 శాతం పెరిగి 29,082కి చేరుకున్నాయి. మరోవైపు ప్రభుత్వ రంగ బ్యాంకుల్లో పెద్దదైన స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా మోసాల సంఖ్య తగ్గిందని నివేదించింది. ఎఫ్‌వై23లో 2,755 కేసులు నమోదు కాగా, ఎఫ్‌వై24కి అది 1,586గా ఉంది. ఇది యేడాది ప్రాతిపదికన 42శాతం తగ్గింది. గత మూడు సంవత్సరాలలో, సైబర్ ప్రమాదాలను ఎదుర్కోవడానికి కొత్త సాంకేతికతకు సంబంధించిన బలాన్ని పెంచుకోవడానికి, ప్రభుత్వ రంగ బ్యాంకులు తమ సమాచార సాంకేతిక ఫ్రేమ్ వర్క్‌పై వ్యయాన్ని పెంచడం ప్రారంభించాయి. వీటితో పాటు ప్రైవేట్ బ్యాంకులు హెచ్‌డిఎఫ్‌సి వంటివి కూడా తమ వ్యయంలో ఎక్కువ భాగం సైబర్ ప్రమాదాలను ఎదుర్కోవడానికి కొత్త టెక్నాలజీపై పెడుతున్నాయి.





# ఆహార సేవల రంగం వృద్ధి రూ.7.76 లక్షల కోట్లు!

**న్యూఢిల్లీ, జులై 13:** భారతదేశంలో ఆహార సేవల పరిశ్రమ విలువ రూ.5.69 లక్షల కోట్ల నుంచి 2028 నాటికి రూ.7.76 లక్షల కోట్లకు చేరుకుంటుందని ఇండియా ఫుడ్ సర్వీసెస్ రిపోర్ట్ వెల్లడించింది. వేగంగా విస్తరిస్తున్న మార్కెట్ అవకాశాలు, ఆర్థిక పరిస్థితుల కారణంగా ఈ పరిశ్రమ దాదాపు యేడాది ప్రాతిపదికన 8.1 శాతం వృద్ధి చెందుతుందని నివేదిక పేర్కొంది. ముఖ్యంగా పెరుగుతున్న ఆదాయ స్థాయిలు వినియోగదారుల ప్రవర్తనలో మార్పుకు దారితీశాయి. కరోనా కారణంగా తీవ్రంగా దెబ్బతిన్న ఆహార సేవల పరిశ్రమ క్రమంగా ఇప్పుడు కోలుకుంటుంది. 2024లో రిటైల్, ఇన్సూరెన్స్ తర్వాత రూ.5.7లక్షల కోట్లతో ఈ రంగం భారతదేశంలో మూడవ అతిపెద్ద పరిశ్రమగా అవతరించింది. దేశంలో ఉపాధిపరంగా ఇది రెండవ అతిపెద్దదని, వివిధ పాత్రలు, నైపుణ్య స్థాయిలలో ఉపాధి అవకాశాలను అందించడంలో ఇది ప్రముఖంగా ఉందని నివేదిక తెలిపింది. 2024లో పరిశ్రమ 85.5 లక్షల మంది వ్యక్తులకు ఉపాధి కల్పించగా, 2028 నాటికి ఈ సంఖ్య ఒక కోటికి పైగా పెరుగుతుందని, ఈ ఆర్థిక సంవత్సరంలో ఆహార సేవల పరిశ్రమవృద్ధి 8శాతంగా ఉంటుందని ఇండియా ఫుడ్ సర్వీసెస్ పేర్కొంది. ఇదే సమయంలో డెలివరీ మార్కెట్ కూడా దాదాపు 22 శాతం వద్ద బలంగా పెరుగుతోందని నివేదిక అంచనా వేసింది.



# ఆన్‌లైన్ గేమింగ్‌లో పెరుగుతున్న ఉద్యోగులు

**న్యూఢిల్లీ, జులై 13:** భారతదేశ యానిమేషన్, విజువల్ ఎఫెక్ట్స్, గేమింగ్, కామిక్ (ఎవిజిసి) పరిశ్రమ 2026 నాటికి 68శాతం వృద్ధిని సాధిస్తుందని ఓ అధ్యయనం అంచనా వేసింది. 'ఇండియాస్ బూమింగ్ ఆన్‌లైన్ గేమింగ్ ఇండస్ట్రీ: ఎ పొటెన్షియల్ పవర్‌హౌస్' పేరుతో ది ఫౌండేషన్ ఫర్ ఎకనామిక్ గ్రోత్ అండ్ వెల్ఫేర్, ప్రైమస్ పార్ట్‌నర్స్ సహకారంతో రూపొందించిన నివేదిక ప్రకారం, ఆన్‌లైన్ గేమింగ్ రంగ సహకారం 2019లో 41శాతం నుంచి 2026 నాటికి 68శాతానికి పెరగనుంది. పరిశ్రమలో శ్రామిక శక్తి పెరుగుదల 2018-2023 మధ్య 20 రెట్లు పెరిగింది. దేశంలో ఎవిజిసి పరిశ్రమ వేగవంతమైన వృద్ధిపై స్పందించిన ఇజిఆర్‌ఒడబ్ల్యూ ఫౌండేషన్ సిఇఒ చరణ్ సింగ్, ఆన్‌లైన్ గేమింగ్ పరిశ్రమ ఆర్థికవ్యవస్థకు అధిక సహకారం అందిస్తుంది. గేమింగ్ రంగం దేశంలోఇన ఉపాధి కల్పనకు ప్రధాన సహకారం అందించనుంది. ఆన్‌లైన్ గేమింగ్ పరిశ్రమలో ఉద్యోగుల సంఖ్య 2018-2023 మధ్య యేటా 97.5 శాతం పెరగడమే ఇందుకు నిదర్శనం. నివేదికలోని ప్రధాన అంశాల్లో మీడియా, వినోద పరిశ్రమకు ఆన్‌లైన్ గేమింగ్ రంగ సహకారం 2019లో 3.4 శాతం నుంచి 2024లో 10.5 శాతానికి, 2026 నాటికి 12.6 శాతానికి చేరనుంది. మొత్తం ఎవిజిసి పరిశ్రమకు తద్వారా ఉపాధి, విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులను ఆకర్షించడం, ఇతర రంగాల్లోనూ ఉద్యోగావకాశాలు పెంచడం వంటి సానుకూలతలు ఉన్నాయని పేర్కొన్నారు.



# బడ్జెట్‌పైనే ఇన్వెస్టర్ల ఫోకస్

**ముంబై, జులై 13:** త్వరలోనే బడ్జెట్ సమావేశాలు జరగబోతున్నాయి. ఏడాది ఫిబ్రవరిలో కేంద్రం ఎన్నికల దృష్ట్యా మధ్యంతర బడ్జెట్ ప్రవేశపెట్టిన విషయం విదితమే. అయితే ప్రస్తుతం పూర్తిస్థాయి వార్షిక బడ్జెట్ ప్రవేశపెట్టడానికి కొత్తగా ఏర్పడిన ఎన్డీఏ ప్రభుత్వం సన్నాహాలుచేస్తోంది. ఈ క్రమంలో స్టాక్ మార్కెట్లలోని ఇన్వెస్టర్లలో కోలాహలం కొనసాగుతోంది. ఈ క్రమంలో కేంద్ర ఆర్థికమంత్రి బాధ్యతలు చేపట్టిన నిర్మలాసీతారామన్ జులై 23న కొత్తగా మోదీ నేతృత్వంలో ఏర్పాటైన ఎన్డీఏ కూటమి తరపున బడ్జెట్‌ను సమర్పించనున్నారు. మోదీ 3.0కి ఇదే తొలి పూర్తి బడ్జెట్ కావడంతో వ్యాపార వర్గాల నుంచి సామాన్య ప్రజల వరకు తమకు ఎలాంటి ప్రయోజనాలు ఉంటాయనే ఆశతో ఎదురు చూస్తున్నారు. అయితే ఇప్పుడు దేశీయ స్టాక్ మార్కెట్లలో అందరి దృష్టి కేంద్ర బడ్జెట్ నిర్ణయాల వల్ల ఏరంగాలకు చెందిన కంపెనీలు లాభపడతాయనే అంశంపై ఇన్వెస్టర్లుఆసక్తిగా పరిశీలిస్తున్నారు. కొన్ని నివేదికల ప్రకారం, బడ్జెట్‌లో ప్రభుత్వ దృష్టి విద్యుత్, పునరుత్పాదక ఇంధనంపై ఉండవచ్చని యాక్సిస్ సెక్యూరిటీస్ అభిప్రాయపడింది. ఈ రెండు రంగాలకు సంబంధించి కొత్త పథకాలతో పాటు మరిన్ని బడ్జెట్‌లో ప్రభుత్వం ప్రకటించవచ్చని అంచనా వేస్తోంది. గత రెండు దఫాలుగా మోడీ ప్రభుత్వం పెద్ద సంఖ్యలో దేశంలో నిరుపేద కుటుంబాలకు ఇళ్లు నిర్మించుకునేందుకు నిధులు మంజూరుచేసింది. ఈసారి బడ్జెట్లో కూడా దీనికి నిధులు అధికంగా కేటాయించవచ్చని తెలుస్తోంది. అలాగే ప్రభుత్వం కొత్త గృహ నిర్మాణ పథకాన్ని కూడా ప్రకటించవచ్చు. ఇదే జరిగితే ఎస్‌బిఐ, బిఒబి, కెనరాబ్యాంకు, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు, ఐసిఐసిఐ బ్యాంకులు భారీ లాభాలను ఆర్జించవచ్చు. వీటికి తోడు ఇన్వెస్టర్లు పిఎఫ్‌సి, ఆర్ఇసి, ఐఆర్ఇడిఎ షేర్లపై కూడా ఒక కన్నేసి ఉంచాల్సి ఉంది. మోడీ ప్రభుత్వంలో తన తొలి బడ్జెట్లో ప్రస్తుత ప్రభుత్వం మౌలిక సదుపాయాల రంగానికి మరింత బడ్జెట్‌ను ప్రకటించవచ్చని తెలుస్తోంది. దీని ద్వారా కెఎన్ఆర్ కన్‌స్ట్రక్షన్, పిఎన్‌సి ఇన్‌ఫ్రాటెక్, ఆర్ఐటిఇఎస్, కెఇసి ఇంటర్నేషనల్, జె కుమార్ ఇన్‌ఫ్రాప్రాజెక్ట్స్ షేర్లలో కదలిక కనిపించవచ్చని తెలుస్తోంది. అలాగే సిమెంట్ తయారీ కంపెనీలపై నిఘాఉంచాల్సిన అవసరముంది. ఎందుకంటే ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌లో ఎక్కువనిధులను ప్రకటించడం అంటే సిమెంట్‌కు డిమాండ్ పెరుగుతుందని తద్వారా సిమెంట్ స్టాక్స్ లాభపడే అవకాశం ఉందని తెలుస్తోంది. అలాగే రైల్వే రంగానికి చెందిన రైల్ వికాస్ నిగమ్ లిమిటెడ్ (ఆర్‌విఎన్ఎల్), ఐఆర్ఎఫ్‌సి, ఒరియంటల్ రైల్ స్టాక్స్ కూడా బడ్జెట్ ప్రకటనలతో లాభపడే అవకాశాలు మెండుగా ఉన్నాయని మార్కెట్ వర్గాలు విశ్లేషిస్తున్నాయి.




# ఖతార్‌లోనూ యుపిఐ సేవలు!

**ముంబై, జులై 13:** దేశంలో డిజిటల్ చెల్లింపులకు కీలకంగా ఉన్న యుపిఐ ఖతార్‌కు విస్తరిస్తున్నట్లు నేషనల్ పేమెంట్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా ఇంటర్నేషనల్ పేమెంట్స్ (ఎన్‌ఐపిఎల్) తెలిపింది. ఈ మేరకు ఖతార్ నేషనల్ బ్యాంకు (క్యూఎన్‌బి)తో ఒప్పందం జరిగినట్లు పేర్కొంది. ఆ దేశంలో నివసిస్తున్న భారతీయులు, ప్రయాణికులకు ఈ సేవలు ఎంతో ఉపయోగపడుతాయని ఎన్‌ఐపిఎల్ చెప్పింది. ఈ సందర్భంగా ఎన్‌పిసిఐ పార్ట్‌నర్స్ అండ్ బిజినెస్ డెవలప్‌మెంట్ డిప్యూటీ చీఫ్ అనుభవ్ శర్మ మాట్లాడుతూ, ప్రపంచవ్యాప్తంగా డిజిటల్ చెల్లింపుల సంఖ్య వేగంగా పెరుగుతోంది. ఖతార్‌లోని భారత వినియోగదారులకు మరిన్ని సేవలందించేందుకు ఎన్‌పిసిఐ ఇంటర్నేషనల్ ఖతార్ నేషనల్ బ్యాంకు (క్యూఎన్‌బి)తో ఒప్పందం కుదుర్చుకుంది. ఖతార్‌లోని భారతీయులు, ప్రయాణికులు, టూరిస్టులు క్యూఆర్‌కోడ్ స్కాన్‌చేసి యుపిఐ చెల్లింపులు చేసుకోవచ్చు' అని తెలిపారు. 2024లో గల్ఫ్ కోఆపరేషన్ కౌన్సిల్ దేశాలకు వెళ్లే భారతీయ పర్యాటకుల సంఖ్య 98 లక్షలుగా ఉంటుందని అంచనా. అందులో యుఎఇ ద్వారానే 52.9 లక్షల మంది రాకపోకలు జరిపే అవకాశంఉంది. ఇటీవల యుఎఇలో యుపిఐసేవలు ప్రారంభిస్తున్నట్లు ప్రకటించింది.




Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., and printed at Sy No.658/A , NH-5, Ankireddy Palem, Guntur Dist-522005. Ph:2355939, 2512322(0863), 9848812526. RNI No : APTEL / 2004 / 13725, Editor : *Damerla Sai Baba, Postal Licence/AP/Vj/GTR/57/08-10 *Responsible for selection of News under the PRBAct. Regd.: No.H/SD/337/12-14